# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,156 | పేజీలు -12 | శనివారం - 04 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


# తెలంగాణలో 2 లక్షల కొత్త పెన్షన్లు..

- ★ రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- ★ చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు
- ★ 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లను కేటాయించడంతో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు రంగం సిద్ధం
- ★ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో 42.23 లక్షల మంది నెలనెలా చేయూత పెన్షన్లు పొందుతున్నారు
- ★ బడ్జెట్‌లో కొత్త పెన్షన్ల ప్రకటన వెలువడిన తర్వాత, ఫిబ్రవరి 20 నుంచి ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా దరఖాస్తులు
- ★ వృద్ధాప్య పింఛన్ కోసం 4 లక్షలు, వితంతు, ఒంటరి మహిళల కోటాలో 3.5 లక్షలు, గీత, చేనేత కార్మికుల విభాగంలో 3 లక్షలు, దివ్యాంగుల పింఛన్‌కు 72 వేల దరఖాస్తులు




హైదరాబాద్: తెలంగాణలో కొత్త పెన్షన్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మందికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి మిగతా..2లో



## సమీకృత భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తాం

ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రభుత్వమిది

హైదరాబాద్: రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.

## ఇరాన్ యుద్ధం నేపథ్యంలో 'పొరుగుదేశం' దుస్సాహసానికి పాల్పడితే

రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక

పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయి

ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకుని భారత్‌పై అనాలోచిత ఆలోచన చేస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుంది

పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండా పరోక్షంగా హెచ్చరించారు

పొరుగుదేశం ఉగ్రవాద చర్యలకు గతంలో ధీటుగా బదులిచ్చాం



ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో, పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకుని భారత్‌పై అనాలోచిత ఆలోచన చేస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని అన్నారు. మిగతా..2లో



## ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం పూర్తయింది: చంద్రబాబునాయుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1,372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని ఇరిగేషన్ శాఖ తక్కువ సమయంలో పూర్తి చేసిందని ప్రశంసించారు. ఇందుకు ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు ఆయన అభినందనలు తెలిపారు. దీనికి సహకరించిన కేంద్ర సంస్థలకు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డీ-వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించామని పేర్కొన్నారు. డయాఫ్రమ్ వాల్ పూర్తి కావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పనులు వేగవంతమవుతాయని అన్నారు. ఇప్పటికే ప్రకటించినట్లు అన్ని పనులు పూర్తిచేసి 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితమిస్తామని పునరుద్ఘాటించారు.

# అనిశ్చితికి తెరపడింది..

## అమరావతి ఏకైక రాజధానిగా నిలిచింది: డిప్యూటీ సీఎం పవన్


- ఇది ఐదు కోట్ల ఆంధ్రుల విజయమని, ప్రజల ఆత్మగౌరవ పునరుద్ధరణ
- ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం
- పార్లమెంట్ సాక్షిగా అమరావతి ఒక అజేయ శక్తిగా అవతరించింది

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎట్టకేలకు న్యాయం జరిగింది



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందింది. లోక్‌సభలో ఇప్పటికే ఆమోదం పొందిన ఈ బిల్లు, పెద్దల సభలోనూ నెగ్గడంతో మిగతా..2లో

## అమెరికా లొంగిపోయేవరకు యుద్ధం కొనసాగుతుంది ట్రంప్ వ్యాఖ్యలపై ధీటుగా స్పందించిన ఇరాన్



ఇరాన్ నౌకాదళం, వాయుసేన తీవ్రంగా బలహీనపడ్డాయి

తమ దేశ సైనిక బలం, విస్తృతమైన వ్యూహాత్మక సామర్థ్యాల గురించి అమెరికా నిఘా వర్గాలకు పూర్తి సమాచారం లేదు

ప్రత్యేక ఆయుధాల ఉత్పత్తి కేంద్రాలతో పాటు సైనిక మౌలిక సదుపాయాలు ధ్వంసం చేశాం

## కాళేశ్వరంపై రాజ్యసభలో కిషన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిల వాగ్వాదం

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం

ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్

మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణం

"కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజనీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు.

తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి: సురేశ్‌రెడ్డి



ఢిల్లీ: కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మిగతా..2లో

## హర్మూజ్ మార్గం పునరుద్ధరణే లక్ష్యం.. 35 దేశాలతో భేటీకి భారత్ హాజరు




ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన ఈ మార్గాన్ని తిరిగి తెరిపించేందుకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) నడుం బిగించింది

భారత ఇంధన భద్రతకు హర్మూజ్ జలసంధి అత్యంత కీలకం




## రాజ్యసభలో పలికింది కిషన్ రెడ్డి, పలికించింది రేవంత్ రెడ్డి: హరీశ్ రావు ట్వీట్

- తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి
- నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారు
- రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి ప్రస్తావించారు
- రాజ్యసభలో ఆయన పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయటపెట్టుకున్నారు



## అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం.. వాకౌట్ చేసిన వైసీపీ

అమరావతి: అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు రాజ్యసభలో కూడా ఆమోదం లభించింది. మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే ఈ బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపింది. ఈరోజు రాజ్యసభలో చర్చ అనంతరం ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి ఈ బిల్లుపై చర్చను ప్రారంభించారు. బిల్లుపై చర్చ సమయంలో వైసీపీ ఎంపీలు వాకౌట్ చేశారు. రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన అనంతరం రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతికి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం ఉంటుందని అన్నారు. కాగా, రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టంగా మారనుంది. సభలో 11 పార్టీలకు చెందిన 17 మంది ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. పది పార్టీలకు చెందిన ఎంపీలు మద్దతిచ్చారు.

# ఇక అమరావతికి తిరుగులేదు.. రాష్ట్రానికి కొత్త శకం మొదలైంది

## ప్రధాని మోదీ అమరావతికి అండగా నిలిచారు

- ఈ చారిత్రక విజయం వారికే అంకితం
- ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రక, నిర్వచనాత్మక ఘట్టం
- ఆంధ్రప్రదేశ్ హృదయమని, భవిష్యత్తులో దేశానికే గర్వకారణంగా నిలుస్తుంది
- "రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ అనేక సవాళ్లు, అనిశ్చితులను ఎదుర్కొంది



అమరావతి: రాజ్యసభలో అమరావతి బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రక, నిర్వచనాత్మక ఘట్టమని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. అమరావతికి తిరుగులేదని, అది ఆంధ్రప్రదేశ్ హృదయమని, భవిష్యత్తులో దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని మిగతా..2లో

## భారత నౌకలకు డోకా లేదు.. హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన

"భారత మిత్రులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు సురక్షితంగా ఉన్నారు"




భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటన

## అమెరికా లొంగిపోయేవరకు యుద్ధం కొనసాగుతుంది
## ట్రంప్ వ్యాఖ్యలపై ధీటుగా స్పందించిన ఇరాన్

ఢిల్లీ: అమెరికా తమకు లొంగిపోయేవరకు ఈ యుద్ధం కొనసాగుతుందని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్ నౌకాదళం, వాయుసేన తీవ్రంగా బలహీనపడ్డాయని, వారి నాయకత్వాన్ని తీవ్రస్థాయిలో దెబ్బతీశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ ధీటుగా స్పందించింది. ట్రంప్ చెప్పినట్లుగా తమ సైనిక సామర్థ్యాలు దెబ్బతినలేదని పేర్కొంది. అమెరికా అవమానానికి గురై, పశ్చాత్తాపపడి, లొంగిపోయే వరకు ఈ యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ కమాండ్ ప్రధాన కేంద్రం అధికార ప్రతినిధి ప్రకటన చేయగా, ఇరాన్ అధికారిక మీడియా ప్రసారం చేసింది. తమ దేశ సైనిక బలం, విస్తృతమైన వ్యూహాత్మక సామర్థ్యాల గురించి అమెరికా నిఘా వర్గాలకు పూర్తి సమాచారం లేదని పేర్కొంది. వ్యూహాత్మక క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే డ్రోన్లు, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలు, ప్రత్యేక ఆయుధాల ఉత్పత్తి కేంద్రాలతో పాటు సైనిక మౌలిక సదుపాయాలు ధ్వంసం చేశామని ట్రంప్ చేసిన వాదనలను ఇరాన్ ఖండించింది. అమెరికా రాతి యుగం నాటి నేరాలను ఆధునిక యుగానికి తీసుకువస్తోందని ఆరోపించింది. చిన్నారుల హత్యలు, మానవత్వానికి మచ్చతెచ్చే నేరాలకు పాల్పడుతోందని ఆరోపించింది.

## హర్మూజ్ మార్గం పునరుద్ధరణే లక్ష్యం..
## 35 దేశాలతో భేటీకి భారత్ హాజరు

ఢిల్లీ: ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ మూసివేసిన హర్మూజ్ జలసంధి సంక్షోభం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన ఈ మార్గాన్ని తిరిగి తెరిపించేందుకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) నడుం బిగించింది. ఇందులో భాగంగా 35 దేశాలతో నిర్వహిస్తున్న అత్యవసర సమావేశానికి భారత్‌ను కూడా ఆహ్వానించింది. వర్చువల్‌గా జరిగే ఈ భేటీలో భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పాల్గొంటారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ధ్రువీకరించారు. భారత ఇంధన భద్రతకు హర్మూజ్ జలసంధి అత్యంత కీలకం. దేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 40శాతం, ద్రవీకృత సహజ వాయువు లో 50శాతం, ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ లో 80శాతానిపైగా ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఈ నేపథ్యంలో భారత నౌకల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఇరాన్‌తో పాటు ఇతర సంబంధిత దేశాలతో చర్చిస్తున్నామని జైస్వాల్ తెలిపారు. ఈ చర్చల ఫలితంగానే గత కొన్ని రోజుల్లో ఆరు భారత నౌకలు సురక్షితంగా జలసంధిని దాటగలిగాయని ఆయన వివరించారు. ఈ సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్యంగా స్పందించారు. గతంలో జలసంధిని తెరిపించడం తన ప్రాధాన్యత అని చెప్పిన ఆయన, తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ప్లేటు ఫిరాయించారు. "మీ చమురు మీరే తెచ్చుకోండి. మీ కోసం మీరు పోరాడటం నేర్చుకోండి. అమెరికా ఇకపై మీకు సహాయం చేయదు" అంటూ యూకే వంటి మిత్రదేశాలకు ఆయన సూచించారు. ఇరాన్‌ను ఇప్పటికే దెబ్బతీశామని, కష్టమైన భాగం పూర్తయిందని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు యూకే ప్రధాని కీర్ స్టార్మర్ మాత్రం ఈ విషయంలో వెనక్కి తగ్గలేదు. ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, యూఏఈ సహా 35 దేశాలు సముద్ర భద్రత పునరుద్ధరణకు కలిసి పనిచేయడానికి అంగీకరించాయని ప్రకటించారు. నౌకాయాన స్వేచ్ఛను పునరుద్ధరించడం, చిక్కుకుపోయిన నౌకలు, సిబ్బంది భద్రతను పటిష్టం చేయడం, కీలక సరుకుల రవాణాను తిరిగి ప్రారంభించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. యూకే విదేశాంగ కార్యదర్శి వైవెట్ కూపర్ అధ్యక్షతన జరిగే ఈ భేటీ అనంతరం, తదుపరి కార్యాచరణపై అధికారులు చర్చిస్తారని సమాచారం.


## భారత నౌకలకు ఢోకా లేదు..
## హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన

ఢిల్లీ: ఇజ్రాయెల్, అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలకమైన హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఆంక్షలు విధించిన ఇరాన్.. భారత్‌కు కీలక హామీ ఇచ్చింది. "భారత మిత్రులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు సురక్షితంగా ఉన్నారు" అని భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించింది. ఈ భరోసాతో భారత్ కాస్త ఊపిరి పీల్చుకుంది. ప్రపంచంలోని 20 శాతం ఇంధన రవాణా జరిగే హర్మూజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలో ఉంది. ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్, అమెరికాతో వివాదం మొదలైనప్పటి నుంచి ఇరాన్ ఈ మార్గంలో రాకపోకలను దాదాపు నిలిపివేసింది. అయితే భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్థాన్ వంటి స్నేహపూర్వక దేశాల నౌకలను మాత్రమే అనుమతిస్తున్నట్లు ఇరాన్ స్పష్టం చేసింది. ఈ దిగ్బంధనం వల్ల భారత్ సహా పలు దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే 8 భారత నౌకలు హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. వీటిలో దీఔ క్=, దీఔ జూవీ అనే రెండు ఎల్‌పీజీ క్యారియర్లు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 94,000 టన్నుల ఎల్‌పీజీ భారత్‌కు చేరింది. అయితే, భారత్‌కు రావాల్సిన ఎల్‌పీజీ, ముడిచమురు, ఎల్ఎన్‌జీతో కూడిన మరో 19 నౌకలు ఇంకా అక్కడే చిక్కుకుపోయాయని అధికారులు తెలిపారు. ఇటీవల జరిగిన మంత్రిత్వ శాఖల సమావేశంలో షిప్పింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఈ వివరాలు వెల్లడించారు. చిక్కుకున్న నౌకల్లో భారత్‌కు చెందినవి 9 ఉండగా, విదేశీ జెండాలతో భారత్‌కు వస్తున్నవి 10 ఉన్నాయని ఆయన వివరించారు. ఈ సంక్షోభం కారణంగా మొత్తం 500 నౌకలు జలసంధిలో నిలిచిపోయినట్లు సమాచారం.

## చంద్రుడి వద్దకు ఐఫోన్లతో వ్యోమగాములు..
## చరిత్రలో తొలిసారిగా నాసా కీలక నిర్ణయం

ఢిల్లీ: అంతరిక్ష ప్రయోగాల్లో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) మరో చారిత్రక మార్పుకు శ్రీకారం చుట్టింది. చరిత్రలో తొలిసారిగా, లోతైన అంతరిక్షంలోకి (డీప్ స్పేస్) వెళ్తున్న తమ వ్యోమగాములకు వ్యక్తిగత ఐఫోన్లు తీసుకువెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం నింగిలోకి దూసుకెళ్లిన ఆర్టెమిస్-2 మిషన్‌లో ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ మిషన్ ద్వారా మానవసహిత యాత్ర 50 ఏళ్లకు పైగా విరామం తర్వాత చంద్రుడి సమీపంలోకి వెళ్తోంది. రీడ్ వైస్‌మన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, జెరెమీ హాన్సెన్‌లతో కూడిన నలుగురు వ్యోమగాముల బృందం, ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో 10 రోజుల పాటు చంద్రుడి చుట్టూ ప్రయాణించి తిరిగి రానుంది. ఈ ప్రయాణంలో తమ వ్యక్తిగత క్షణాలను, అద్భుతమైన దృశ్యాలను బంధించేందుకు వీరికి ఐఫోన్లను ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించారు. వ్యోమగాములు వినియోగించే పరికరాలను ఆధునికీకరించే ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాసా అడ్మినిస్ట్రేటర్ జారెడ్ ఐజాక్‌మన్ ఈ ఏడాది ఆరంభంలో ప్రకటించారు. "మా వ్యోమగాములు తమ కుటుంబం కోసం ప్రత్యేక క్షణాలను బంధించుకోవడానికి, ప్రపంచంతో స్ఫూర్తిదాయకమైన చిత్రాలు, వీడియోలను పంచుకోవడానికి అవసరమైన సాధనాలను అందిస్తున్నాం" అని ఆయన గతంలో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. అయితే, అంతరిక్ష నౌకలోని వ్యవస్థలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు, డీప్ స్పేస్ ప్రయాణంలో ఈ ఫోన్లను పూర్తిగా 'ఏరోప్లేన్ మోడ్'లోనే ఉంచుతారు. అంటే ఇవి కేవలం హై-ఎండ్ కెమెరాలుగా మాత్రమే పనిచేస్తాయి. ప్రయాణ సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) మీదుగా వెళ్తున్నప్పుడు, అక్కడి వై-ఫైకి కనెక్ట్ అయి ఫొటోలు, ఈ-మెయిల్స్ పంపే అవకాశం ఉంటుంది. కానీ, వాయిస్ కాల్స్ చేసుకోవడం మాత్రం సాధ్యం కాదు. ఈ యాత్రలో వ్యోమగాములు చంద్రుడి ఉపరితలానికి సంబంధించిన లైవ్ చిత్రాలను తీయడంతో పాటు ఇంతకుముందు మానవ కంటికి కనిపించని కొన్ని ప్రదేశాలను గమనించనున్నారు. అలాగే, లోతైన అంతరిక్షం నుంచి పాక్షిక సూర్యగ్రహణాన్ని కూడా వీక్షించనున్నారు.

## ఇంధనం, గ్యాస్ మాత్రమే కాదు.. ఇరాన్ యుద్ధంతో
## మీ ఇంటర్నెట్‌కు కూడా ముప్పే.. ఎలాగంటే?




ఢిల్లీ: పశ్చిమాసియాలో ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ కూటమి మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభావం కేవలం పెట్రోల్, గ్యాస్ ధరలకే పరిమితం కావడం లేదు. ప్రపంచాన్ని నడిపిస్తున్న డిజిటల్ వ్యవస్థపైనా ఈ యుద్ధ ప్రభావం పడేలా ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సముద్ర గర్భంలోని ఆప్టిక్ ఫైబర్ కేబుళ్లకు ముప్పు వాటిల్లితే, ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలు స్తంభించిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో 95 శాతం సముద్ర గర్భంలోని 'కేబుల్స్' ద్వారానే నడుస్తుంది. ఆసియా, ఐరోపా, ఆఫ్రికా ఖండాలను కలిపే కీలకమైన కేబుల్స్ ఎర్ర సముద్రం, పర్షియన్ గల్ఫ్ గుండానే వెళు_న్నాయి. భారత్ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో దాదాపు 60 శాతం ముంబై నుంచి యూరప్‌కు ఈ మార్గం గుండానే వెళుతుంది. ఒకవేళ యుద్ధం కారణంగా ఈ కేబుల్స్ దెబ్బతింటే భారత్‌లో ఇంటర్నెట్ వేగం దారుణంగా పడిపోవడమే కాకుండా, సేవలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ కేబుళ్లు దెబ్బతింటే డేటా ట్రాఫిక్ ఇతర మార్గాలకు మళ్లడంతో ఇంటర్నెట్ వేగం గణనీయంగా తగ్గుతుంది. యూపీఐ, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపులు విఫలమయ్యే అవకాశాలున్నాయి. అమెజాన్, గూగుల్ వంటి దిగ్గజ సంస్థల క్లౌడ్, ఏఐ సేవలు కూడా మందగిస్తాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్త క్లయింట్లతో పనిచేసే భారత ఐటీ పరిశ్రమకు బిలియన్ల డాలర్ల నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ఇరాన్ మద్దతున్న యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులు ఇప్పటికే ఎర్ర సముద్రంలోని కేబుళ్లను ధ్వంసం చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. గతంలో నౌకల లంగర్లు తగిలి కొన్ని కేబుల్స్ దెబ్బతిన్నప్పటికీ, ఇప్పుడు యుద్ధం తీవ్రమైతే వీటిని ఉద్దేశపూర్వకంగానే లక్ష్యం చేసుకుంటారని రక్షణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారత టెలికాం శాఖ అప్రమత్తమైంది. ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలని రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ వంటి టెలికాం సంస్థలను ఆదేశించింది.

## తెలంగాణలో 2 లక్షల కొత్త పెన్షన్లు..

మొదటి పేజి తరువాయి

చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లను కేటాయించడంతో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు రంగం సిద్ధమైంది. అయితే, ఇప్పటికే పేరుకుపోయిన లక్షలాది దరఖాస్తుల నుంచి అర్హులను గుర్తించడం అధికారులకు పెను సవాల్‌గా మారనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో 42.23 లక్షల మంది నెలనెలా చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, హెచ్ఐవీ, బోదకాలు బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. దివ్యాంగులకు మాత్రం పెన్షన్‌ను రూ.4,016గా ఇస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో 2 లక్షల మంది కొత్తగా చేరనున్నారు. గత మూడేళ్లుగా బోదకాలు, డయాలసిస్ బాధితులకు తప్ప కొత్తగా ఎలాంటి పెన్షన్లు మంజూరు కాకపోవడంతో అర్హులైన వారు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షలకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి చేరి పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల బడ్జెట్‌లో కొత్త పెన్షన్ల ప్రకటన వెలువడిన తర్వాత, ఫిబ్రవరి 20 నుంచి ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో కూడా భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఆమోదించినవి 2 లక్షల పెన్షన్లు కాగా, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య 12 లక్షలు దాటింది. వీటిలో వృద్ధాప్య పింఛన్ కోసం 4 లక్షలు, వితంతు, ఒంటరి మహిళల కోటాలో 3.5 లక్షలు, గీత, చేనేత కార్మికుల విభాగంలో 3 లక్షలు, దివ్యాంగుల పింఛన్‌కు 72 వేల దరఖాస్తులు ఉన్నాయి. ఈ భారీ సంఖ్య నుంచి కేవలం 2 లక్షల మంది అత్యంత అర్హులను ఎంపిక చేసేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరలోనే పటిష్టమైన వడపోత కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారింది.

## ఇక అమరావతికి తిరుగులేదు..
## రాష్ట్రానికి కొత్త శకం మొదలైంది

మొదటి పేజి తరువాయి

భవిష్యత్తులో దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026 పార్లమెంట్ ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం ద్వారా ప్రజల సమష్టి ఆకాంక్షలకు జాతీయ స్థాయిలో బలమైన గొంతుక లభించిందని చంద్రబాబు పేర్కొన్నారు. "రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ అనేక సవాళ్లు, అనిశ్చితులను ఎదుర్కొంది. ఈ క్లిష్ట సమయంలో అమరావతి రైతులు చేసిన అసమానమైన త్యాగం, చూపిన విశ్వాసం, కనబరిచిన ధైర్యమే ఈ కలను సజీవంగా నిలిపాయి. ఈ చారిత్రక విజయం వారికే అంకితం," అని ఆయన అన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న స్థిరత్వం లభించిందని, ప్రతి పౌరుడికి సాధికారత, ఆత్మవిశ్వాసం, ప్రగతితో కూడిన కొత్త శకానికి నాంది పలికిందని తెలిపారు. "అమరావతి రాజధాని హోదా ఇప్పుడు ఎలాంటి సందేహాలకు, చర్చలకు, మార్పులకు తావులేకుండా పటిష్టంగా స్థిరపడింది" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఆకాంక్షలకు అండగా నిలిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చంద్రబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 2015 అక్టోబర్ 22న అమరావతికి శంకుస్థాపన చేసిన నాటి నుంచి, 2025 మే 2న దాని పురోగతికి పునరుజ్జీవం పోసే వరకు ప్రతి కీలక దశలోనూ ప్రధాని మోదీ అమరావతికి అండగా నిలిచారని కొనియాడారు. ఈ బిల్లు ముందుకు సాగడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. విభేదాలను పక్కనపెట్టి అమరావతిని ఏకైక 'ప్రజా రాజధాని'గా పునరుద్ఘాటించిన అన్ని పార్టీలు, పార్లమెంట్ సభ్యులకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభలో ఈ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించినట్లు సభాధ్యక్షులు సి.పి. రాధాకృష్ణన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్డీయే సభ్యులు హర్షధ్వానాలు చేశారు. దీంతో అమరావతి ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా చట్టబద్ధమైన గుర్తింపు పొందింది.

## ఇరాన్ యుద్ధం నేపథ్యంలో
## 'పొరుగుదేశం' దుస్సాహసానికి పాల్పడితే

మొదటి పేజి తరువాయి

కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండా పరోక్షంగా హెచ్చరించారు. పొరుగుదేశం ఉగ్రవాద చర్యలకు గతంలో ధీటుగా బదులిచ్చామని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడితే ఊహించనిరీతిలో భారత్ స్పందిస్తుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని కూడా ఆసక్తికర వ్యాఖ్య చేశారు. యూరి దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గామ్ దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్రవాద చర్యలపై భారత్ ఎప్పటికప్పుడు తీవ్రంగా స్పందించిందని తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ నెలలో పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడి జరిగి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## అనిశ్చితికి తెరపడింది..

మొదటి పేజి తరువాయి

అమరావతికి రాజధానిగా తిరుగులేని చట్టపరమైన హోదా లభించింది. ఈ చారిత్రక పరిణామం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల విజయమని, ప్రజల ఆత్మగౌరవ పునరుద్ధరణ అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "త్యాగాల పునాదుల నుంచి, ఆశలు మోసుకొచ్చిన కన్నీటి నుంచి, అనిశ్చితిని భరించిన నిశ్శబ్దం నుంచి అమరావతి నేడు కోట్లాది ప్రజల ఆశలను మోస్తూ గౌరవంగా నిలబడింది" అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. గత కొన్నేళ్లుగా రాజధాని ఉనికిపై సాగిన కుట్రలు, అపోహలు, న్యాయపరమైన చిక్కులను అధిగమించి, పార్లమెంట్ సాక్షిగా అమరావతి ఒక అజేయ శక్తిగా అవతరించిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎట్టకేలకు న్యాయం జరిగిందని, ఈ విజయం ఎన్డీఏ ప్రభుత్వంపై చెక్కుచెదరని విశ్వాసం ఉంచిన ప్రతి పౌరుడిదని తెలిపారు. అమరావతి ఆత్మ రైతుల త్యాగంలోనే ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. "33,000 ఎకరాలకు పైగా భూములను రైతులు బలవంతంగా ఇవ్వలేదు. భవిష్యత్‌పై, ఒక దార్శనికతపై నమ్మకంతో ఇచ్చారు. ఈ రోజు వారి నమ్మకాన్ని గౌరవించగలిగాం" అని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టంలో రాష్ట్రానికి గుర్తింపు కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఆయన నివాళులు అర్పించారు. గత కొన్నేళ్లుగా అమరావతిని అనిశ్చితిలోకి నెట్టారని, విధానాలు మార్చి రైతులను మోసం చేశారని, ప్రజల ఆకాంక్షలను నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఆ అనిశ్చితికి తెరపడిందన్నారు. ఇది కేవలం రాజధాని పునరుద్ధరణ మాత్రమే కాదని, ప్రజల ఆత్మగౌరవ పునరుద్ధరణ అని పేర్కొన్నారు. స్పష్టమైన దార్శనికతతో అమరావతి అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ప్రతి కీలక సమయంలో రాష్ట్రానికి అండగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీకి, ఎన్డీఏ ప్రభుత్వానికి, బిల్లుకు మద్దతిచ్చిన అన్ని రాజకీయ పార్టీలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై అమరావతి స్థిరత్వం, ప్రగతికి చిహ్నంగా, తరతరాలకు వారధిగా నిలిచే ప్రజల రాజధాని అవుతుందని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు.

## కాళేశ్వరంపై రాజ్యసభలో
## కిషన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిల వాగ్వాదం

మొదటి పేజి తరువాయి



మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు. "కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారు" అని కిషన్‌రెడ్డి అన్నారు.

తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి: సురేశ్‌రెడ్డి

కేసీఆర్ చేసిన పోరాటం వల్లే తెలంగాణ సాకారమైందని సురేశ్‌రెడ్డి అన్నారు. " ప్రాంతాలుగా వేరవుదాం.. అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారు. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు చర్చ జరగలేదు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేక సార్లు అన్నారు. ఏపీ విభజన బిల్లును పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదు. కేంద్రం సహకరించకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి.

## రాజ్యసభలో పలికింది కిషన్ రెడ్డి,
## పలికించింది రేవంత్ రెడ్డి: హరీశ్ రావు ట్వీట్

హైదరాబాద్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యసభలో ఆయన పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయటపెట్టుకున్నారని విమర్శించారు. సభలో పలికింది కిషన్ రెడ్డే కానీ పలికించింది రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి అని ఆరోపించారు. నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు, తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహం కూడా అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బిజెపి ప్రభుత్వమే అన్నారు. ఈ పాపంలో కిషన్ రెడ్డి పాత్ర కూడా ఉందని అన్నారు. ఉద్యమం సమయంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి, మీరు చేసిన ద్రోహాన్ని ఎండగట్టిన విషయాన్ని మరిచిపోయారా అని కిషన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి ఈరోజు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని ధ్వజమెత్తారు. ఇది వారి కుట్రకు నిదర్శనమని విమర్శించారు.

రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి ప్రస్తావించారు

కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే ఈరోజు కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బిజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని ఆరోపించారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా? అని నిలదీశారు. 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? ఈరోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధమో కిషన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం వచ్చేందుకు మీకు దమ్ముందా? అని సవాల్ చేశారు. మీరు క్యాబినెట్ మంత్రిగా ఉండి, ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా? అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని దుయ్యబట్టారు. మీ బిజేపీ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదార్లు, ప్రాజెక్టులకు మీ సొంత పైసలు ఖర్చు పెడుతున్నారా? అని ప్రశ్నించారు. ఆ పైసలు దుబాయ్‌లో ముద్రిస్తున్నారా? లేక మీ జేబుల్లో నుండి ఖర్చు చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం వల్ల ఉపయోగంలేదని కిషన్ రెడ్డి గొంతు చించుకున్నారని ఆరోపించారు. కానీ గతంలో బీజేపీ ప్రభుత్వ పెద్దలు నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధమా లేక అవివేకమా అని ప్రశ్నించారు. నిన్నగాక మొన్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' రిపోర్ట్ ప్రకారం, "2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం ఉంది. 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగింది. దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ పథకాలే" అని కుండబద్దలు కొట్టిందని అన్నారు. ఇది కిషన్ రెడ్డి కళ్లకు కనబడటం లేదా అని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి చెప్పింది మాత్రమే ఆయన చెవుల్లోకి వెళుతున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. పూటకో తీరు మాట్లాడటం రాజనీతి కాదని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని, తెలంగాణకు నిధులు కేటాయించాలని మా ఎంపీ సురేశ్ రెడ్డి ఎంతో హుందాగా బాధ్యతగా మాట్లాడితే, మీరు దాన్ని సమర్థించకపోగా బాధ్యత మరిచి వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు సభలో పలికింది కిషన్ రెడ్డే కానీ పలికించింది మాత్రం రేవంత్ రెడ్డేనని వ్యాఖ్యానించారు. 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణ వాదాన్ని వినిపించకపోవడం సిగ్గుచేటు హరీశ్ రావు అన్నారు.

## మరావతికి చట్టబద్ధత.. రాజధానిలో సంబరాలు..
## ఉద్దండరాయుని పాలెంలో రైతుల సభకు
## సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించడంతో రాజధాని ప్రాంత గ్రామాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని రైతులు, మహిళలు నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీసమేతంగా పాల్గొన్నారు. 2015లో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడైతే రాజధానికి శంకుస్థాపన చేశారో, అదే ఉద్దండరాయుని పాలెంలో జరిగిన ఈ కార్యక్రమం భావోద్వేగాల మధ్య సాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులకు రైతులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ, అచ్చెన్నాయుడు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇది దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని, ప్రజాస్వామ్య గొప్పదనాన్ని, ప్రజా సంకల్పాన్ని చాటి చెప్పిందని అభివర్ణించారు. "అమరావతి చరిత్ర శాశ్వతం, అందులో రైతులు చేసిన త్యాగం శాశ్వతం. అనేక కుట్రలను ఎదుర్కొని ప్రజా రాజధానిని సాధించుకున్నాం. ఇది ప్రజల విజయం" అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ బిల్లుకు సహకరించిన ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక్క వైసీపీ మినహా అందరూ అమరావతికి అండగా నిలిచారని గుర్తుచేశారు.

అమరావతిని స్మశానం అన్న వాళ్లు అడ్రస్ లేకుండా పోయారు: చంద్రబాబు

గత ప్రభుత్వ తీరుపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "అమరావతిని స్మశానం అన్నారు, కానీ ఇవాళ పార్లమెంటులో దానికి తిరుగులేని శాసనం చేశాం. రాజధానితో మూడు ముక్కలాట ఆడిన వాళ్లు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారు" అని విమర్శించారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇస్తే, ప్రజా వేదికను కూల్చి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇంత జరిగినా వైసీపీకి బుద్ధి రాలేదని, పార్లమెంటులో బిల్లుపై చర్చ జరుగుతుంటే వారి ఎంపీలు వాకౌట్ చేశారని, ప్రజలు ఆ పార్టీని బ్లాక్ అవుట్ చేయాలని పిలుపునిచ్చారు. వారి 'మావిగన్' అనే కొత్త ప్రతిపాదన అర్థం కాలేదని, వైసీపీవన్నీ బుద్ధిలేని వ్యాఖ్యలని, దుర్మార్గపు ఆలోచనలని దుయ్యబట్టారు.


ఇది ప్రజా విజయం, రైతుల త్యాగం శాశ్వతం

రాజధాని కోసం రైతులు, మహిళలు 1631 రోజుల పాటు చేసిన వీరోచిత పోరాటాన్ని చంద్రబాబు స్మరించుకున్నారు. నాడు ఉద్యమ శిబిరాలకు తాను సతీసమేతంగా వచ్చానని, రైతుల కష్టాలు చూసి తన భార్య భువనేశ్వరి చలించిపోయి తన చేతి గాజులను విరాళంగా ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. పవన్ కళ్యాణ్ ముళ్ల కంచెలు దాటుకుని వచ్చి మద్దతు తెలిపారని, తాను స్వయంగా జోలె పట్టి విరాళాలు సేకరించానని చెప్పారు.

శంకుస్థాపన ప్రదేశంలో చంద్రబాబు దంపతుల ప్రత్యేక పూజలు.. సాష్టాంగ ప్రణామం

రాష్ట్రంలోని ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా హామీ ఇచ్చారు. "అమరావతి ఇక అన్‌స్టాపబుల్. ఇది అద్వితీయం, అజేయం, అజరామరం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు దంపతులు ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని పరిశీలించారు. పవిత్ర మట్టి, జలాలు ఉన్న వేదిక వద్ద సాష్టాంగ ప్రణామం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి దీప హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమం రాజధాని చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోయింది.

## ఆ అధికారుల నిర్బంధం తెలియదు..
## పాలన నా చేతుల్లో లేదు: మమతా బెనర్జీ



ఢిల్లీ: మాల్దా జిల్లాలో 'సర్' విధుల్లో ఉన్న ఏడుగురు జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించిన విషయం తనకు తెలియదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. ఈ నెలలో బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ క్రమంలో అధికారులను నిర్బంధించడం ఆ రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతోంది. సాగర్‌దిఘిలో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ, అధికారుల నిర్బంధం తనకు తెలియదని, ప్రస్తుతం పాలన తన చేతుల్లో లేదని స్పష్టం చేశారు. అధికారుల నిర్బంధానికి బాధ్యులు ఎవరో తనకు తెలియదని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయమై తనకు ఎవరూ సమాచారం కూడా ఇవ్వలేదని చెప్పారు. పరిపాలన తన చేతుల్లో లేదని, శాంతిభద్రతలను ఎన్నికల సంఘం నియంత్రిస్తోందని తెలిపారు. వారంతా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట వింటున్నారని అన్నారు. అధికారులను కూడా కేంద్రం మార్చిందని ఆరోపించారు. తన అధికారాలన్నీ ఈసీ చేతిలోకి వెళ్లాయని అన్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సర్వే (ఎస్ఐఆర్)పై ప్రజలు చాలా కోపంగా ఉన్నారని మమతా బెనర్జీ అన్నారు. మాల్దాలో జరిగిన అధికారుల నిర్బంధం ఘటన బీజేపీ కుట్రలో భాగమని ఆమె ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికను రద్దు చేయించి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని బీజేపీ భావిస్తోందని అన్నారు. న్యాయాధికారులకు రక్షణ కల్పించడంలో ఎన్నికల సంఘం విఫలమైందని ఆరోపించారు. తనకు అర్ధరాత్రి సమయంలో ఒక జర్నలిస్టు ద్వారా నిర్బంధం విషయం తెలిసిందని వెల్లడించారు.

## సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).నల్గొండ నగరంలోని ఆర్టీసీ కాలనీ బస్టాండ్ వెనకాల నూతనంగా ఏర్పాటు చేసిన సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన భవనాన్ని, గురువారం రాష్ట్ర రోడ్డు భవనాల సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సందర్భంగా అతిథులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ వైద్య సేవలు అందిస్తూ నేడు నూతన భవన్లోకి ప్రవేశిస్తున్న హాస్పిటల్ డాక్టర్లకు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.తక్కువ ఖర్చులోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అబ్బగోని కవిత రమేష్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, హాస్పిటల్ చైర్మన్ రాపోలు దత్త గణేష్, డైరెక్టర్ హాస్పిటల్ రాపోలు అవంతు, డాక్టర్లు రాపోలు అనిల్ కుమార్,దేవి, నగర ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ నగర్ హనుమాన్ దేవాలయం లో నిర్వహించిన

జయంతి వేడుకలలో పాల్గొన్న జాలిగం రాకేష్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 03( లోకల్ గైడ్ ప్రతినిధి)రామకృష్ణ నగర్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి జాలిగం రాకేష్ ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ స్వామివారి సేవలు చేయటానికి ఎప్పుడు మీ ఎన్నంటూ ఉండి భక్తి శక్తులతో నిర్వహిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్,రవి,సాయి ప్రసాద్ పాల్గొన్నారు సదా మీ సేవలో ఉంటానని జాలిగం రాకేష్ బిఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి/ సీనియర్ నాయకులు కుత్బుల్లాపూర్ తెలియజేశారు

## రసాయన శాస్త్రంలో బొట్లా దుర్గావరప్రసాదుకు పీహెచ్.డీ.



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి దుర్గావరప్రసాదు బొట్లా డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ట్రయాజోలో/ఆక్సాడియాజో లో-లింక్డ్ హైబ్రిడ్ హెటెరోసైక్లిక్ స్కాఫోల్డ్ ల రూపకల్పన, సంశ్లేషణ, జీవసంబంధమైన మూల్యాంకనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ కొప్పుల శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధన సంభావ్య క్యాన్సర్ నిరోధక, యాంటీ బాక్టీరియల్ అనువర్తనాలతో నూతన హెటెరోసైక్లిక్ సమ్మేళనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనంలో పిరిమిడిన్లు, థియాజోల్స్, ట్రయాజోల్స్, ఆక్సాడియాజోల్స్ వంటి ఔషధపరంగా ముఖ్యమైన నిర్మాణాలను కలిగి ఉన్న అనేక హైబ్రిడ్ హెటెరోసైక్లిక్ అణువుల సంశ్లేషణ, జీవ మూల్యాంకనం ఉన్నాయన్నారు. ఈ అధ్యయనం రొమ్ము (ఎంసీఎఫ్-7), ఊపిరితిత్తుల (ఏ-549) క్యాన్సర్ కణ తంతువులకు వ్యతిరేకంగా ఆశాజనకమైన ఇన్-విట్రో క్యాన్సర్ వ్యతిరేక చర్యను ప్రదర్శించే కొత్త సమ్మేళనాల అభివృద్ధికి దారితీసిందని, కొన్ని ప్రామాణిక మందులతో పోలిస్తే మెరుగైన సైటోటాక్సిసిటీని చూపించినట్టు తెలిపారు. ఈ పరిశోధన మానవ వ్యాధికారక బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా బలమైన యాంటీ బాక్టీరియల్, బయోఫిల్మ్-నిరోధక లక్షణాలతో కూడిన సమ్మేళనాలను, సాల్మొనెలా టైఫిమురియం, ఎస్చెరిచియా కోలికి వ్యతిరేకంగా గుర్తించదగిన కార్యకలాపాలను కూడా గుర్తించినట్టు వివరించారు. క్యాన్సర్ నిరోధక, యాంటీ బాక్టీరియల్ ఔషధ ఆవిష్కరణలో చికిత్సా ఏజెంట్లుగా మరింత అభివృద్ధి చెందడానికి కొత్తగా సంశ్లేషణ చేసిన హైబ్రిడ్ హెటెరోసైక్లిక్ స్కాఫోల్డ్ ల సామర్థ్యాన్ని ఈ పరిశోధనలు ఎలుగెత్తి చాటాయన్నారు. డాక్టర్ బొట్లా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నిర్మల్ పోలీస్... మీ పోలీస్ గాంజా వినియోగం పై ఉక్కుపాదం

జిల్లా వ్యాప్తంగా గాంజా గస్తీ కార్యక్రమం

కిరాణా దుకాణాలు, పాన్ షాప్ ల పై దాడులుడగాంజా అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా


మత్తు పదార్థాలపై రాజీ లేదుగాంజా కేసుల్లో కఠిన చర్యలు తీసుకుంటాం

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3(లోకల్ గైడ్) నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు గాంజా వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గాంజా వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా గాంజాగస్తీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.హెచ్.ఓ లు,పోలీస్ సిబ్బంది కిరాణా దుకాణాలు, పాన్ దుకాణాలు,అనుమానాస్పద ప్రదేశాల్లో ప్రత్యేక తనిఖీలు (రైడ్లు) చేపట్టారు.ఈ సందర్భంగా ప్రజలకు గాంజా వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గాంజా, మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు, యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని వివరించారు. ముఖ్యంగా యువత గాంజా వంటి మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే, ఎవరైనా గాంజా విక్రయం లేదా వినియోగంపై సమాచారం తెలిసినట్లయితే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.

## మున్నూరు కాపు సంఘ భవన ప్రారంభోత్సవం....



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (లోకల్ గైడ్):నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని భోసి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను రైతు బిడ్డనని పేర్కొంటూ సంఘ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.సంఘానికి దశలవారీగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామస్తులు మరియు సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొండాపూర్, డివిజన్ నుంచి బలరాం యాదవ్ పోటీకి సన్నాహాలు

-సేవలతో గుర్తింపు పొందిన బీసీ నాయకుడు

-ప్రజల మద్దతు కోరుతున్న బలరాం యాదవ్

ప్రజలకు సహాయం చేస్తున్న బలరాం యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్కు రాబోయే ఎన్నికల నేపథ్యంలో కొండాపూర్ కానీ, కొత్తగా ఏర్పడిన వేరే డివిజన్ నుంచి ప్రముఖ బిల్డర్, బీసీ నాయకుడు, మనతవాది, మంచి మనసున్న నాయకుడు బలరాం యాదవ్ కార్పొరేటర్గా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల ముందుకు వచ్చి తమకు మద్దతుగా ఓటు వేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా బలరాం యాదవ్ మాట్లాడుతూ..గత కొన్నేళ్లుగా సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటూ ప్రజలలో మంచి గుర్తింపు పొందారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు చదువుకు అవసరమైన సదుపాయాలు కల్పించడం, పలు విద్యాసంస్థలకు కుర్చీలు వంటి సామగ్రి అందించడం, అనాధలకు సహాయం చేయడం వంటి కార్యక్రమాలను ఆయన నిరంతరం ప్రజలకు సేవా కొనసాగిస్తున్నారు. సేవా చేయడం తనకు హాబీగా భావిస్తూ సమాజానికి తన వంతు చేయాలని కృషి చేస్తున్నారు. ప్రాంత అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, యువతకు అవకాశాలు కల్పించడం వంటి లక్ష్యాలతో ఎన్నికలలో పోటీ చేయాలని బలరాం యాదవ్ ప్రకటించారు. ప్రజల ఆశీస్సులు, మద్దతు ఉంటే మరింత సేవ చేయగలనని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానికంగా మంచి పేరు సంపాదించిన బలరాం యాదవ్ పోటీ ఎన్నికలలో ఆసక్తికరంగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆయన సేవా కార్యక్రమాలు, ప్రజలతో ఉన్న అనుబంధం ఎన్నికలలో ఎంతవరకు ప్రభావం చూపుతాయో వేచి చూడాల్సి ఉంది విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

-అర్పించిన ఎంబీసీ చైర్మన్ జర్రిపాటి జైపాల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ ప్రాంతంలో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెర్రిపాటి జైపాల్ పాల్గొని పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం కోసం, పీడిత వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘ నాయకులు, లక్ష్మీనారాయణ గౌడ్, అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాపన్న గౌడ్ సేవలను స్మరించుకున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వంటి చారిత్రక నాయకుల వర్ధంతి కార్యక్రమాలు సామాజిక చైతన్యానికి దోహదం చేస్తాయి. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రాసంగికమే. ఇటువంటి కార్యక్రమాలు యువతలో చరిత్రపై అవగాహన పెంచడంతో పాటు సామాజిక సమానత్వం పట్ల కట్టుబాటు పెంచుతాయి.

## బాసర ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి:

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (లోకల్ గైడ్) ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా, ఆయన, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి బాసరలో ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా బాసరకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు, తదితరులకు కలెక్టర్ అభిలాష అభినవ్ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముఖ్యమంత్రి ఆలయంలో పూజలు నిర్వహించే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆలయ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని అన్నారు. బాసర తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలు అన్ని అభివృద్ధిపరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల అరవ తేదీన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. దేశం నలుమూలల నుంచి బాసరకు ఎంతో మంది భక్తులు వస్తారని, ఆ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, దర్శనాలు సౌకర్యవంతంగా పూర్తయ్యేలా తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సొంత నియోజకవర్గంలోనే త్రాగునీటి సమస్యలు

-కోస్గి మున్సిపాలిటీలో ప్రజల ఆవేదన

-ప్రజా పాలన ఇదేనా? ప్రభుత్వం వైఫల్యంపై ప్రశ్నించిన

-బిఆర్ఎస్ నేత గోపరాజు శ్రీనివాసరావు






కోడంగల్, (,లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ); సీఎం సొంత నియోజకవర్గ పరిధిలోని కోస్గి మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపరాజు శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అయినప్పటికీ, కోస్గి మున్సిపాలిటీలో మాత్రం తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు రోజూ కష్టాలు పడుతున్నారని, డ్రైనేజీ లో బకెట్ పెట్టి నీటిని పట్టుకుంటున్న దృశ్యం చూడండి విమర్శించారు. నీటి కోసం మహిళలు, వృద్ధులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. సీఎం సొంత ప్రాంతంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం ప్రజా పాలన వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తూ, వెంటనే సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, కోస్గి మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, లేకపోతే ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని గోపరాజు శ్రీనివాసరావు హెచ్చరించారు.

## గంగారాం హనుమాన్ దేవాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

-పాల్గొన్న..జగదీశ్వర్ గౌడ్, మిరియాల ప్రీతం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ విభాగంలోని గంగారాం హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మిరియాల ప్రీతమ్ దేవాలయాన్ని దర్శించి, శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రజలందరూ సుఖశాంతులతో ఆనందంతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, మిరియాల ప్రీతం హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు నిర్వహిస్తూ భక్తి భావంతో కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు ప్రాంతీయ భక్తుల ఐక్యతను, ఆధ్యాత్మిక భావజాలాన్ని ప్రతిబింబించాయి. స్థానిక నాయకుల పాల్గొనడం ద్వారా సామాజిక, ధార్మిక కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం పెరుగుతుందనే విషయం స్పష్టమైంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన

-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పవన పుత్రుడు, సంకటమోచనుడు, శ్రీరామ చంద్రుని అనన్య భక్తుడైన ఆంజనేయ స్వామి వారి హనుమాన్ జన్మోత్సవ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని చందానగర్ శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్, రాష్ట్ర నాయకులు పార్ నంది శ్రీ కాంత్, దొంతి చిన్న ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి భక్తి, ధైర్యం, నిస్వార్థ సేవకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి సనాతన ధర్మాన్ని ఆచరించాలని సూచించారు. సమాజంలో ఐక్యత, ధైర్యసాహసాలు పెంపొందించుకోవడానికి హనుమాన్ జయంతి సందేశం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. భక్తులు ఈ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దొంతి చిన్న తో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## బ్రాహ్మణులకు ప్రభుత్వ నిర్లక్ష్యం..అన్యాయం ఇంకెన్నాళ్లు?

-తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య చైర్మన్ జగన్ మోహన్ శర్మ ఆవేదన



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బ్రాహ్మణుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య చైర్మన్ జగన్ మోహన్ శర్మ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రెస్ నోట్లో బ్రాహ్మణులకు ఇవ్వాల్సిన హామీలు అమలు కాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త ఏం.నరసింహ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపరాజు శ్రీనివాసరావు కూడా పాల్గొని మాట్లాడుతూ..బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రత్యేకంగా కేటాయించిన నిధులు సరైన విధంగా వినియోగం కావడం లేదని, అర్హులైన పేద బ్రాహ్మణులు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేతలు పేర్కొన్నారు. విద్య, ఉపాధి, ఆర్థిక సహాయం వంటి కీలక రంగాలశ్రీశీ బ్రాహ్మణులకు సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అందించే పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ప్రెస్ నోట్ ద్వారా బ్రాహ్మణ సమాజంలో ఉన్న అసంతృప్తి స్పష్టమవు తోంది. సంక్షేమ పథకాల అమలు, నిధుల వినియోగం, ఉపాధి అవకాశాలపై ఉన్న లోపాలను నేతలు ప్రస్తావించడం గమనార్హం. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని సమానంగా పరిగణించాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో, బ్రాహ్మణుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఈ ప్రకటన సూచిస్తోంది.

## పవిత్ర దినం గుడ్ ఫ్రైడే. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ఏప్రిల్ 3 (లోకల్ గైడ్ తెలంగాణ )మానవాళి పాప విముక్తి కోసం, లోక కల్యాణం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన కరుణామయుడు యేసుక్రీస్తు బలిదానాన్ని స్మరించుకునే పవిత్ర దినం 'గుడ్ ఫ్రైడే'.ఈ సందర్భంగా శాసనసభ్యులు బిబత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలో



క్రైస్తవ సోదరులతో కలిసి చర్చ్ లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:"ప్రేమ, సహనం మరియు త్యాగం అనేవి యేసుప్రభువు లోకానికి అందించిన గొప్ప ఆయుధాలు.శత్రువులను సైతం ప్రేమించాలని, తోటివారికి సహాయం చేయాలని ఆయన బోధించిన మార్గం నేటి సమాజానికి ఎంతో ఆవశ్యకం.యేసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించుకోవాలని ఆయన కోరారు.క్రీస్తు త్యాగ నిరతిని స్మరిస్తూ, నిరుపేదలకు సేవ చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు..యేసుక్రీస్తు ఆశీస్సులు మన నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, అందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## దొడ్డి కొముర య్య జయంతి ఘనంగా నిర్వించారు



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3:బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రాదీ) శ్రీ మధు మోహన్ గారు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, "దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి అమర వీరుడని, రెండు పదుల వయసు నిండకుండానే భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల కోసం రైతాంగ పోరాటం చేసి అమరుడైన మహా వీరుడని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ధైర్యసాహసాలు మరియు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు."అలాగే బహుజన సంఘాల నాయకులు, కుర్మ సంఘం నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సహాయ బీసీ అభివృద్ధి అధికారి శ్రీ చక్రధర్ గారు, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, గణేష్ నాయక్, విఠల్, నాగరాజు, కుర్మ సంఘం నాయకులు భూమయ్య, సంజీవ్ స్వామి, అశ్వక్, నరేష్, స్వప్న, సునీత, పవన్ మరియు జిల్లా అధికారులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బ్లూమ్స్ ది గ్లోబల్ స్కూల్ 18వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతం

డైరెక్టర్ కె.నరేష్ , ప్రిన్సిపాల్ కే. చందన....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ న్యూస్):బ్లూమ్స్ ది గ్లోబల్ స్కూల్ యొక్క 18వ వార్షికోత్సవ వేడుకలు రెడ్డి కాలనీలోని శారదా ఫంక్షన్ హాల్లో వైభవంగా,అత్యంత ఉత్సాహంగా, విజయవంతంగా నిర్వహించబడ్డాయి అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు విచ్చేసి



కార్యక్రమాన్ని అలంకరించారు:పశ్చిమ వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ నారాయణ1ర్ డివిజన్ కార్పొరేటర్ అనిల్ వడుప్సా జిల్లా అధ్యక్షులు మాదాలసతీష్ కుమార్,శ్రీకాంత్ ప్రెసిడెంట్ బత్తుల రమేష్ బాబు జిల్లా రేషన్ డీలర్ అధ్యక్షులు పాల్గొన్నారని తెలిపారు. గౌరవ అతిథులందరూ విద్యార్థులను ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, జీవితంలో విజయం సాధించేలా ప్రోత్సహిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు.ఈ వేడుకలో విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు ఇవ్వగా, తల్లిదండ్రులు, అతిథులు వాటిని ఎంతగానో ప్రశంసించారు. తల్లిదండ్రుల చురుకైన భాగస్వామ్యం, సహకారం కార్యక్రమ విజయానికి దోహదపడ్డాయి అన్నారు.ఈ కార్యక్రమం ఘనంగా జరగడానికి కారణండైరెక్టర్ కె. నరేష్ , ప్రిన్సిపాల్ కే. చందన, ఇంఛార్జ్ సాయినాథ్,బోధనా సిబ్బంది మమత, పార్వతి, శోభా రాణి, భవాని, లింగమూర్తి, రమాదేవి, సంధ్య, అర్చన, అయేషా, శిరీష, కోమల, చైతన్య ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థి బి. నితిన్ హాజరు కావడం ఈ కార్యక్రమానికి ఒక ప్రత్యేక ఆకర్షణ అతను తన పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, క్రమశిక్షణ, పట్టుదల యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రస్తుతం ప్రతిష్టాత్మక పదవులలో ఉన్న పలువురు పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై, తమ విలువైన అనుభవాలను పంచుకుని, ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు.యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పూర్వ విద్యార్థుల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం ముగిసింది అన్నారు.

# భాయ్ కీ చాయ్ బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 2 లో గ్రాండ్ ఓపెన్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 03 (లోకల్ గైడ్ ప్రతినిధి)భాయ్ కి చాయ్ హైదరాబాదులోని రోడ్ నెంబర్ 2 బంజారాహిల్స్ నందు ప్రారంభించడం జరిగింది. హైదరాబాద్ లో ఒక ప్రసిద్ధ కేఫ్ బ్రాండ్ ఇది ప్రత్యేకమైన సహజమైన రుచులతో కూడిన టీ (ఛాయ్)కి ప్రసిద్ధి చెందినది ఈ కేఫ్ బాలీవుడ్ వైబ్‌తో, ప్రశాంతమైన వాతావరణంలో కస్టమర్లకు రకరకాల టీలు, బన్ మస్క, చిన్న బర్గర్లు మరియు ఇతర స్నాక్స్ అందిస్తుంది. ఈ కేఫ్ బంజారాహిల్స్‌తో పాటు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో తన సేవలను విస్తరించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మహమ్మద్ సల్మాన్ తయ్యాభి వారి కుమారుడు సాయన్ తయ్యాబి .ఎటువంటి అదనపు రంగులు లేదా రుచులు (ఫ్లేవర్స్) లేని సహజమైన టీ, ముఖ్యంగా 'సిగ్నేచర్ చాయ్ చాయ్, బన్ మస్కా స్నాక్స్. రుచికరంగా అందించబడతాయని వారు తెలిపారుబాలీవుడ్ స్టైల్, క్యాజువల్,ట్రెండీమరియుసందడిగాఉండేవాతావరణం.ఉదయం 6:00 నుండి అర్ధరాత్రి 12:30 వరకు (దాదాపు ప్రతిరోజూ).సుమారు ₹100 – ₹200 (ఒకరికి) ప్రైసెస్ లో అవుట్‌డోర్ సీటింగ్, పార్సెల్ ఆన్‌సైట్ సర్వీస్‌లు అందుబాటులో ఉన్నాయి. అని తెలిపారుహైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెం. 02 కేబీఆర్ పార్క్ హైదరాబాద్ కలదు భాయ్ కీ చాయ్ బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 2 లో గ్రాండ్ ఓపెన్

## రామభక్త అంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ

-శుభసమృద్ధి కలగాలి..బలరాం యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హనుమాన్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బలరాం యాదవ్ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రామ భక్తుడైన అంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అంజనేయ స్వామి భక్తి, ధైర్యం, నిస్వార్థ సేవలకు ప్రతీకగా నిలిచిన మహాను భావుడని పేర్కొన్న ఆయన, ప్రతి ఒక్కరూ ఆ స్వామి చూపిన మార్గంలో నడిచి ధర్మాన్ని ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు హనుమాన్ జయంతి వంటి పండుగలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని వివరించారు. ఈ పర్వదినం సందర్భంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో స్వామివారిని ప్రార్థించి, సత్కార్యాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వర్తించాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గ్రూప్ -1అధికారులతో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సమావేశం




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ: గ్రూప్-1 కేడర్ కు ఎంపికై వివిధ జిల్లాల్లో అధికారులుగా నియమితులైన వారు ప్రభుత్వ ఉద్యోగాన్ని ఎంతో బాధ్యతగా నిర్వర్తించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 64మంది గ్రూప్-1 అధికారులతో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,సమావేశమయ్యారు.రాష్ట్రంలో గ్రూప్ వన్ ఎగ్జామ్స్ లో సెలెక్ట్ అయ్యి క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చిన 64 మంది గ్రూప్-1 కేడర్ ఆఫీసర్లు ఆత్మకూరు, దామెర మండలాల్లో స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాల, మండల సమైక్య సమావేశాలను పరిశీలించారు. క్షేత్ర పర్యటన అనంతరం హనుమకొండ కలెక్టరేట్ కు రాగా జిల్లా కలెక్టర్ వారితో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్



పాయి మాట్లాడుతూ గ్రూప్ వన్ ఉద్యోగాలను యంగ్ ఏజ్ లోనే సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. తక్కువ ఏజ్ లోనే ఉద్యోగం సాధించిన వారికి ఎంతో సర్వీస్ ఉంటుందన్నారు. ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించ ుకోవాలని సూచించారు. ఎంతో కష్టపడి చదివి గ్రూప్ వన్ కేడర్ ఉద్యోగాన్ని సాధించారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని బాధ్యతగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని తెలియజేయడం జరిగింది. ఉద్యోగాన్ని బాధ్యతగా తీసుకొని ఆ ఉద్యోగానికి న్యాయం చేయాలన్నారు. ఉద్యోగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.డి ఆర్ డి ఓ మేన శ్రీను, సెర్ప్ డైరెక్టర్ నవీన్, అడిషనల్ డి ఆర్ డి ఓ వెంకటేశ్వర్లు,ఎం సి హెచ్ ఆర్ డి ఫీల్డ్ విజిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డిపిఎంలు దయాకర్, అనిత, ఏపిఎం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి -కొమురయ్యకు ఘన నివాళులు అర్పించిన -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పార్ నంది శ్రీకాంత్ కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంకుశ నిజాం పాలనలో రైతులపై జరిగిన అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడైన యోధుడు కొమురయ్య అని పేర్కొన్నారు. దొరల జమీందారీ వ్యవస్థలో రైతులు ఎదుర్కొన్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన పోరాటం తెలంగాణ సాయుధ ఉద్యమానికి నాంది పలికిందని తెలిపారు. 1946లో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో కొమురయ్య కీలక పాత్ర పోషించి, కడవెండి గ్రామంలో రైతుల హక్కుల కోసం పోరాడుతూ దొరల అనుచరుల కాల్పులలో వీరమరణం పొందారని గుర్తు చేశారు. ఆయన త్యాగం తరువాత ఉద్యమం మరింత బలపడిందని అన్నారు. దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలు, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పార్ నంది శ్రీకాంత్ పిలుపునిచ్చారు.

# ముధోల్ నియోజకవర్గానికి మహర్దశ 6న సిఎం రాకతో అభివృద్ధి పై ఆశలు ఆలయ పునర్నిర్మానం పట్ల భక్తుల్లో ఆనందం

180కోట్ల రూపాయల నిధులు బాసర మాస్టర్ ప్లాన్ కు

200 కోట్ల రూపాయల నిధులు ముధోల్ ఇంటిగ్రేటెడ్ స్కూలుకు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (లోకల్ గైడ్) దశాబ్ద కాలానికి పైగా అందరి ఆశలు బాసర ఆలయ పునర్నిర్మాణం జరగాలని, ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసరకు రావడం శంకుస్థాపన చేయడంతో ఇక అమ్మవారి క్షేత్రం లో అభివృద్ధి జరుగుతుందన్న ఆనందం భక్తుల్లో నెలకొంది. గతంలో ఉన్న పాలకులు బాసర ను నిర్లక్ష్యం చేశారని అమ్మవారి క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని శాసనసభ్యుడిగా ఎన్నికైన అప్పటినుంచి పట్టు వదలని విక్రమార్కునిలా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అసెంబ్లీలో పదేపదే ప్రస్తావించడం, ముఖ్యమంత్రి, మంత్రులను కలవడంతో శంకుస్థాపనకు బీజం పడింది. పుష్కరాలపై ముఖ్యమంత్రి నిర్వహించిన అధికారిక సమావేశంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాల్గొనడంతో మరింత ప్రాధాన్యత ఏర్పడింది. బాసరకు నిధులు మంజూరు అయ్యాయని సీఎం తెలియజేయడంతో అక్కడే అధికారిక సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పి, మా ముధోల్ నియోజక వర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇవ్వాలని, నియోజకవర్గం చాలా వెనుకబడిందని, పాఠశాల మంజూరు చేస్తే, మీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని సీఎంకు విన్నవించడంతో ఆగ మేఘాల మీద ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో ఎమ్మెల్యే పటేల్ ఒప్పించి,మెప్పించి నియోజకవర్గానికి 380 కోట్ల రూపాయలు తేవడంలో సఫలీకృతుడు అయ్యాడని చెప్పవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హయంలో బాసర ఆలయ పునర్ నిర్మాణం జరగడం, ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు వంటి పనులు పూర్తయితే చిరస్థాయిగా నిలిచిపోతాయి. ముధోల్ లోని ఐ హాస్పిటల్ ముందు ఉన్న 15 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జరగనుంది. 200 కోట్ల రూపాయల నిధులతో, కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అన్ని అంగులతో స్కూల్ ఏర్పాటు కానుంది. హై టెక్నాలజీ తో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు అయితే ఆ పాఠశాలలో 3 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తారు. ఈ పాఠశాల ముధోల్ ప్రాంతానికి తలమానికం కానుంది. అదేవిధంగా బాసర ఆలయం రాజగోపురాలు, అత్యధిక హంగులతో ఆలయ నిర్మాణం జరిగితే, అమ్మవారి క్షేత్రానికి మరింత భక్తులు రానున్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి

మాజీ శాసనసభ్యులు

దాస్యం వినయ్ భాస్కర్....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్03 (లోకల్ గైడ్ న్యూస్):బాలసముద్రం-భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం లో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య గారి జయంతిని బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినికాంత్ అధ్యక్షతన శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన బహుజన వీరుడు దొడ్డి కొమురయ్య ని అన్నారు. తెలంగాణ ప్రజలను చైతన్య పరిచింది. బాంచెన్ దొరా నీ కాళ్లు మొక్కుతా అన్న బడుగు జీవుల చేత ఆయుధాలు పట్టించిన ధీరుడు అని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం, పన్నులకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు.కొమురయ్య బలి దానం తెలంగాణ సాయుధ పోరాటానికి పురుడు పోసిందని వివరించారు.తెలంగాణ కోసం పోరాడిన మహనీయులకు గుర్తింపును ఇచ్చి, వారి జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహించిన ఘనత కేసీఆర్ ది, బీఆర్ఎస్ పార్టీది అన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ, మేకల బాబు రావు, డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, కోటేశ్వర్ రావు, సదాంత్, కోటి లింగం, నాయకులు రఘు, ఉదిత్, శ్రీనాథ్, రాజు యాదవ్, మహమూద్, సారిక, రామ్మూర్తి, బిక్షపతి, శ్రీధర్, మహేందర్, సాంబయ్య, వినీల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసుక్రీస్తు త్యాగాలను స్మరించుకుంటూ

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 03 (లోకల్ గైడ్





ప్రతినిధి)131 డివిజన్ పద్మనగర్ ఫేస్2లో క్రైస్తవ సోదర సోదరీమణుల ఆహ్వానం మేరకు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన వేడుకలలో పాల్గొన్న జాలిగం రాకేష్ ప్రేమ, త్యాగం, క్షమ అనే విలువలను మనకు నేర్పిన యేసుక్రీస్తు బోధనలు ఎల్లప్పుడూ మన మార్గదర్శకంగా నిలవాలి.అని అన్నారు మీ సేవలో..జాలిగం రాకేష్ బిఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థిసీనియర్ నాయకులు కుత్బుల్లాపూర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ఫ్రైడే డ్రై డే కార్యక్రమంతో దోమల వ్యాధులపై అవగాహన -కల్పించిన కాలనీ అధ్యక్షులు..బేరి రామచంద్ర యాదవ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నేతాజీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ నాయకత్వంలో జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ 49 సీనియర్ ఎంటమాలజీ వెంకటేశ్వర్లు సార్, వర్డ్ ఇన్‌చార్జ్ విశ్వప్రసాద్, సిబ్బంది ఎస్ఎఫ్ డబ్ల్యూ నాగేష్, ఎఫ్ డబ్ల్యూ డబ్ల్యూ నర్సప్ప, కాలనీవాసుల సమక్షంలో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా, డెంగ్యూ వంటి దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు ఎలా వస్తాయో, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి వారంలో ఒకసారి ఫ్రైడే డ్రై డే పాటించాలని సూచించారు. అనంతరం కాలనీలో ర్యాలీ నిర్వహించి ప్రజలలో చైతన్యం కల్పించారు.

## రంగారెడ్డి జిల్లా జి హెచ్ఎంసిలోని డబుల్ బెడ్ రూమ్స్ నిర్మించిన ప్రాంతాల్లో గల వాణిజ్య దుకాణాల బహిరంగ వేలం.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లా జిహెచ్ఎంసి డబల్ బెడ్ రూమ్స్ నిర్మించిన వివిధ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న వాణిజ్యసముదాలను బహిరంగంగా వేలం చేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి నారాయణ రెడ్డి వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో నిర్మించి యదా తథంగా వాణిజ్య సముదాయాలను ఆసక్తిగలవారు బహిరంగబలం పాటలు పాల్గొని దక్కించుకోవచ్చునని తెలిపారు. ఈ నెల 9, 10వ తేదీల్లో ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు తాము సూచించిన ఆర్ డీ ఓ కార్యాలయాల్లో ఈ ఎం డీ అందజేయడంతో పాటు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన ఉంటుందన్నారు. నెల 9వ తేదీన తట్టిఅన్నారం (నాగోల్ సమీపంలో) ఆర్ డీ ఓ ఇబ్రహీంపట్నం ఆఫీస్ 5221 చ.అ నుంచి 272 చ.అ వరకురూ.2000/- నుంచి రూ. 4000/- వరకు. 2 హట్టిగూడ (బొమ్మలగుడి సమీపంలో) ఆర్ డీ ఓ ఇబ్రహీంపట్నం ఆఫీస్ 8 167 చ.అ నుంచి 222 చ.అ వరకు రూ. 2500 /-నుంచి రూ. 3000/- వరకు వేలంలో నిర్ణంచడం జరిగింది. అదే విధంగా 3 తిమ్మాయిగూడ(నాగోల్ నుంచి ఓ.ఆర్.ఆర్ ఎగ్జిట్ నెం:10 కి వెళ్లే దారిలో) ఆర్ డీ ఓ , ఇబ్రహీంపట్నం ఆఫీస్ 20 77 చ.అ నుంచి 231 చ.అ వరకు రూ. 1500/- ధర నిర్ణంచారు. 4బ్దుల్లాపూర్(అబ్దుల్లాపూర్‌మెట్ దగ్గరలో) ఆర్ డీ ఓ , ఇబ్రహీంపట్నం ఆఫీస్ 1277 చ.అ నుంచి 235 చ.అ వరకు రూ. 1500/-వేలం ధర నిర్ణయించారు. ఈ నెల 10వ తేదీన (5) మంఖాల్ - (తుక్కుగూడ దగ్గరలో) ఆర్ డీ ఓ కందుకూర్ ఆఫీస్ 35 189 చ.అ నుంచి 231 చ.అ వరకురూ. 2500/- వేలం ధర నిర్ణంచడం జరిగింది. (6) మనసాన్ పల్లి -(మహేశ్వరం) ఆర్ డీ ఓ కందుకూర్ ఆఫీస్ 57 130 చ.అ నుంచి 266 చ.అ వరకు రూ 2000/- నుంచి రూ2200 /-వరకు ధర నిర్ణయం. (7 ) నార్సింగి (కోకాపేట దగ్గరలో) ఆర్ డీ ఓ , రాజేంద్రనగర్ ఆఫీస్ 1081 చ.అ నుంచి 216 చ.అ వరకురూ. 5000/- నిర్ణయం జరిగింది. (8) శంకర్ పల్లి-ఆర్ డీ ఓ , చేవెళ్ల ఆఫీస్ 79 60 చ.అ నుంచి 180 చ.అ వరకు రూ. 2200/- వరకు వేలం వేయనున్నట్లు తెలిపారు. ముఖ్య గమనికలు:ఈ ఎం డీ మొత్తం: రూ. 36,000/- (ముప్పై ఆరు వేల రూపాయలు మాత్రమే).చెల్లింపు విధానం: ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుంచి "జిల్లా కలెక్టర్ రంగారెడ్డి జిల్లా " పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ (డీ డీ ) తీయాలి. వేలం తేదీన సెలవు దినమయితే తదుపరి రోజున వేలం నిర్వహించబడుతుందన్నారు. పూర్తి వివరాల కోసం పి డీ హౌసింగ్ ఆఫీస్ : 9063191168 (మేనేజర్), 8712032727 (పి.డి, హౌసింగ్)ఆర్ డీ ఓ ఇబ్రహీంపట్నం ఆఫీస్: 9000699051 (ఏ.ఓ)ఆర్ డీ ఓ కందుకూర్ ఆఫీస్: 95515024223 (డి.ఏ.ఓ) / 7601055677 (డి.టి)రాజేంద్రనగర్ ఆర్ డీ ఓ ఆఫీస్: 9010546941 (డి.టి)చేవెళ్ల ఆర్ డీ ఓ ఆఫీస్: 8008013151 (డి.టి) ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధిద్దాం.

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్




మిర్యాలగూడ ఏప్రిల్ 3 (లోకల్ గైడ్ తెలంగాణ )భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం భూస్వాములకు,దొరలకు ఎదురు నిలిచి వీరోచిత పోరాటం చేసి అసువులు బాసిన దొడ్డి కొమరయ్య 99వ జయంతి సందర్భంగా ఎల్బీ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దేశ్ ముఖిలు, విసునూరు దొరల అరాచకాలకు వ్యతిరేకంగా ధైర్య సాహసాలతో దొడ్డి కొమరయ్య పోరాటం జరిపారని ఆనాడు ఆయన చూపిన పోరాటపటిమా నేటికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు ఆనాడు వారి అరాచకాలకు బలి అయిన తొలి అమరుడు దొడ్డి కొమరయ అని అతని పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సామాజిక తెలంగాణ సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్ మహేష్ యాదవ్ భాస్కర్ పాల్గొన్నారు.

## అమీన్పూర్ భరత్ నగర్‌లో ఎస్ఎస్ఎస్ డాన్స్ & జుంబ అకాడమీ ప్రారంభం





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఎస్ఎస్ఎస్ డాన్స్, జుంబ అకాడమీ"ను అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల సునీత పాండురంగ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..యువత తమ ప్రతిభను వెలికితీసుకు నేందుకు ఇలాంటి డాన్స్ అకాడమీలు మంచి వేదికలుగా నిలుస్తాయని అన్నారు. శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కోసం జుంబా వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. భరత్ నగర్ ప్రాంతంలో ఈ అకాడమీ ప్రారంభం కావడం స్థానికులకు ఎంతో ఉపయోగకరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డాన్స్ అకాడమీ నిర్వాహకులు, స్థానిక ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు. అకాడమీ ప్రారంభంతో ప్రాంతీయ యువతకు నూతన అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com





## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కు శుభాకాంక్షలు

### రామచంద్రపురం గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్



జిల్లా ప్రతినిధి ఏప్రిల్03(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఎర్రబెల్లి స్వర్ణ ని వారి నివాసంలో సంగెం మండలం రామచంద్రపురం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహిళా సాధికారతకు ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వం రాష్ట్రానికి మరింత బలం చేకూరుస్తుందని, మహిళా కాంగ్రెస్‌ను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈకె బిక్షపతి, మాజీ ఎంపీటీసీ చిదురాల కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ సారయ్య, సీనియర్ నాయకులు నాగరబోయిన మల్లయ్య, వేల్పుల నర్సిల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు కత్తి నరేష్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జీవిత ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



ఖమ్మం, ఏప్రిల్ -03:లోకల్ గైడ్ :దొడ్డి కొమురయ్య జీవిత ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.శుక్రవారం లకారం ట్యాంక్ బండ్ వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి



కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిర స్థాయిగా నిలిచారని, వారి ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో ఎదురైన అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారని, రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, తెలంగాణ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బిసి సంఘ నాయకులు కూరాకుల నాగభూషణం, కురుమ సంఘ జిల్లా అధ్యక్షులు మాయర గంగయ్య, గౌరవ సలహాదారు చావళ్ల నాగేశ్వరరావు, కోడి లింగయ్య, చిత్తారు ఇందుమతి, గూడె మల్లయ్య, భూక్యా శోభా నాయక్, కొరిపల్లి శ్రీనివాస్, పెల్లూరి విజయ్ కుమార్, సాదిక్ అలీ, మేకల సుగుణా రావు, చావల నాగరాజు, మూడుముంతల గంగరాజు, తమ్మారపు బ్రహ్మయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన గుండె సిండ్రోమ్‌కు విజయవంతమైన చికిత్స

### మెడికవర్ హాస్పిటల్స్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సంతోష్ మోదాని....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్03(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్,గుండె వేగంగా కొట్టుకోవడం సమస్యతో బాధపడుతున్న 40 ఏళ్ల మహిళకు విజయవంతంగా చికిత్స అందించామని వరంగల్ మెడికవర్ హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సంతోష్ మోదాని శుక్రవారం విలేఖరుల సమావేశంలో తెలిపారు. గత మూడు నెలలుగా రోగికి తరచుగా గుండె వేగం ఒక్కసారిగా పెరిగి నిమిషానికి 250 బీట్ల వరకు నమోదవుతూ ఉండేదని, వైద్య పరీక్షల్లో ఆమెకు సుప్రావెంట్రిక్యులర్ టాకీకార్డియా (ఎస్ వి టి) సమస్య ఉన్నట్లు గుర్తించామని, అనంతరం నిర్వహించిన ఈ సి జీ పరీక్షలో గుండె విద్యుత్ ప్రసరణ వ్యవస్థలో అదనపు మార్గం ఉన్నట్లు తేలడంతో,(గుండె విద్యుత్ ప్రవాహంలో సమస్య) సిండ్రోమ్ గా నిర్ధారించామని పేర్కొన్నారు. కార్డియాలజీ నిపుణులు ముందుగా ఎలెక్ట్రోఫిజియాలజీ స్టడీ (ఈ పి ఎస్) ద్వారా గుండెలోని అసాధారణ విద్యుత్ మార్గాన్ని ఖచ్చితంగా గుర్తించి, అనంతరం రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ ద్వారా ఆ మార్గాన్ని తొలగించారు. ఈ కేసులో గుండె ఎడమ వైపున ఉన్న అదనపు మార్గాన్ని చేరుకోవాల్సి రావడంతో ట్రాన్స్‌సెప్టల్ పంక్చర్ అనే ప్రత్యేక విధానాన్ని ఉపయోగించి చికిత్సను విజయవంతంగా పూర్తి చేశా మన్నారు. ఈ క్లిష్టమైన ప్రక్రియను ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సంతోష్ మోదాని విజయవంతంగా నిర్వహించారని హాస్పిటల్ మేనేజ్మెంట్ వివరించారు. చికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని ప్రస్తుతం ఆరోగ్యంగా సాధారణ జీవితం గడుపుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ మోదాని మాట్లాడుతూ గుండె రిథమ్ సమస్యలను సమయానికి గుర్తించి సరైన చికిత్స అందిస్తే తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని సూచించారు.

## సొంత ఖర్చులతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### - వైరా ఎస్సై పుష్పాలు రామారావు



వైరా:లోకల్ గైడ్ :గ్రామ వాసి షేక్ లతీఫ్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవం వైరా ఎస్సై పుష్పాల రామారావు చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రామారావు లతీఫ్ చేస్తున్న సేవలను అభినందించారు.గత 6 సంవత్సరాలుగా వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడంలో లతీఫ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రెగ్నెంట్ స్త్రీలను ఉచితంగా హాస్పిటల్ కు తన ఆటోలో తీసుకుపోవడం, తీసుకురావడం చాలా గొప్ప విషయమని అన్నారు.సేవ చేయాలన్న తపన, సహాయం చేసే గుణం ఉండాలి కానీ ధనవంతులే అవసరం లేదని, తనకున్న కొద్ది మొత్తంలో రోజువారి సంపాదనలో కొంత భాగం పేద ప్రజల అవసరాలు తీర్చడానికి ఉపయోగ ఉపయోగించడం గొప్ప విషయం అన్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పరీక్ష ఫీజును ప్రతి సంవత్సరం తానే స్వయంగా చెల్లించడం ఆయన సేవా తత్పరతకు నిదర్శనమన్నారు.పేద విద్యార్థుల అవసరాలను తీర్చడం, వారి విద్యా సంబంధ కార్యక్రమాలకు సహకరించడం ఇతరులకు ఆదర్శనీయమైనది అన్నారు. అనేక ఇతర సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల కలలో నాలుకల షేక్ లతీఫ్ నేటి యువతకు ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, ప్రముఖ కవి, రచయిత ఐనాల సైదులు,ఉప సర్పంచ్ జంగా పుష్పావతి, వాకదాని శ్రీనివాసరావు, షేక్ సైదా, దుప్పటి కృష్ణారావు, హిమాం పాషా, మౌలాలి, తాటి వెంకటేశ్వర్లు, షేక్ జమీల్, నార పోగు తిరుపతిరావు, బొడ్డు హుస్సేన్ ,హరీష్ ,అశోక్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### తాళ్లపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

## గ్రామ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరికా



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 3:అక్బర్‌పేట-భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో ఒకవైపు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం ఘనంగా నిర్వహించగా, మరోవైపు గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరికతో రాజకీయంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. తాళ్లపల్లి గ్రామానికి చెందిన గొడుగుపల్లి స్వామి గారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఇక ఇదే సందర్భంలో,




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజాహిత పథకాలపై ఆకర్షితుడై తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు పార్టీ కండువా కప్పి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నీల ప్రభాకర్ మాట్లాడుతూ, దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ ప్రజల మద్దతు పెరుగుతోందని, తన చేరికతో పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు.ఈ రెండు కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కొంగరి రవి, బొమ్మర సంయుక్త శ్రీధర్, జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, బేగంపేట సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, ఉప సర్పంచ్‌లు పాతూరి నవీన్ గౌడ్, జీడిపల్లి రమేష్, ముత్తంగి భూమయ్య, రామగుల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో ఈ కార్యక్రమాలు ఉత్సాహంగా సాగడంతో పాటు రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరేలా మారాయి.

## స్పందన నీడా నీళ్ళు ఏర్పాటు చేసిన హెచ్ పీ గ్యాస్ యాజమాన్యం..




తల్లాడ :లోకల్ గైడ్ :తల్లాడ స్థానిక పట్టణ కేంద్రానికి సమీపంలో ఉన్నా హెచ్ పీ గ్యాస్ గోదాం యాజమాన్యం కొంత కాలంగా గ్యాస్ లబ్ధిదారులకూ మంచి నీళ్ళు,నీడా,కూర్చునే వసతులు కే వై సి సౌకర్యం కల్పించకుండా అందిన కాడికి రుసుములు బణాయిస్తూ గేట్లు మూసి వేస్తూ,పశువులను తోలినట్లు పంపి వేస్తున్నారు అంటూ స్థానిక తహసీల్దార్ కీ పిర్యాదు చేయడం జరిగింది...పైన తెలిపిన సమస్యలు న్యూస్ లైవ్ టి వీ ఛానల్లో ప్రచురితం అయినా సంగతి విధితమే పై సంఘటనలు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ దృష్టికి కూడా వెళ్లడం జరిగింది.ఎట్టకేలకు ఈ రోజు తూ..తూ మంత్రంగా కొద్దిపాటి ఓ టెంట్ ఓడబ్బా నీళ్ళు ఏర్పాటు చేసి మామా అనిపించారు,అంటూ లబ్ధిదారులు వారి అభిప్రాయం వ్యక్తీ చేశారు ఇన్ని ఇబ్బందులు పెడుతున్న ఈ హెచ్ పీ గ్యాస్ గోదాం రద్దు పరచి మరొకరికి యువ్యాలీ బదిలీ చేయాలి అంటూ కోరుతున్న హెచ్ పీ గ్యాస్ లబ్ధిదారులు...

## ఖమ్మం నగర బిఆర్ఎస్ పారీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి ఘనంగా నిర్వహణ



లోకల్ గైడ్ : ఖమ్మం:ఈరోజు తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, అమరవీరుడు దొడ్డి కొమరయ్య గారి జయంతి సందర్భంగా ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం అనంతరం ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్ మీడియాతో మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య గారు తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రాణం పెట్టిన మహానుభావుడు అని అన్నారు. నిరంకుశ రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి రైతుల హక్కుల కోసం తన ప్రాణాన్ని అర్పించిన గొప్ప యోధుడు అని కొనియాడారు.తెలంగాణలో రైతులు, కార్మికులు, పేద ప్రజల కోసం పోరాడిన దొడ్డి కొమరయ్య గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. ఆయన చూపిన పోరాట మార్గంలో నడుస్తూ సమాజంలో అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు.అలాగే తెలంగాణలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. దొడ్డి కొమరయ్య గారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రజల కోసం పోరాడే ధైర్యం నాయకుల్లో ఉండాలని సూచించారు.టిఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాద జేఏసీ నాయకులు బిచ్చల తిరుమల, ఖమ్మం నగర బీసీ సెల్ అధ్యక్షుడు మేకల సుగుణరావు, మాటూరు లక్ష్మీనారాయణ, నగర ప్రచార కార్యదర్శి షకీన, బోజెడ్ల రాంమోహన్ ,బీఆర్టీయూ నాయకులు ఎండీవై పాషా, చిన్న మల్లేశం, కురుమ ఆరంపుల వీరభద్రం, సత్తార్ మియా, ఉస్మాన్ నెమలి కిషోర్, కుదురుపాక నర్సయ్య,రఫీ, ఆసిఫ్, మోటే కుమార్, ఫణికృష్ణ, పిడతల రామ్మూర్తి, తోడేటి లింగరాజు, మాధవి, పోలే పొంగు వెంకట్, పిట్టల తిరుమల్, సాజిద్, కొంపల్లి నాగరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు వైద్య పరీక్షలు

### డాక్టర్ శ్రీగోధ-విష్ణు రెడ్డి







హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్03(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ, నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పింగిలి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమారుడు నాయిని విశాల్ రెడ్డి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయిని శ్రీగోదా విష్ణు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని చెప్పారు. సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా పెద్ద వ్యాధులను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.

## గుడ్ ఫ్రైడే ను కొనియాడిన కథోలిక్ బిషప్ వేల మందితో ఖమ్మం పట్టణంలో ప్రదర్శన



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా వేల మందితో ఏసుప్రభు బాధలు , శ్రమలు సిలువపై వేషదారణంగా ప్రదర్శించారు . పాత బస్టాండ్ ఏరియా నుండి జడ్పీ సెంటర్ , ఎన్టీఆర్ సర్కిల్ , కొత్త బస్టాండ్ మరియు కరుణగిరి వరకు ఈ ప్రదర్శన కొనసాగింది . ఏసుప్రభు చనిపోయిన సంఘటనలను జ్ఞాపకం చేసుకుంటూ కథోలిక్ చర్చి ఆధ్వర్యంలో ప్రముఖ ఫాదర్లు చే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి బిషప్ సగిలి ప్రకాష్ మాట్లాడారు . దైవ కుమారుడు అయినప్పటికీ మన వల్ల బాధింపబడి రక్షణ కోసం ప్రాణం అర్పించి , క్షమాపణ పంచి త్యాగము చేసిన వ్యక్తి ఏసుక్రీస్తు అని బదుగు , బలహీన కుటుంబాలకు వెలుగులు నింపి అందరికీ పరలోక దీవెనలు పంచిన దైవ కుమారుడు అని కొనియాడారు ఈ



మహా ప్రదర్శన కరుణగిరి వరకు 40 రోజులు దీక్ష తీసుకున్న వారితో కొనసాగింది . కరుణగిరి లో ప్రత్యేక ప్రార్థనలు చేసినారు . ప్రత్యేక ఆకర్షణగా యువకులచే ఏసు ప్రభు పాత్ర , మేరీమాత వేషధారణ మరియు భక్తి ఉపన్యాసాలతో , గేయలతో యాత్ర కొనసాగింది . ఈ కార్యక్రమంలో ఫాదర్ లు ఎస్ ఐజాక్ , జ్ఞానేశ్ , జయరాజు , గోవా శౌరయ్య , టి ఆంటోనీ , జి సురేష్ , ఏసు రాజు జోసెఫ్ , రాజు మరియు సిస్టర్లు , బ్రదర్ లు సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## నిర్మల్ జిల్లాలో పురుగుల మందు తాగిన సర్పంచ్.. ఆస్పత్రికి తీసుకొళ్తుండగా రోడ్డు ప్రమాదం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (లోకల్ గైడ్) నిర్మల్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కడెం మండలం మాసాయిపేట గ్రామ సర్పంచ్ లహరి ఆత్మహత్యాయత్నం చేయడం.. ఆపై ఆసుపత్రికి తరలిస్తుండగా జరిగిన ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా కలకలం రేపుతోంది. మాసాయిపేట సర్పంచ్ లహరి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే కారులో ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. లహరిని తీసుకువెళ్తున్న కారు వేగంగా వెళ్తూ మార్గమధ్యలో అదుపు తప్పింది. రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రాక్టర్ నాగళ్లను కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో కారు తీవ్రంగా



దెబ్బతినగా.. లహరి పరిస్థితి మరింత విషమించింది. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ మార్గమధ్యలోనే ఆమె ప్రాణాలు విడిచారు. ఒకే రోజు అటు ఆత్మహత్యాయత్నం, ఇటు రోడ్డు ప్రమాదం జరగడంతో మాసాయిపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. సర్పంచ్ లహరి ఆత్మహత్యాయత్నానికి గల కారణాలేంటి? ప్రమాదం ఎలా జరిగింది? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు...

## సిద్దిపేట లో శాంతిభద్రతలు బాగున్నాయి సోషల్ మీడియా లో వదంతులను నమ్మవద్దు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 03:సిద్దిపేట పట్టణంలో ప్రస్తుత పరిస్థితి పూర్తిగా ప్రశాంతంగా ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు తెలిపారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ పూర్తి నియంత్రణలో పరిస్థితిని నిర్వహిస్తోందని ఆయన స్పష్టం చేశారు.పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు వార్తలను నమ్మవద్దని సూచించారు.వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) వంటి సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అవాస్తవ సమాచారాన్ని పంచేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డైల్ 100కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలకు సహకరించాలని సూచించారు.అదేవిధంగా, సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లు కూడా జాగ్రత్తగా వ్యవహరించి, రెచ్చగొట్టే పోస్టులను అనుమతించవద్దని ఇన్స్పెక్టర్ వాసుదేవరావు కోరారు.

### సిద్దిపేటలో 'మన ఇసుక వాహనం' ద్వారా


## పారదర్శక ఇసుక సరఫరా



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 3:సిద్దిపేట జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ఒక ముఖ్యమైన సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇసుక సరఫరా ప్రక్రియను పారదర్శకంగా, సులభంగా నిర్వహించేందుకు “మన ఇసుక వాహనం (మీఖఅ ×ంబఎ ఖుఘ్రుఅఖఎ)” పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ప్రజలు స్వయంగా ఆన్లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.పౌరులు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి “దీశీశీని ఙఖఅం” ఎంపికపై క్లిక్ చేసి, తమ మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకోవాలి. తరువాత “దీశీశీని ఙఖఅం చీవష” ఆప్షన్ ద్వారా అవసరమైన ఇసుక పరిమాణం, డెలివరీ చిరునామా వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు సమర్పించాలి. చెల్లింపు పూర్తయిన తరువాత ఆర్డర్ స్థితిని వెబ్‌సైట్‌లో ట్రాక్ చేసుకోవచ్చు.ఈ దరఖాస్తులను సంబంధిత గ్రామ పంచాయతి కార్యదర్శి మరియు తహశీల్దార్ పరిశీలించి మంజూరు చేస్తారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కేవలం రూ.12 సాఫ్ట్వేర్ ఛార్జ్ మాత్రమే చెల్లించాలి. ఇతర వ్యక్తిగత, ప్రభుత్వ లేదా వాణిజ్య అవసరాల కోసం ఇసుక తీసుకునే వారు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం చెల్లింపులు చేయాలి.ప్రభుత్వం స్పష్టం చేసినట్లు, దరఖాస్తుదారులు ఇసుక రవాణా కోసం వాహనాన్ని స్వయంగా ఏర్పాటు చేసుకోవాలి. ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా వెబ్‌సైట్ ద్వారానే దరఖాస్తు చేయాలని సూచించింది.ఈ పథకం ద్వారా ఇసుక సరఫరా వ్యవస్థ వేగవంతంగా, అవినీతి రహితంగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇరువురు నాయకులు

### -సిపిఎం నేతలు , కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 03 : కారేపల్లి మండలకేంద్రంనీకి చెందిన కల్లూరి నాగచారి సుజాత లా కుమార్తె వివాహ వేడుక శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్ లో శు క్రవారం జరిగిన కార్యక్రమానికి హాజరై నూతన వధు,వరులు రమ్యశ్రీ లక్ష్మణచారి నూతన జంటను ఆశీర్వదించిన సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు , సింగరేణి , వైరా రూరల్ సిపిఎం మండల పార్టీ కార్యదర్శులు కే నరేంద్ర , బాణాల శ్రీనివాసరావు , ప్రముఖ న్యాయవాది అద్దంకి నాగేశ్వరరావు విశ్వబ్రాహ్మణుల సంఘం నాయకులు తుమ్మోజు రామ్మూర్తి , కోటాచారి , వీరభద్రచారి, గోవర్ధనాచారి , పుల్లాచారి తదితరులు ఉన్నారు.అదేవిధంగా విధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మంత్రి పొంగులేటి శ్రీనన్న ముఖ్య అనుచరుడైన ఇమ్మడి తిరుపతి రావు నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం ఇమ్మడి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తోగర శ్రీను , వార్డ్ మెంబర్ ఎం. కుమార్ , ఎన్. శ్రీనివాస చారి , ఎం. మల్లేష్ , తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదర్లు భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే ప్రార్ధనలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 03 : సింగరేణి(కారేపల్లి)మండల పరిధిలోని చింతలపాడు క్రైస్తవ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రార్ధనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మానవాళి రక్షణ కోసం క్రీస్తు చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ 40 రోజులుగా క్రైస్తవ సోదరులు నిర్వహించిన ఉపవాస దీక్షలు గురువారంతో ముగిశాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు కొనసాగాయి. క్రీస్తు మరణాన్ని గుర్తుచేసుకుంటూ చర్చి గంటలు మోగించారు. ఈ సందర్భంగా మాదారం ఏజీసీఎం చర్చి పాస్టర్ ఎం.ఏలియా మాట్లాడుతూడ మానవాళి కోసం యేసు ప్రభు చేసిన కృషి, త్యాగాలను వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మనిషి చనిపోయేంతవరకు యేసు ప్రభు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు. అదేవిధంగా మండలంలోని అన్ని క్రీస్తు ప్రార్ధన మందిరాలలో చర్చి పాస్టర్లు భక్తులకు గుడ్ ఫ్రైడే విశిష్టతను భక్తులకు వినిపించారు. అనంతరం ఒకరికొకరు గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అన్నీ చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పలువురు యువతీ, యువకులు ఆలపించిన క్రైస్తవ గేయాలు అలరించాయి.

## అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బత్తుల నారాయణ,



బండారి సురేందర్ రెడ్డి లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3:కామారెడ్డి జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో భాగంగా గురువారం ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బండారు సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజు, సంయుక్త కార్యదర్శిగా భార్గవ్ చంద్ర భోపాల్, కోశాధికారిగా విఠల్రావు, లైబ్రరీ సెక్రటరీగా దేవేందర్ గౌడ్, క్రీడుల కార్యదర్శిగా యాదగిరి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులకు పోటీ ఉండటంతో ఆరుగురు పోటీలో నిలువగా వీరికి ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఎన్నికల్లో గంగరాజు, సంజిత్, షేక్ ఇర్ఫాన్ హుస్సేన్ గెలుపొందారు. ఈ కార్యవర్గం సంవత్సరం పాటు కొనసాగుతుందని బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సూచనల మేరకు ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారి ఈ కార్యవర్గం 2027 ఏప్రిల్ వరకు కొనసాగుతుందని ఎన్నికల అధికారి వైద్య అమృత రావు గారు తెలిపారు.

## పామాయిల్ రైతుల్లో హర్షాతిరేకం మంత్రి తుమ్మల చిత్రపటానికి క్షీరాభిషేకం



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీసుకున్న చొరవతో పామాయిల్ గెలల ధర భారీగా పెరగడం పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా మండలంలోని వినాయకపురంలో బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులు మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలతో అభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతలు చాటుకున్నారు. గతంలో టన్ను పామాయిల్ గెలల ధర రూ. 21,546 ఉండగా, మంత్రి కృషితో దానికి అదనంగా రూ. 1,459 పెరిగింది. దీనితో ప్రస్తుత ధర రూ. 23,005కు చేరుకుంది. ఈ ధర పెంపు పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు ఆర్థికంగా పెద్ద ఊరటనిచ్చిందని, వారి పాలిట పామాయిల్ గెలలు కల్పవృక్షంలా మారాయని రైతులు కొనియాడారు. ఈ సందర్భంగా బిర్రం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహకారంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. పామాయిల్ రైతుల కష్టాలను గుర్తించి, మద్దతు ధర పెరిగేలా కృషి చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పామాయిల్ సాగు మరింత విస్తృతమయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో:ఉప్పల మురళి, మారుతి వసంతరావు, నల్లపు రామారావు. ఉప్పల ప్రసాద్, పొట్టా రాజులు, బిర్రం ఉదయ్ కుమార్. రొయ్యల సత్యనారాయణ, ఉప్పల నాగు, సింగల్ దేవి దుర్గారావు. కక్కిరాల నాగరాజు, గాలి రాంబాబు, ఉప్పల దుర్గాప్రసాద్. ఉప్పల తాతారావు, ఆది ప్రశాంత్, ఇళ్ల సురేష్. లోకం అశ్విని, ఉప్పల వెంకటరమణ, కక్కిరాల హరీష్. పోకల సాయి సుబ్రహ్మణ్యం, విర్నాల నరేష్, బేతం రాము, రెడ్డి సీతయ్య. నారం శివ, బత్తుల తిరుమలేష్, ఉప్పల చిన్ని తదితరులు ఉన్నారు.

## గుట్టను గుళ్ళచేసిన - కాళిక దేవి విగ్రహం దెబ్బతిన్న పెత్తందారులను సాహించేదిలేదు

### -గ్రామస్థుల , కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి డిమాండ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 03 : కారేపల్లి మండలం గుట్టకిందగుంపు గ్రామ పంచాయతీ పరిధిలోని గంగాదేవి గుట్టను గిడ్డంగి పేరుతో అక్రమ మట్టి తోలకం చేస్తున బడా కాంట్రాక్టర్లు లక్షల రూపాయలు సంపాదిస్తూ.. .గుట్టను ద్వసం చేసి , పర్యావరణాన్ని దెబ్బతిస్తున్నాడని శుక్రవారం రోజు సంబంధిత అధికారులను గ్రామస్థులు నిలదీశారు . అంతేకాకుండా స్వయంభుగా వెలసిన కాళికాదేవి విగ్రహానికి సపోర్ట్ లేకుండా మట్టి తీయడం తో విగ్రహం క్రింద పడే అవకాశం ఉందాని గ్రామస్తులు అగ్రహించినారు . పచ్చటి గుట్టను త్రవ్వి నాశనం చేస్తున్న గుత్తేదారి పై అధికారులు చర్య తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేసినారు .గిరిజనులు ఆదివాసుల ఆరాధ్యదైవం అయిన కాళిక మాత విగ్రహానికి సపోర్ట్ లేకుండా గుట్టను త్రవ్వడం ఆదివాసులు గిరిజనుల మనోభావాలు దెబ్బతీయడమే అనీ వ్యాఖ్యానించినారు . అధికారులు కూడా పునరాలోచన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ఇప్పటికే లక్షల రూపాయలు అక్రమ మట్టి త్రవ్వి అమ్ముకున్న కాంట్రాక్టర్ వద్ద రికవరి చేసి పంచాయతీ అకౌంట్ లో జమ చేయించాలని అధికారులను గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అసలు ఎటువంటి అనుమతులు లేని గిడ్డంగి నీ ఎలా కడతారని అధికారులను గ్రామస్థులు అడిగే ప్రశ్నకు అధికారుల వద్ద సమాధానం లేదు .దీని పై మండల ప్రజలు సర్పంచ్ లు స్పందించాలని కోరుతున్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు , సర్పంచ్ రాఘవులు , లక్ష్మీ నర్సు , కాంగ్రెస్ నాయకులు తోగర శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

## కుప్రియల్ గ్రామంలో మా తడి పోచమ్మ జాతర ఘనంగా నిర్వహించా రు

లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 3 కామారెడ్డి జిల్లా కేంద్రంలో సదాశివ నగర్ మండ లం లో కుప్రియాల్ శుక్రవారం రోజున మ తాడి పోచమ్మ జాతర గ్రామస్తులు ఘనంగా నిర్వహించినట్లు సంఘాల సభ్యులు తెలిపారు అమ్మవారికి కుకుమార్చనలు నూతన వస్త్రాలు ధరించి పూజ నిర్వహించారు అనంతరం అమ్మవారి చెట్టు ట్రాక్టర్ల ప్రదర్శనలు నిర్వహించారు అందులో భాగంగా గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

# గ్రామ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే బిఆర్ఎస్ పార్టీ

### గ్రామ స్వరాజ్యం, గ్రామ వ్యవస్థ బలోపేతానికి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ

### బిఆర్ఎస్ నాయకులు అవగాహన రహితంగా మాట్లాడడం వారి అవివేకం




వనపర్తి రూరల్ (లోకల్ గైడ్) మార్చి 03గ్రామపంచాయతీకి 20లక్షల నిధులు కేటాయిస్తామని సాక్షాత్తు మీ ముఖ్యమంత్రి ప్రకటించి క్షేత్రస్థాయిలో బిల్లులు రాక సర్పంచులు భార్య పుస్తెలు అమ్ముకున్న దాఖలాలు మనం పత్రికల్లో చూసాం గ్రామపంచాయతీలను ఏదో ఉద్ధరించామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది దశాబ్ద కాలంగా దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీనీ విమర్శించడం అందత్వంరైతులను రాజుగా చేసింది దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డిబిఆర్ఎస్ పార్టీ హయాంలో యువతను క్రీడలకు, విద్యార్థులను చదువుకు దూరం నీచమైన ఘనత బిఆర్ఎస్ పార్టీదేకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామపంచాయతీకి నిధులు ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు ప్రజాస్వామ్యంలో ప్రజలకు సంక్షేమంలో కానీ, అభివృద్ధిలో కానీ, ప్రజాస్వామ్యబద్ధంగా అర్హులైన వారందరికీ రావలసిన అంశాలపై ప్రతిపక్షాలు ఉండాలి గానీ, మంచి చేసే పనులకు పక్కన పెట్టి చెడును వెతికి సామాజిక మాధ్యమాలలో చెడు సంకేతలను ఇస్తూ ప్రజలకు మభ్యపెట్టి ధోరణి అవలంబిస్తుండడం వల్లే ప్రతి ఎన్నికల్లో ఓటమిని చొరగుంటూ పాతాళంలోకి వెళ్తుందని తీవ్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, గంధం శరవంద, జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్ సాగర్, జిల్లా కార్యదర్శి బి కృష్ణ లు మండిపడ్డారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... దేశంలోనే ఘనమైన చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదని ఘాటుగా సూచించారు. బ్రిటిష్ కాలంలో పోరాడి గెలిచి నిలబడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. స్వాతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. గ్రామ వ్యవస్థను చిన్నాభిన్నం చేసి , పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు. గ్రామపంచాయతీలకు రావలసిన నిధులను పక్కదారి పట్టించి, సర్పంచులను అప్పుల ఊబిలోకి తోసి సర్పంచ్ ల భార్యల పుస్తెలతాడు అమ్మే దీన్ని స్థితికి తీసుకొచ్చిన ఘనత మీది కాదా అన్నారు. గ్రామాలల్లో వైకుంఠధామాల్లో ఒక్కరినైనా ఖననం చేసిన దాఖలాలు గాని ఉన్నాయా అని ప్రశ్నించారు. పల్లె ప్రకృతి వనాల పేరుతో ఎస్సీ ,ఎస్టీ ,బీసీల భూములను లాక్కొని ధరణిలో ఎక్కించిన ఘనత మీది కాదన్నారు. మీగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పగిస్తే.. ప్రజలకు మేలు చేస్తామని, కెసిఆర్ కుటుంబ సభ్యులు విలాసవంతమైన జీవితం గడిపేందుకు రాష్ట్రన్నీ రూ. 8 లక్షల కోట్లను అప్పుచేసి ఆర్థిక వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తం చేసి తెలంగాణ సమాజంపై తీవ్రమైన ఆర్థిక సంక్షోభాలోకి నెట్టేసింది బిఆర్ఎస్ పార్టీ కాదా అన్నారు. బీసీ హాస్టల్, ఎస్సీ హాస్టల్, మైనార్టీ హాస్టల్ ఇలా అన్ని కులాలకు వేరువేరుగా ఉండే వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, సాంకేతిక విద్య ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ , స్పోర్ట్స్ స్కూల్స్, కేంద్రీయ విద్యాలయలు వనపర్తి జిల్లా కేంద్రంలో నెలకొల్పుతుంటే ప్రతిపక్ష నాయకులు సంతోషించాల్సింది పోయి.. బురదజల్లే మాట్లాలు మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది అనడానికి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడం కోసం మొదటి సంతకం చేసింది బిఆర్ఎస్ నాయకులు మర్చిపోయారని ఎద్దేవా చేశారు. దళిత బంధు, బీసీ బందు, మత్స్యకారులకు చేపల పంపిణీ, యాదవులకు గొర్రెల స్కీము వంటివి పథకాలన్నీ ప్రవేశపెడతామని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల కన్నా... అంతకుమించిన సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందని, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేక సామాజిక మాధ్యమాలలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకంలో తమ వంతు బాధ్యత వహించి నడుచుకోవాలని హితువు పలికారు. చేసింది గోరంతా, చెప్పుకునేది కొండంత అన్న చందంగా ఉంది బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న వైఖరి అంటూ మండిపడ్డారు.

## నగరంలో ఇందిరమ్మ చీరల పంపిణీ మేయర్.



ఖమ్మం :లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ హాజరై అర్హులైన లబ్ధిదారులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాల మహిళలకు మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అర్హురాలికి ఈ పథకం ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు , సరిపుడి సతీష్ ఆలస్యం శేఖర్, బండి వెంకటేశ్వరరావు, మూలగుండ్ల వేణు. బాల మధుసూదన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ డ్యూటీ మీట్ లో రాణించిన పోలీస్ పి .ఆర్. ఓ మోహన కృష్ణ



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్03(లోకల్ గైడ్ న్యూస్): 69వ జాతీయ పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి. ఆర్. ఓ మన్నవ మోహన కృష్ణ రాణించాడు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ నగరంలో మార్చ్ 29 నుండి ప్రారంభమైన జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పి. ఆర్. ఓ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కాభిస్టేబుల్ మోహన కృష్ణ ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ టీం విభాగంలో రాణించడంతో ఈ పోటీల్లో తెలంగాణ పోలీస్ ఫోటో గ్రాఫర్స్ టీం రెండవ స్థానంలో నిలిచి రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ పోటీలకు సంబంధించి శుక్రవారం రోజున నాగ్ పూర్ పోలీస్ శిక్షణ కేంద్రంలో జరిగిన ముగింపు వేడుకల్లో కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి నిత్యానంద రాయ్ చేతుల మీదుగా మోహన కృష్ణ, కోచ్ జయరాజ్, కానిస్టేబుల్ రాజశేఖర్ తో కలసి ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ రన్నరప్ ట్రోఫీని అందుకున్నారు. ఈ సందర్భంగా ఈ పోటీల్లో రాణించిన మోహన కృష్ణ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు ఇతర పోలీస్ సిబ్బంది అభినందించారు.

## సంకా ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన నేతలు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా, రాకేష్ రెడ్డి



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ నాయకులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్ మాతృమూర్తి సంకా వరలక్ష్మి ఇటీవల మరణించడం పట్ల బీఆర్ఎస్ ముఖ్య నేతలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎకనామిస్ట్ ఏనుగుల రాకేష్ రెడ్డి విచ్చేసి వరలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెచ్చా నాగేశ్వరరావు గారు చేసిన అభివృద్ధి పనులే తప్ప, నేడు కొత్తగా తట్టెడు మట్టి పోసిన దాఖలాలు కూడా లేవని విమర్శించారు. గత ప్రభుత్వం ఎంతో కష్టపడి ఆర్టీఓ కార్యాలయాన్ని అశ్వారావుపేటకు తీసుకువస్తే, నేడు అది మూతపడినా పట్టించుకునే నాథుడు లేడని మండిపడ్డారు. 100 రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆ మాట ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. గ్రామ సభలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాకుండా, కాంగ్రెస్ డప్పు కొట్టుకోవడానికే పరిమితమయ్యాయని, కొంతమంది అధికారులు కూడా పాలక పక్షానికి వత్తాసు పలకడం దురదృష్టకరమని అన్నారు. 2028లో కారు వంద స్పీడుతో దూసుకువస్తుందని, ఆ వేగానికి హస్తం పార్టీ కొట్టుకుపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కాసాని నాగ శేష పద్మ చంద్ర మోహన్ ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లి నేతలు ముచ్చటించారు. అలాగే, బీఆర్ఎస్ నాయకులు జజ్జువరపు శ్రీరామ్ మూర్తి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. రాకేష్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు.




నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 ( లోకల్ గైడ్) శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆర్డీవో రత్న కళ్యాణి పాల్గొన్నారు. ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి అధికారులు, పలువురు కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధికారులు నాయకులు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, జిల్లా కురుమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక రీల్ చూసి ఒక గ్రామం మారిపోయింది.

నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 3 (లోకల్ గైడ్): నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం గుండంపల్లి గ్రామపంచాయతీ వినూత్నంగా “స్టీల్ బ్యాంక్” ఏర్పాటు చేసి, 500 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందుబాటులో ఉంచింది. గ్రామంలో జరిగే వివాహాలు, విందు కార్యక్రమాలకు అవసరమైన వారు వీటిని తీసుకెళ్లి ఉపయోగించిడ తిరిగి శుభ్రం చేసి ఇస్తున్నారు. దీంతో ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగం గణనీయంగా తగ్గింది. ఇటీవల వైరల్ అయిన వీడియోల్లో పేపర్ ప్లేట్లపై ఉన్న పాలిథిన్ పొర గురించి వైద్యులు హెచ్చరిస్తున్నారు. వేడి ఆహారం వల్ల ప్లాస్టిక్ కరిగి ఆరోగ్యానికి హానికరం అవుతుందనిడ పర్యావరణానికి కూడా నష్టం కలుగుతుందని చెప్పారు. గుండంపల్లి తీసుకున్న ఈ చిన్న నిర్ణయం పెద్ద మార్పుకు నాంది పలికింది. ఒక గ్రామంలో 500 స్టీల్ ప్లేట్లు 20 కార్యక్రమాల్లో వాడితేడ 10,000 ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగం తగ్గినట్టే. అదే ప్రతి గ్రామం చేస్తేడ పర్యావరణానికి ఎంత మేలు జరుగుతుందో ఊహించండి. నిర్మల్ జిల్లా పంచాయతీ కార్యాలయాల్లో కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించిడ స్టీల్ వస్తువులనే ఉపయోగిస్తున్నారు. మోదుగ ఆకులతో తయారయ్యే విస్తరాకులు కూడా మంచి ప్రత్యామ్నాయంగా మారుతున్నాయి. చిన్న అలవాటు మార్చి చూద్దాం.

## ఘనంగా త్రివేణి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



లోకల్ గైడ్ : ఖమ్మం:ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రైమరీ విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు పాఠశాల యాజమాన్యం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించినట్లు త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. అలాగే గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈరోజు త్రివేణి పాఠశాలలో జరిగిన 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ప్రొఫెసర్ ఎస్ ఆర్ ఎండ్ బి జి ఎన్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఫిజిక్స్ డాక్టర్ ఎస్ రాంబాబు హాజరయ్యారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ చిన్నపిల్లల మనసు ఎంతో సున్నితమైందని ఆ మనసును కష్టపెట్టకుండా మానసిక ఒత్తిడికి దూరంగా ఆడుతూ పాడుతూ నేర్చుకునే లాగా ఒత్తిడి లేని విద్యను అందించాలని సూచించారు, అంతేకాకుండా తల్లిదండ్రులు తమ విలువైన నాణ్యమైన సమయాన్ని పిల్లల కోసం కేటాయించాలని మానవ సంబంధాలు నైతిక విలువలు చిన్నప్పటి నుంచే బోధించాలని ఈ బాధ్యత ఉపాధ్యాయుల పైన తల్లిదండ్రుల పైన ఎంతో ఉందని సూచిస్తూ, పిల్లలు సైంటిఫిక్ అప్రోచ్ పెంపొందించుకోవాలని తెలియజేశారు. పిల్లల ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని వారి ప్రాముఖ్యతని వివరించారు. కేజీ విద్యను పూర్తి చేయడానికి సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియూ విద్యార్థినీ విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బావోజి జాతర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు





మద్దూర్ లోకల్ గైడ్:కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ గురు లోకామసంద్ మహారాజ్ (బావోజి జాతర) బ్రహ్మోత్సవంలో మాజీ మంత్రులు హరీష్ రావు గారు శ్రీనివాస్ గౌడ్ గారు లక్ష్మారెడ్డి గారు మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్ గారు చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారు పట్నం నరేందర్ రెడ్డి గారు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గారు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమం చేయడం జరిగింది. మద్దూర్ రిపోటర్ సురేష్ గౌడ్

## జిల్లాలో జనగణన పనులు పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం : లోకల్ గైడ్ :జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన పేర్కొన్నారు. జాతీయ జనగణన కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 1 నుంచి 3 వరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్‌కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. ఈ శిక్షణ కలెక్టర్ అధ్యక్షతన జరుగగా, ఫీల్డ్ స్థాయిలో పనిచేసే సిబ్బందికి అవసరమైన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్‌గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని, 34 మంది ఫీల్డ్ ట్రైనీస్‌కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగంపై విపులంగా శిక్షణ అందించారు. శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండాలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్‌ను అవుట్ ఫీల్డ్‌కు తీసుకెళ్లి ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ సమక్షంలో నిర్వహించారు. ఈ డెమో ద్వారా ట్రైనీస్‌కు ప్రత్యక్ష అనుభవం లభించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికారులు, సీపీవో సంజీవరావు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమం కొనసాగింది.

## గుడ్ ఫ్రైడే సిలువపై ప్రాణం త్యాగం చేసిన పవిత్రమైన రోజు ఎన్కతల ఏప్రతా ప్రార్థన మందిరం బ్రదర్, రాజు విజయ




లోకల్ గైడ్, మోమిన్ పేట్, వికారాబాద్ జిల్లా :మోమిన్పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో ఎప్రతా ప్రార్థన మందిరంలోని గుడ్ ఫ్రైడే క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు మానవాళి రక్షణ కోసం క్రీస్తు చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ 40 రోజులుగా క్రైస్తవ సోదరులు నిర్వహించిన ఉపవాస దీక్షలో గురువారంతో ముగిశాయి ఈ క్రమంలో శుక్రవారం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు కొనసాగాయి క్రీస్తు మరణం ని గుర్తు చేసుకుంటూ చర్చి గంటలు మోగించారు ఈ సందర్భంగా ఎప్రత ప్రార్థన మందిరం పాస్టర్ రాజు మాట్లాడుతూ మానవాళి కోసం యేసు ప్రభు చేసిన కృషి త్యాగాలను వివరించారు క్రీస్తు సిలువలో 7 పలికిన మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తామని తెలిపారు.సిలువ అర్థమేమి చేపిస్తుందంటే ఏసుప్రభు సిలువలో ప్రాణం పెట్టుట ద్వారా మనిషికి క్షమాపణ జరిగింది , ఎ ఫేసి 1:7 సిలువలో ప్రాణం పెట్టుడు ద్వారా మనిషికి దేవునితో సమాధానం ఏర్పడ0ది ఎఫెసి2:16 సిలువలో ప్రాణం పెట్టడం ద్వారా శాపగ్రస్తుడైన మనిషి ఆశీర్వాదని సంపాదించుకున్నాడు గలతి3:14 ఏసుప్రభు శిలలు ప్రాణం పెట్టడం ద్వారా మనిషికి స్వస్థత కలిగింది అ. పో 4:10 సిలువలో ప్రాణం పెట్టడం ద్వారా సులువుగా చిక్కుల పెట్టే పాపం నుండి విడిపించబడుతున్నాం హెబ్రి 12:2 సిలువలో ప్రాణం పెట్టుట ద్వారా పందెంలో ఓపికతో పరిగెత్తే వారిగా చేసినాడు హెబ్రి 12:2ఏసుప్రభు సిలువలోప్రాణం పెట్టడం ద్వారా పరలోకానికి మార్గం ఏర్పాటు చేశాడు యోహాను 14:6మనిషి జీవితంలో ఏడు ఆశీర్వాదాలు కలిగి ఉంటే ఎంతో గొప్ప ఆశీర్వాదం ఉన్నాయ్అంటారా.లేకపోతే ఈ రోజైనా సిలువ దగ్గరికి రావాలని ప్రభువు ఆశపడుతున్నాడు ఏసుప్రభు సిలు వలో ప్రాణం పెటినడని బాధపడడం కాదు సిలువ దగ్గరికి నీవువస్తున్నవనేదె ప్రశ్న ఈ మాటను నీ కొరకే తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడించిన వాడే నాకు పాత్రుడు కాదు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘ సభ్యులు యువకులు యువతులు తదితరులు పాల్గొన్నారు.

## పాంగిడిగూడలో సైబర్ నేరాలపై అవగాహన...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సిర్పూర్ యు పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగిడిగూడ గ్రామంలో ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల గ్రామస్తులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై సైబర్ నేరాలు,గుడుంబా,గంజాయి,రోడ్డు భద్రత తదితర అంశాల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నంబర్1930కు ఫిర్యాదు చేయాలని,అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.గుడుంబా తయారీ,విక్రయాలు నేరమని,ఇందులో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయి వినియోగం,రవాణా,విక్రయాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు హెల్మెట్ ధరించడం,మద్యం సేవించి వాహనం నడపకూడదని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తి,99రోజుల ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా బోథ్ నియోజకవర్గంలోని పిప్పిరిలో ఈనెల ఏప్రిల్ 6న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్ల పనులను రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు,గడ్డం వివేక్,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి లతో కలిసి శుక్రవారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి బహిరంగ సభకు భారీ సంఖ్యలో ప్రజలందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్,వివిధ శాఖల అధికారులు,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): గ్యాస్ సిలిండర్లను విక్రయాల్లో అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర హెచ్చరించారు. సిలిండర్ల విక్రయాలు అధిక ధరలు వసులు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి ఇతర జిల్లాల అధికారులకు విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు శు క్రవారం రంగారెడ్డి జోన్ అసిస్టెంట్ కంట్రోలర్ పి. రామకృష్ణ ఆధ్వర్యంలో మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో పలుచోట్ల ఎల్పీజీ గోదాములు, డీలర్ల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా ఎల్పీజీ




డీలర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక ధరలకు ఎల్పీజీ సిలిండర్లు విక్రయించరాదని, వినియోగదారులకు సరైన తూకంతోనే సిలిండర్లు అందించాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో లీగల్ మెట్రాలజీ నిబంధనలను ఉల్లంఘించినందుకు మొత్తం మూడు కేసులు నమోదు చేసినట్లు అయన తెలిపారు. మేడ్చల్ జిల్లాలో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి సంజయ్ కృష్ణ తనిఖీలు నిర్వహించగా, రంగారెడ్డి జిల్లాలో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఎం. ప్రవీణ్ కుమార్ తనిఖీలు నిర్వహించారు.రాబోయే రోజుల్లో కూడా ఈ తనిఖీలు కొనసాగనున్నాయని అధికారులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక ధరలకు ఎల్పీజీ సిలిండర్లు అమ్మిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

## పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది

-పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం..

-వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 03 : నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన గడ్డం కృష్ణవేణి వీరబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల , మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేసుకోవడం ఎంతో సంతోషకరం ,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు,పట్టణాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు...ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు రాచ బండి. నాగేశ్వరరావు, ఇస్లావత్ శంకర్ , బోడ రవి,మరియులబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇంట్లో పేకాట 8 మంది అరెస్ట్




వనపర్తి జిల్లా లోకల్ గైడ్ ఏప్రిల్... 03:వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామ శివారులోని డబుల్ బెడ్రూం గృహంలో పేకాట ఆడుతున్న 8 మందిని శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారండ బ్లాక్ నం.31లోని రూమ్ నం.202లో కొందరు వ్యక్తులు పేకాట (అందర్ బహార్) ఆడుతున్నారనే సమాచారంతో ఎస్ఐ హృషీకేష్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం దాడి చేశారు. ఈ సందర్భంగా ఎం.డి. అహ్మద్ (28), శివగవుని నాగరాజు, ఎర్ర రజిని బాబు, గొల్ల రాముడు, దేగ మాణిక్ రెడ్డి, బోకోళ్ల కేశవులు, కోటి రెడ్డి తదితరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.36,030 నగదు, 8 స్మార్ట్ ఫోన్లు, 5 బైకులు, 104 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ హృషీకేష్ వెల్లడించారు.

## దాతల త్యాగాలకు విలువ లేదా?

ప్రజా ప్రయోజనం కోసం దాతలు నిర్మించిన ఆర్‌టిఓ కార్యాలయాన్ని ఎందుకు వాడుకోవడం లేదు?

రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి డిమాండ్

:తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని చిన్న పొలమడ పంచాయతీ, సర్వే నంబర్ 382బి లో దాతల సహకారంతో నిర్మించిన నూతన ఆర్‌టిఓ కార్యాలయం రాజకీయ వివాదాల వల్ల నిరుపయోగంగా మారడంపై రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అధికారుల కోరిక మేరకు,నిబంధనలకు లోబడి అన్ని అనుమతులతో నిర్మించిన ఈ భవనాన్ని ప్రస్తుత ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దాతల త్యాగాలను అవమానిస్తారా?,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"రామకృష్ణాపురం,చిన్న పొలమడ పరిసం

## న్యాయవాదుల విన్నపంపై ఎమ్మెల్యే సానుకూల స్పందన తాడిపత్రి కోర్టుల ప్రారంభానికి ముందడుగు

:తాడిపత్రి నియోజకవర్గానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఒక సీనియర్ సివిల్ జడ్జి కోర్టును,రెండు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను మంజూరు చేయడంపై స్థానిక న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని కలిసిన న్యాయవాదుల బృందం ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.కోర్టుల ఏర్పాటుకు సంబంధించి తాత్కాలిక భవనాలను పరిశీలించాలని హైకోర్టు జడ్జి ఆదేశాల మేరకు,జిల్లా జడ్జి సూచనతో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఇప్పటికే కొన్ని భవనాలను మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులకు సూచించారు.ఈ ప్రక్రియను వేగవంతం చేసి,కోర్టుల ప్రారంభానికి అవసరమైన భవనాలను కేటాయించేలా అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని న్యాయవాదులు ఎమ్మెల్యేను కోరారు.న్యాయవాదుల విన్నపంపై ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.రెండు రోజుల్లో అధికారులతో చర్చించి,కోర్టుల నిర్వహణకు అన్ని విధాలా అనువైన భవనాలను ఖరారు చేస్తామని హామీ ఇచ్చారు.సాధ్యమైనంత త్వరలోనే ఈ నూతన కోర్టులను ప్రారంభించుకుందామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాడిపత్రి బార్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో యువకుడి ఆత్మహత్య మృతిపై బంధువుల అనుమానాలు

:స్థానిక ట్రైలర్స్ కాలనీకి చెందిన దాదా బాషా (26) అనే యువకుడు ఉరిచింతల గాలిమరల సమీపంలో ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. స్టీల్ ఫ్యాక్టరీలో కార్మికుడిగా పనిచేస్తున్న దాదా బాషా మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై లోతైన విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీయాలని మృతుని బంధువులు ఏఎస్పీ రోహిత్ కుమార్ ని కలిసి విన్నవించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజా క్షేమమే ధ్యేయం: వేసవిలో నీటి ఎద్దడి తీరుస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

:పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాల నుంచి విముక్తి.అహర్నిశలు శ్రమిస్తున్న యంత్రాంగంమున్సిపాలిటీ పరిధిలో యుద్ధ ప్రాతిపదికన పరిష్కార చర్యలు,వేసవి తీవ్రత దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదన్న సంకల్పంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలో నీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఉండాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఆయన, క్షేత్రస్థాయిలో పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.ఆగమేఘాలపై పరిష్కార చర్యలుగత మూడు రోజులుగా పట్టణంలోని వివిధ వార్డులలో నెలకొన్న నీటి సమస్యలను గుర్తించి, వాటిని యుద్ధ ప్రాతిపదికన (వార్ ఫూటింగ్) పరిష్కరిస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఎక్కడైనా పైపులైన్ లీకేజీలు ఉన్నా లేదా సరఫరాలో అంతరాయం కలిగినా తక్షణమే స్పందిస్తున్నారు.ప్రత్యేక చొరవ: కేవలం ఆదేశాలకే పరిమితం కాకుండా, సమస్య తీవ్రత ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నిరంతర పర్యవేక్షణ: గత మూడు రోజులుగా పట్టణంలో నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం కోసం యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తోంది.ప్రజల్లో హర్షం,ఎండకాలంలో గొంతు ఎండకుండా, సమయానికి తాగునీరు అందుతుండటంతో మున్సిపల్ ప్రజలు ఎమ్మెల్యే సురేంద్ర బాబు గారిపై ప్రశంసలు కురిపిస్తున్నారు."ప్రజలకు కనీస అవసరమైన తాగునీటి విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదు. ప్రతి గడపకూ సురక్షితమైన నీరు అందేలా చూడటమే మా లక్ష్యం." అమిలినేని సురేంద్ర బాబు (ఎమ్మెల్యే)అభివృద్ధి పనులతో పాటు ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో అమిలినేని సురేంద్ర బాబు చూపుతున్న ఈ ప్రత్యేక శ్రద్ధ ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తోంది. వేసవి గండం గడిచే వరకు ఇదే తరహాలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆయన సంకల్పించారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న దేవినేని ధర్మతేజ

:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం పాపంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు చనమల్ల ఆహ్వానం మేరకు ఆయన నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ ముఖ్య అతిథిగా హాజరై, గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తూ, కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డైరెక్టర్ లోకేష్, బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామస్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వేడుకను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.

## ఏ ఒక్కరు తాగునీటికి ఇబ్బంది పడకూడదు.ఎమ్మెల్యే అమిలినేని

:కళ్యాణదుర్గంలో సమ్మర్ యాక్షన్ టీమ్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే అమిలినేనిఎక్కడ నీటి సమస్య ఉంటే అక్కడ యాక్షన్ టీమ్ సిద్ధంగా ఉండి సమస్యను పరిష్కరిస్తుందిప్రస్తుతం వేసవి కాలం కావడంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రజలు తాగునీటికి ఇబ్బంది రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మున్సిపాలిటీలోని నీటి సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆదేశాలతో ప్రస్తుతం పట్టణంలో గత మూడు రోజులుగా పట్టణంలోని నీటి సమస్యలను ప్రత్యేక చొరవ తీసుకొని ఆగమేఘాలపై సమస్యలను పరిస్కరిస్తున్నారు స్థానిక ఇందిరమ్మ కాలనీలోని కనకదాసు కళ్యాణమండపం పరిసర ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా బోరు వేయించి ప్రత్యేక వాటర్ ట్యాంకు మోటారు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమ్మర్ యాక్షన్ టీమును తయారు చేసి నీటి సమస్య లేకుండా చేస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఆధ్యాత్మిక చైతన్యానికి శ్రీకారశీ పోరాం గ్రామంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన

)పూసపాటిరేగ మండలం పోరాం గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడంలో ఆలయాల నిర్మాణం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల ఐక్యత, సామరస్యానికి ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. పోరాం గ్రామ ప్రజల సహకారంతో ఆలయం త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏప్రిల్ మాసం మొదటి శుక్రవారం కావడంతో ఇంద్రకీలాద్రిపై పెరిగిన భక్తులు

)ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ - ముందస్తు చర్యలతో విజయవంతమైన క్రమబద్ధీకరణ విజయవాడ ఏప్రిల్ మాసం మొదటి శుక్రవారం కావడంతో ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ పెరిగింది. వేసవి సెలవులు కూడా ప్రారంభం కావడంతో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దర్శన వేళల్లో మార్పు భక్తుల రద్దీ దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాలయ దర్శనాలను నిలిపివేసి, కేవలం లఘు దర్శనాలకు మాత్రమే అనుమతించారు. రద్దీ తగ్గిన అనంతరం మధ్యాహ్నం 2:15 గంటల నుండి తిరిగి అంతరాలయ దర్శనాలను పునరుద్ధరించారు.టికెట్ల విక్రయం నిలిపివేత రద్దీని నియంత్రించే క్రమంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అన్ని రకాల దర్శన టికెట్ల విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసి, సామాన్య భక్తులకు ప్రాధాన్యత కల్పించారు.ఈఓ పర్యవేక్షణ: ఆలయ ఈఓ సీనానాయక్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. వాకీటకీ ద్వారా ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు ఇస్తూ, క్యూ లైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సమర్థవంతంగా సమన్వయం చేశారు.సిబ్బంది కృషి ఆలయ సిబ్బంది మరియు భద్రతా సిబ్బంది అంకితభావంతో పనిచేసి రద్దీని క్రమబద్ధీకరించారు. అల్పాహారం మరియు తాగునీరు ఎండ తీవ్రత దృష్ట్యా క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు ఆలయ యంత్రాంగం ఉచితంగా బిస్కెట్లు, మంచినీరు పంపిణీ చేసింది.ముందస్తు ప్రణాళిక రానున్న వేసవి రోజులలో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, భక్తుల దాహార్తిని తీర్చడానికి త్వరలోనే మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భోగాపురం మండలం రామచంద్రపేటలో కొత్తమ్మ తల్లి ఆలయం ప్రారంభం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

భోగాపురం మండలం రామచంద్రపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కొత్తమ్మ తల్లి ఆలయాన్ని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఘనంగా ప్రారంభించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధ్యాత్మికత మన సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. రామచంద్రపేట గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన ఆలయ నిర్మాణం నెరవేరడం పట్ల ఆమె హర్షం వ్యక్తం

## షార్ప్ కిడ్స్ అబాకస్ ఆధ్వర్యములో 20వ వార్షికోత్సవ



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్03(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,షార్ప్ కిడ్స్ అబాకస్ వారి 20వ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం రోజు సామ జగన్మోహన్ ఏబీవీపీ భవన్ లో భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. తక్కలపల్లి బుచ్చిబాబు మాట్లాడుతూ పూర్వకాలం నుండి మానవులు కొత్త ఆవిష్కరణలు చేస్తూ కొత్త



విషయాలు, పరికరాలు కనిపెట్టి సమాజానికి ఎంతో మేలు చేశాయని,ఏదైనా కొత్త విషయాలు కనుగొనాలంటే మెదడు బాగా షార్పుగా ఉండాలి. అందుకు అబాకస్ చాలా ఉపయోగపడుతుంది కాబట్టి తల్లిదండ్రులు అబాకస్ నేర్పించి చాలా మంచి పని చేస్తున్నారు అని అన్నారు. శాంతి గురురాజ్ ఎంతో కష్టపడి 15 బ్రాంచ్లు నడుపుచున్నారనీ, వారిని సందర్భంగా అభినందించారు. హన్మకొండ ఏసీపి నరసింహారావు మాట్లాడుతూ చదువుతోపాటు పిల్లలకు ఆక్టివిటి తప్పక ఉండాలనీ, తల్లిదండ్రులు పిల్లల యొక్క కదలికలు కనిపెట్టి వారిని మంచి మార్గములో నడిపించాలనీ, సైబర్ నేరాలకు దూరంగా ఉంచాలి అని అన్నారు.ప్రస్తుతం అష్టావదానం, శతావదానం సహస్రావదానం చేసేవారు లేరు. అంటే మెదడుకు పని కల్పించేవారు తక్కువగా ఉన్నారు అందువల్ల అబాకస్ నేర్పించి పిల్లకు మంచి జ్ఞాపక శక్తి పెంపొందించుకోవలన్నారు.ఈ కార్యక్రమములో 29 మంది విద్యార్థులకు స్నాతకోత్సవము నిర్వహించడం జరిగింది.100 మంది విద్యార్థులు వారు నేర్చుకొన్న అబాకస్ లో తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమములో ఎస్సార్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ అకాడమీ డీన్ లక్ష్మీ ప్రసన్న, వరంగల్ ఎన్ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ పెరుగు శ్యామ్, ఉపాధ్యాయులు నళిని, ప్రణిత,తేజశ్విని, రాధిక, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి

బూర్గులలో ఇందిరమ్మ ఇల్లుకు శంకుస్థాపన



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బూర్గుల గ్రామానికి చెందిన పూలే జ్యోతి అరుణ్ కుమార్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కమ్మరి నర్సింలు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పరశురాం పుల్లని జగన్ పుల్లని జంగయ్య మరియు పెద్దింటి రాము, సాయి కృష్ణ పుల్లని యాదయ్య పుల్లని అరుణ్ శ్రీకాంత్ బైండ్ల గిరి పోలే జంగయ్య పుల్లని లక్ష్మయ్య చెన్నయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత కార్మిక బిడ్డలకు ఘోర అవమానం....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా మందమర్రి డివిజన్ కెకె ఓసి లో సింగరేణి కార్మికులు శుక్రవారం మధ్యాహ్నం భోజనం చేయడానికి వెయిటింగ్ రూంకు వెళ్ళారు.అదే సమయానికి అక్కడికి చేరుకున్న ఎస్ఓ,వెల్ఫేర్ ఆఫీసర్ మేనేజర్ లు మీరు ఇక్కడ భోజనం చేయడానికి వీలు లేదని,మీరు ఏ చెట్ల కిందనో,పుట్టల కిందనో భోజనం చేయండి అని అవమానకరంగా మాట్లాడారని కార్మికులు ఆరోపించారు.తమ పట్ల అసభ్యకరంగా మాట్లాడిన అధికారులపై మందమర్రి జిఎం స్పందించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.దళిత బిడ్డ చెరాలు,బెల్లంపల్లి16వ వార్డు కౌన్సిలర్ మత్తమారి రాయమల్లు టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ యుగంధర్ లు ఘోర అవమానం పడ్డారని,కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరించేఇలాంటి అధికారులపై తగిన చర్యలు తీసుకోకపోతే తెలంగాణ మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని కాసర్ల యాదగిరి హెచ్చరించారు.

## విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో గిరిజనులకు విస్తృత సహాయం ప్రాజెక్ట్ అధికారి రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ :ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలకు చేరవేసి వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఐటీడీఏ పరిధిలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో గ్రూప్-1 శిక్షణ డిప్యూటీ కలెక్టర్ల బృందంతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గిరిజన అభివృద్ధి సంస్థ మినీ కలెక్టరేట్లా పనిచేస్తూ విద్య, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలు, జీపీఎస్ పాఠశాలల్లో సుమారు 35 వేల మంది గిరిజన విద్యార్థులు చదువుకుంటూ అన్ని సౌకర్యాలు పొందుతున్నారని చెప్పారు.గిరిజన విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు అమలు చేయడం వల్ల వారు ఉన్నత విద్య, పోటీ పరీక్షల్లో ముందుకు వస్తున్నారని, పదో తరగతిలో 95 శాతం ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు. క్రీడా పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తున్నారని తెలిపారు. వైద్య రంగంలో మారుమూల ప్రాంతాల్లో కూడా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పీహెచ్సీలలో వైద్యులు అందుబాటులో ఉండేలా చూస్తున్నామని పేర్కొన్నారు. పోడు రైతులకు పట్టాలు అందించడం, గ్రామాల్లో రోడ్లు, పాఠశాల భవనాలు నిర్మించడం వంటి పనులు కొనసాగుతున్నాయని వివరించారు.అలాగే నిరుద్యోగ గిరిజన యువతకు వైటీసీ ద్వారా శిక్షణలు ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, ట్రైకార్, ఎంఎస్ఎంఈ పథకాల ద్వారా వాహనాలు, చిన్న పరిశ్రమలకు సబ్సిడీలు అందిస్తున్నామని తెలిపారు. గిరిజన మహిళలు తయారు చేసే ఆర్గానిక్ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గిరిజన సంస్కృతి పరిరక్షణకు ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షిస్తున్నామని, ఈ మ్యూజియానికి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో ప్రశంసలు లభించాయని చెప్పారు. తరువాత గ్రూప్-1 శిక్షణార్థులు భద్రాచలం ఏరియా ఆసుపత్రి, గ్రంథాలయాన్ని సందర్శించి సేవలపై వివరాలు తెలుసుకొని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి సహాయకులకు వినతి పత్రం అందజేసిన ఎండి అమీర్ పాషా

ఆర్ యు పి టి ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసిన అదనపు ప్రధాన కార్యదర్శి



( లోకల్ గైడ్ షాద్ నగర్)రికగ్నైజేడ్ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఎండి అమీర్ పాషా దేశ రాజధాని లోని న్యూఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కార్యాలయంలో మంత్రి సహాయకులకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది టెట్ అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సహాయకులకు ఎండి అమీర్ పాషా కోరడం జరిగింది.

# వనపర్తిలో ప్రైవేట్ వైద్యం దోపిడి ఆర్ఎంపీ డాక్టర్లు తెలిసి తెలవని వైద్యం

ఆర్ఎంపీ డాక్టర్లు విచ్చలవిడిగా చిన్నపిల్లలకు వైద్యం

పేద ప్రజలకు అందని ప్రభుత్వ వైద్యం

సిటీ స్కాన్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ లో దోపిడి

రేడియాలజిస్ట్ లేకున్నా స్కానింగ్

రక్త పరీక్షల డయాగ్నస్టిక్ సెంటర్లలో అధిక వసూళ్లు

రక్త పరీక్షల్లో తేడాలు అవగాహన లేని టెక్నీషియన్లు





వనపర్తి జిల్లా (లోకల్ గైడ్) ఏప్రిల్ ...03వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రైవేట్ వైద్య సంస్థలు అధిక బిల్లులు వసూలు చేస్తూ, అనవసర టెస్టులు, చికిత్సలు రాస్తూ దోపిడి చేస్తున్నాయనే ఫిర్యాదులు ఉన్నాయి.ప్రైవేట్ హాస్పిటల్స్లో అబార్షన్లు, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధంగా జరుగుతున్నాయి; ఆర్ఎంపీలు మీడియేటర్లుగా ముఖ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆర్ఎంపీ డాక్టర్లు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు కమిషన్ల కోసం రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు.అనవసర ల్యాబ్ టెస్టులు, బిల్లులు ఎక్కువ వేయడం. ప్రైవేట్ హాస్పిటల్ లో విచ్చలవిడిగా ప్రైవేట్ హాస్పిటల్స్ కోకొల్లలుగా నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు అంతరాయం కలిగిస్తూ పార్కింగ్ స్థలం లేకుండా ప్రైవేటు ఆసుపత్రులు కార్పొరేట్ స్థాయి వైద్యం పేరుతోన దోపిడీ చేస్తున్న కూడా సంబంధిత జిల్లా వైద్యశాఖ అధికారులు జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. వనపర్తి పట్టణం తో పాటు జిల్లాలోని పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూర్, తదితర ప్రాంతాలలో ప్రైవేట్ ఆస్పత్రులలో ప్రజలను ముక్కు పిండి దోపిడీ చేస్తున్నారని,ముఖ్యంగా వనపర్తి జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా అనేక ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయని మరి కొంతమంది ప్రైవేట్ వైద్యులు ఆర్ఎంపీ డాక్టర్లు తెలిసి తెలవని వైద్యం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఆర్ఎంపీ (రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్లు ) డాక్టర్లు తమకు తెలిసిన-తెలియని వైద్యం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స (ఫస్ట్ ఎయిడ్) చేయాలి, కానీ వారు స్వయంగా ప్రిస్క్రిప్షన్లు రాస్తూ, యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు ఇస్తున్నారు.ఇది వ్యాధి నిరోధక శక్తిని తగ్గించి, చిన్న వయసులో షుగర్, బీపీ, కిడ్నీ సమస్యలకు దారితీస్తోంది.హైకోర్టు తీర్పు ప్రకారం ఆర్ఎంపీలు ఎంబీబీఎస్ డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ మేరకు మందులు, ఇంజెక్షన్లు మాత్రమే ఇవ్వాలి, సొంతంగా వైద్యం చేయకూడదు. ఆపరేషన్లు, అబార్షన్లు కూడా చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రభుత్వ చర్యలు ప్రభుత్వ ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడం వల్ల సమస్య పెరుగుతోంది.ప్రజలు క్వాలిఫైడ్ అయినా ఎంబీబీఎస్ డాక్టర్లను సంప్రదించాలని, అవగాహన పెంచుకోవాలలీ. ప్రథమ చికిత్స మాత్రమే అందించవలసిన ఆర్ఎంపీ డాక్టర్లు విచ్చలవిడిగా చిన్నపిల్లల వైద్యంతో పాటు గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, తదితర అన్ని రకాల స్పెషలిస్టు బాధ్యతలను ఆర్ఎంపీ డాక్టర్లు నిర్వహిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ఎంపీ డాక్టర్లు సంబంధిత మెడికల్ షాపులతో కుమ్మక్కై నాణ్యత లేని మందులను బుక్క చిట్టి పై రాస్తున్నారని మెడికల్ షాప్ లో కూడా కొనుగోలు చేస్తున్న మందులకు బిల్లులు ఇవ్వకుండా అనధికారికంగా చిత్తు కాగితాల పై బిల్లులు వేసి దోపిడీ చేస్తున్నారని ప్రజలు అంటున్నారు. అంతేకాక సిటీ స్కానింగ్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎక్సరేలు తీయవలసిన రేడియాలజిస్ట్ డాక్టర్లు ప్రైవేట్ హాస్పిటల్లో లేకపోయినా కొంతమంది తెలిసి తెలవక బహిరంగంగా సిటీ స్కాన్ సెంటర్లు పెట్టుకొని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు పెట్టుకొని వేల రూపాయల డబ్బు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారని ఆరపరస్తున్నాయి. సిటీ స్కానింగ్ రిపోర్టు అల్ట్రా సౌండ్ స్కానింగ్ రిపోర్టులో తేడాలు వస్తున్నాయని రేడియాలజిస్ట్ చేయవలసిన పని అవగాహన లేని కొంతమంది జీవనోపాధి కోసం పొట్ట తిప్పల కోసం ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క సీటీ స్కానింగ్, మరొక పక్క ల్యాబ్ టెక్నీషియన్ లు డయాగ్నస్టిక్స్ సెంటర్లలో చేస్తున్న రక్త పరీక్షలలో తేడాలు వస్తున్న కూడా సంబంధిత వైద్య శాఖ అధికారులు ఎంతకు నిర్లక్ష్యంగా మౌనంగా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం నాణ్యమైన వైద్యం అందించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వసతులు లేకపోవడం బ్రాండెడ్ నాణ్యత గల మందులు అందకపోవడం వల్ల ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల వైపు మొగ్గుచూపుతున్నారని తెలుస్తుంది. ఇదే అదునుగా భావించి ప్రైవేట్ ఆస్పత్రులలో ఇష్టారజంగా దోపిడి కొనసాగుతుందని పలువురు అంటున్నారు. గత కొంతకాలం నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో జరుగుతున్న దోపిడి ఎంతోమంది వైద్యం వికటించి చనిపోయిన కూడా దిక్కు లేకుండా శవాల పైన బేరమాడి అన్యాయం చేస్తున్నారని ఇప్పటివరకు ప్రైవేట్ ఆస్పత్రిలో చనిపోయిన వివరాలను జిల్లా అధికారులు బయటపెట్టాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. ప్రతి ప్రైవేట్ ఆస్పత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఆధారంగా ప్రైవేట్ వైద్యం పైన శాశ్వతంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతేకాక వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ మధ్యకాలంలో పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రుల పేరుతో ప్రధాన రహదారులకు రోడ్లమీద ట్రాఫిక్ సమస్యకు అంతరాయం కలిగిస్తూ ఏర్పాటుచేసిన ఆసుపత్రులను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరి కొంతమంది వనపర్తి లో కొంతమంది మెడికల్ షాప్ యజమానులు కర్నూల్ హైదరాబాద్ నుంచి డాక్టర్లను రప్పించి మెడికల్ షాప్ యజమానులు అధిక ధరలకు మందులు విక్రయిస్తూ అవసరం లేకున్నా కూడా పరీక్షలు చేయిస్తూ ప్రజలను నట్టేట ముంచుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కర్నూల్ హైదరాబాద్ నుంచి వస్తున్న డాక్టర్ల పైన మెడికల్ షాప్ లో పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రతి వారాంతం ఇతర ప్రాంతాలను చూస్తున్న డాక్టర్ల దోపిడిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు....

## సద్గురు సంత్ శ్రీ గురు లోకమసంద్ బావోజి బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి మరియు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి,రాంమోహన్ రెడ్డి,



(లోకల్ గైడ్ షాద్ నగర్)కొడంగల్ నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డి గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ గురు లోకమసంద్ మహారాజ్ బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న జాతరకు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి మరియు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి,రాంమోహన్ రెడ్డి,పూజాకార్యక్రమాల అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నాని పలు అంశాల పై మాట్లాడారు.బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రేషన్ కార్డ్ మంజూరు చేస్తానని మాటిచ్చి ...రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి...బియ్యం ఇప్పించిన ఎమ్మెల్యే



( లోకల్ గైడ్ షాద్ నగర్)రెండు రోజుల క్రితం నందిగామ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రేషన్ కార్డ్ కోసం నందిగామకు చెందిన వృద్ధురాలు లక్ష్మమ్మ ఎమ్మెల్యేను మొరపెట్టుకుంది. అప్పుడు రేషన్ కార్డు ఇప్పిస్తానని ఆమెకు మాట ఇచ్చిన ఎమ్మెల్యే... ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం బాధితురాలు లక్ష్మమ్మకు రేషన్ కార్డు ఇప్పించారు. కేవలం మూడు రోజుల్లో సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులతో మాట్లాడి రేషన్ కార్డు అందజేసి సన్న బియ్యం అందించిన ఎమ్మెల్యేకు లక్ష్మమ్మ ఆనందభాష్పాలతో.. చల్లగా బతుకు బిడ్డ అంటూ ఆశీర్వదించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల



కాలంలో నిరుపేదలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, దోచుకొని దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటిని విడతలవారిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, ఆర్ ఐ శ్రీనివాస్, సర్పంచ్ కొమ్ము కృష్ణ,మార్కెట్ డైరెక్టర్ సి నర్సింలు,ఉప సర్పంచ్, వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, అగ్గి మమత సూరి, శివగళ్ల సురేష్, బొమ్మగల్ల నర్సింలు, టైలర్ కృష్ణ, నాయకులు చంద్రపాల్ రెడ్డి, కావలి కృష్ణ,జిల్లెల్ల బాల్ రెడ్డి, పసుల బుచ్చయ్య, ఎదిరె శ్రీకాంత్ గౌడ్, కుందారం వెంకట్ రెడ్డి, చించేటి కృష్ణ, పిట్టల రాములు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాల సాధనకు అంకితం కావాలి

హుస్నాబాద్ పట్టణంలోదొడ్డి కొమురయ్య విగ్రహాం ఏర్పాటుకు

మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపాలి

కురుమ సంఘం అధ్యక్షుడు సూర ఐలయ్య




హుస్నాబాద్ ఏప్రిల్ 3, లోకల్ గైడ్ : తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాల సాధనకు అంకితం కావాలనికురుమ సంఘం అధ్యక్షుడు సూర ఐలయ్య సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య 99వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కురుమ సంఘంఅధ్యక్షులు సూర ఐలయ్య మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసంపోరాడిన వీరుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్యఅన్నారు. ప్రజలను కట్టు బానిసలుగా మలుస్తున్న ఆ రోజుల్లో, నైజాం రజా కార్లకు వ్యతిరేకంగా పోరాడి దొడ్డి కొమరయ్య అసువులు బాసారని, ఆయన ఆశయాల సాధనకు మనమందరం కృషి చేద్దామన్నారు. అలాగే హుస్నాబాద్ పట్టణంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డి ప్రేమ్ కుమార్, మేకల ఒదయ్య, కోట అశోక్, ఐలయ్య, సదయ్య, మల్లేష్, గడ్డం కొమురయ్య, గుంటి వెంకటస్వామి, రంజిత్, శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు

## డిసిసి నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,కార్మిక శాఖ మంత్రి డాక్టర్ జి వివేక్,టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సి మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇంచార్జి సచిన్ సావాద్,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులతో అతిధులు ప్రమాణ స్వీకారం చేయించి,పార్టీ పట్ల నిబద్ధతతో పని చేయాలని,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని,ప్రజా సమస్యల



పరిష్కారంలో ముందుండాలని సూచించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి డీసీసీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,అదేవిదంగా బెల్లంపల్లి నియోజకవర్గం నుండి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన వారిని పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చింతల వసంత,నిశ్చకోల వంశీకృష్ణ,నీలి హారిక,పోలు ఉమాదేవి,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోజులో డ్రై ఫ్రూట్స్ ను అసలు ఏ సమయంలో తినాలి..? ఎప్పుడు వీటిని తింటే మనకు ఎక్కువ మేలు జరుగుతుంది..?



మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచడం కోసం అనేక రకాల పోషకాహారాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో డ్రై ఫ్రూట్స్ కూడా ఒకటి. కిస్మిస్‌లు, అంజీర్, ఆలుబుఖర వంటివి డ్రై ఫ్రూట్స్ జాబితాకు చెందుతాయి. అంజీర్, ఆలుబుఖరతోపాటు యాప్రికాట్స్ కూడా మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో అందుబాటులో ఉన్నాయి. ఇవే కాకుండా ఇంకా అనేక డ్రై ఫ్రూట్స్‌ను చాలా మంది తింటుంటారు. డ్రై ఫ్రూట్స్‌ను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. పలు వ్యాధులను నయం చేయడంలోనూ డ్రై ఫ్రూట్స్ మనకు సహాయం చేస్తాయి. అయితే డ్రై ఫ్రూట్స్ ను రోజులో అసలు ఏ సమయంలో తినాలి..? ఎప్పుడు వీటిని తింటే మనకు అధిక శాతం లాభాలు కలుగుతాయి..? అని చాలా మందికి ప్రశ్నలు తలెత్తుతుంటాయి. ఇక ఇందుకు పోషకాహార నిపుణులు సమాధానాలు చెబుతున్నారు.

## ఏ సమయంలో తినాలి..?

డ్రై ఫ్రూట్స్ లలో మన శరీరానికి కావల్సిన పోషకాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు ఎ, బి కాంప్లెక్స్, సితోపాటు పొటాషియం, మెగ్నిషియం, జింక్ వంటి మినరల్స్‌ను మనం డ్రై ఫ్రూట్స్ ద్వారా పొందవచ్చు. ఈ క్రమంలో ఈ పోషకాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. పలు వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తాయి. అయితే డ్రై ఫ్రూట్స్ ను ఉదయం తింటేనే అధిక మొత్తంలో లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం వీటిని బ్రేక్ ఫాస్ట్ తోపాటు కలిపి తీసుకోవాలని సూచిస్తున్నారు. దీని వల్ల అధిక మొత్తంలో పోషకాలు, ఆరోగ్యకర ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు.

## రోజంతా యాక్టివ్‌గా..

రాత్రంతా మన శరీరానికి ఎలాంటి ఆహారం లభించదు. సుమారుగా 10 నుంచి 14 గంటల పాటు శరీరం ఉపవాస దశలో ఉంటుంది. కనుక ఉదయం పూట శరీరానికి పెద్ద ఎత్తున శక్తి అవసరం అవుతుంది. ఈ క్రమంలో డ్రై ఫ్రూట్స్ ను తినడం వల్ల ఆ శక్తిని చాలా వరకు భర్తీ చేయవచ్చు. పైగా ఉదయం నుంచి మనం పనుల్లో యాక్టివ్‌గా ఉంటాం. కొందరు శారీరక శ్రమ కూడా చేస్తుంటారు. కనుక ఉదయం మన శరీరానికి శక్తి అధికంగా అవసరం అవుతుంది. ఇలాంటి సమయంలో డ్రై ఫ్రూట్స్ ను తింటే కావల్సినంత శక్తి లభిస్తుంది. దీంతో రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. కనుక డ్రై ఫ్రూట్స్ ను ఉదయం పూట తింటేనే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

## ఇలా కూడా చేయవచ్చు..

అయితే ఉదయం పూట డ్రై ఫ్రూట్స్ ను తినేంత సమయం లేదని భావిస్తే వాటిని మీరు బాక్స్ లో పెట్టుకుని ఆఫీస్‌కు తీసుకెళ్లి తరువాత తినవచ్చు. ఇక అలా కూడా వీలు కావడం లేదని అనుకుంటే సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో తినాలి. కానీ ఆ సమయంలో మనకు పెద్దగా శక్తి అవసరం ఉండదు. కనుక డ్రై ఫ్రూట్స్ ను మోతాదుకు కాస్త తక్కువగా తినాలి. ఇలా డ్రై ఫ్రూట్స్ ను తింటే మన శరీరంలో శక్తి స్థాయిలు ఎల్లప్పుడూ అధికంగానే ఉంటాయి. దీంతో నీరసం, అలసట అసలు రావు. ఉత్సాహంగా ఉండి చురుగ్గా పనిచేస్తారు. డ్రై ఫ్రూట్స్ ను ఇలా తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# కొత్తిమీర ఆకులను నేరుగా తినలేరా..? అయితే జ్యూస్ చేసి రోజూ తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



కొత్తిమీరను చాలా మంది రోజూ వంటల్లో వేస్తుంటారు. అనేక రకాల కూరల్లో కొత్తిమీర ఆకులను వేస్తారు. కానీ తినేటప్పుడు ఈ ఆకులు వస్తే మాత్రం తీసి పక్కన పెడతారు. అయితే అలా పక్కన పెడితే అనేక పోషకాలను కోల్పోవాల్సి వస్తుంది. కొత్తిమీర ఆకులు మనకు ఎంతో మేలు చేస్తాయి. అందువల్ల వాటిని కచ్చితంగా తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. అయితే కొత్తిమీర ఆకులను నేరుగా తినలేని వారు వాటి ఆకులను జ్యూస్‌గా చేసి అయినా తాగవచ్చని సూచిస్తున్నారు. కొత్తిమీర ఆకులను శుభ్రంగా కడిగి వాటిని కట్ చేసి మిక్సీలో వేసి జ్యూస్‌లా పట్టాలి. అనంతరం ఆ జ్యూస్‌ను 30 ఎంఎల్ మోతాదులో ఉదయం పరగడుపునే తాగాలి. ఇలా కూడా కొత్తిమీర ఆకులను తీసుకోవచ్చు. ఈ విధంగా ఈ ఆకుల జ్యూస్‌ను రోజూ సేవిస్తుంటే అనేక లాభాలు కలుగుతాయని, పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

## గుండె ఆరోగ్యానికి..

కొత్తిమీర ఆకుల జ్యూస్‌ను రోజూ తాగుతుంటే ఫ్రీ ర్యాడికల్స్ తొలగిపోతాయి. ఈ ఆకుల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటీన్, క్వర్సెటిన్ వంటి సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. కనుక ఈ ఆకులతో జ్యూస్ తయారు చేసి సేవిస్తే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించుకోవచ్చు. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. రక్త నాళాల వాపులు తగ్గుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ ఆకుల్లో అధికంగా ఉండే విటమిన్ సి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల బీపీని నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

## జీర్ణ వ్యవస్థకు..

కొత్తిమీర ఆకుల జ్యూస్‌ను సేవిస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే క్లాట్స్ కరిగిపోతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఈ రసాన్ని తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ ఆకుల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. కనుక జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల పొట్టలో ఉండే అసౌకర్యం తగ్గుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్ సమస్య తొలగిపోతుంది. ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఆహారం సులభంగా జీర్ణమై జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కొత్తిమీర ఆకుల్లో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్తస్రావం జరగకుండా నిరోధించవచ్చు.

## చర్మ సమస్యలకు..

కొత్తిమీర ఆకుల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఈ ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. కనుక ఈ ఆకుల జ్యూస్‌ను తాగుతుంటే చర్మానికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా చర్మంపై ఉండే వాపులు తగ్గిపోతాయి. అలాగే చర్మంపై ఉండే ఇన్ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. గజ్జి, తామర వంటి చర్మ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇలా కొత్తిమీర ఆకులు మనకు ఎంతో మేలు చేస్తాయి. కనుక ఈ ఆకులను నేరుగా తినలేకపోతే వీటిని జ్యూస్ చేసుకుని అయినా తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

# క్యాల్షియంతో పాటు..

**ఎముక నిర్మాణంలో క్యాల్షియం ఎంత ముఖ్యమో విటమిన్ డి అంతే అవసరం. ఇవి రెండు సరిపోయేంత ఉంటేనే ఎముకలు పటిష్టంగా ఉంటాయి. ఆహారం ద్వారా శరీరంలోకి చేరిన క్యాల్షియం ఎముకకు చేరాలంటే విటమిన్ డి కీలక పాత్ర పోషిస్తుంది. క్యాల్షియాన్ని ఎముకకు చేర్చే క్రమంలో విటమిన్ డి ఒక వాహకంలా పనిచేస్తుంది. విటమిన్ డి**



**తగినంత లేకుంటే ఆహారం, సప్లిమెంట్స్ ద్వారా ఎంత క్యాల్షియం తీసుకున్నా వ్యర్థమవుతుంది. అందుకే క్యాల్షియంతో పాటు విటమిన్ డి కూడా శరీరానికి అందించాలి. నిజానికి మన చర్మంలో విటమిన్ డి క్రియారహిత రూపంలో ఉంటుంది. ఎప్పుడైతే సూర్యరశ్మి తగులుతుందో అప్పుడు డి విటమిన్ యాక్టివ్ అవుతుంది. అందుకే ప్రతి రోజు ఉదయం పూట కనీసం గంట సేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. మారిన జీవనశైలి కారణంగా విటమిన్ డి లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇలాంటి వారు సప్లిమెంట్స్ రూపంలో తీసుకోవచ్చు. వైద్యుల సూచన మేరకు క్యాల్షియం, విటమిన్ డి మందులు వాడొచ్చు.**

# బైపాస్‌కు భయపడొద్దు.. గుండె భద్రతే ముఖ్యం

వయసుతో సంబంధం లేకుండా ఈ మధ్యకాలంలో యుక్త వయసు వారే ఎక్కువగా గుండెపోటుతో మృత్యువాత పడుతున్నారు. చికిత్స తీసుకోని వారి పరిస్థితి అలా ఉంచితే.. స్టెంట్లు వేయించుకుని, బ్లాక్స్‌ను తొలగించుకున్న రోగులు సైతం గుండెపోటు మరణాలకు గురవుతుండటం బాధాకరం. కొంతమంది రోగులు, వారి కుటుంబ సభ్యులు గుండె ఆపరేషన్ అంటేనే భయపడిపోతారు. అలాంటి వారు ఎక్కువగా యాంజియోప్లాస్టీ ద్వారా స్టెంట్ వేయించుకునేందుకే ఇష్టపడతారు. ఈ క్రమంలో కొంతమంది రోగులు ఒకటి కంటే ఎక్కువ సార్లు కూడా స్టెంట్లనే వేయించుకుంటారు. మరి ఈ స్టెంట్లు గుండె ఆరోగ్యాన్ని ఎంతవరకు కాపాడతాయి? ఎలాంటి సందర్భంలో యాంజియోప్లాస్టీ చికిత్స మంచి ఫలితాలను ఇస్తుంది? బైపాస్ సర్జరీ ఏ సందర్భంలో చేయించుకోవాలి? తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

అమెరికన్ మార్గదర్శకాల ప్రకారం.. మూడు ఆర్టరీ సమస్యలు, డయాబెటిస్, లెఫ్ట్‌మెన్ డిసీజ్ ఉన్నవారికి బైపాస్ ఉత్తమం. సీఏబీజీ ద్వారా మంచి ఫలితాలు ఉండటంతోపాటు భవిష్యత్తులో గుండెపోటు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో అవరోధాలు ఏర్పడినప్పుడు గుండెపోటు వస్తుంది. కొన్ని సందర్భాల్లో గుండెపోటు కారణంగా కార్డియాక్ అరెస్ట్ ఏర్పడి రోగి అకస్మాత్తుగా మృత్యువాత పడతాడు. అయితే ఈ రక్తనాళాల్లో ఏర్పడిన అవరోధాలను అంటే బ్లాక్స్‌ను తొలగించేందుకు సాధారణంగా రెండు రకాల చికిత్సా పద్ధతులను అవలంబిస్తారు. ఒకటి యాంజియోప్లాస్టీ, రెండు బైపాస్ సర్జరీ. ఈ రెండు చికిత్సా పద్ధతులు రోగి ఆరోగ్య పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి.

## బ్లాక్స్ అంటే..

మనిషి గుండె యంత్రం లాంటిది. ఒక యంత్రం పనిచేయాలంటే ఇంధనం ఎలా అవసరమో.. గుండె పనిచేయడానికి ఆక్సిజన్, న్యూట్రిషన్స్ అవసరం. గుండెకు కావల్సిన ఆక్సిజన్, న్యూట్రిషన్స్ రక్తం ద్వారా అందుతుంది. సహజంగా ప్రతి హార్ట్ బీట్‌కి గుండెకు రక్తం సరఫరా అవుతుంది. గుండె నిమిషానికి 72 సార్లు కొట్టుకుంటుంది. ఈ క్రమంలో నిమిషానికి 72 సార్లు గుండె నుంచి కరోనరీ ధమనుల ద్వారా గుండె కండరాలకు రక్తం సరఫరా అవుతుంది. అదే సమయంలో గుండె నుంచి శరీరానికి బృహద్ధమని ద్వారా రక్తం సరఫరా అవుతుంది. గుండె కొట్టుకుంటుంటే నిమిషానికి 5 లీటర్ల చొప్పున రక్తం శరీరానికి సరఫరా అవుతుంది. గుండెకు రెండు కరోనరీ ధమనుల ద్వారా రక్తం సరఫరా అవుతుంది. అందులో ఒకటి ఎడమ కరోనరీ ధమని. ఇది పెద్దగా ఉంటుంది. ఈ ధమని మళ్లీ రెండుగా విడిపోతుంది. అందులో ఒకటి గుండె ముందుభాగానికి రక్తాన్ని సరఫరా చేస్తుంది. మరొకటి గుండె ఎడమ భాగానికి రక్తాన్ని అందిస్తుంటుంది. కుడి ధమని మాత్రం గుండె కుడి భాగానికి రక్తాన్ని సరఫరా చేస్తుంది. ఈ రెండు కరోనరీ ధమనుల్లో కొవ్వు పేరుకుపోవడం వల్ల పూడికలు ఏర్పడినప్పుడు రక్త ప్రసరణ తగ్గుతుంది. ఈ విధంగా గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో రక్తప్రసరణ జరగకుండా పూడికలు ఏర్పడటాన్నే బ్లాకేజ్ లేదా బ్లాక్‌లు అంటారు. ఇలా బ్లాక్‌లు ఏర్పడినప్పుడు గుండెకు రక్తసరఫరా సరిగ్గా జరగకపోవడంతో ఆక్సిజన్ సరఫరా మందగిస్తుంది. దీని వల్ల గుండెపోటు వస్తుంది.

## బ్లాకేజ్ లక్షణాలు

ఛాతీ ఎడమ భాగంలో నొప్పి. ఎడమ భుజం లేదా ఎడమ చేయి లాగడం లేదా నొప్పిగా ఉండటం. ఛాతీ మధ్య బాగంలో నొప్పి రావడం. కడుపు పైభాగంలో ఆయాసంగా అనిపించడం. కింది దవడ వద్ద నొప్పి. గొంతులో ఏదో ఇరుక్కున్నట్లు అనిపించడం

## నిర్ధారించే పరీక్షలు

ఈసీజీ ట్రెడ్ మిల్ పరీక్ష లేదా ఎక్సైర్‌సైజ్ ఈసీజీ ద్వారా గుర్తించవచ్చు ఇకో కార్డియోగ్రఫి కరోనరీ యాంజియోగ్రామ్ ద్వారా బ్లాక్‌లను గుర్తించవచ్చు. దీని ద్వారా 100 శాతం నిర్ధారణ జరుగుతుంది.

## యాంజియోప్లాస్టీ అంటే..

కొవ్వు లేదా రక్తం గడ్డ కట్టడం వల్ల మూసుకుపోయిన గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాన్ని (ధమని) తెరవడానికి ఉపయోగించే వైద్య ప్రక్రియనే యాంజియోప్లాస్టీ అంటారు. ఈ పద్ధతిలో ఒక సన్నని గొట్టం (కాథెటర్) ద్వారా రక్తనాళంలోకి చిన్న బెలూన్‌ను పంపించి, దాన్ని ఉబ్బించి రక్త ప్రవాహాన్ని సరిచేస్తారు. అంటే బెలూన్‌ను ఉబ్బించడం వల్ల మూసుకుపోయిన రక్తనాళం తెరుచుకుంటుంది. దీనినే 'ధమని విస్తరణ' లేదా 'రక్తనాళ విస్తరణ' అని కూడా అంటారు. ఈ రక్తనాళం మళ్లీ మూసుకుపోకుండా ఉండేందుకు ఒక స్ప్రింగ్‌లాంటి పరికరాన్ని అమరుస్తారు. దానినే 'స్టెంట్' అంటారు. ఛాతీలో నొప్పి వచ్చిన మొదటి ఆరు గంటల్లో ఈ యాంజియోప్లాస్టి చేయించుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. అయితే అన్ని సందర్భాలలో యాంజియోప్లాస్టీ చేయడం సరికాదు. చాలామంది రోగులు, వారి కుటుంబ సభ్యులు బైపాస్ సూచనలు ఉన్నప్పుడు కూడా స్టెంట్ వేయమని వైద్యులను కోరుతుంటారు. రోగి బంధువులు మెడికల్ పరంగా కాకుండా ఎమోషనల్‌గా నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదు.

## యాంజియోప్లాస్టీ ఎప్పుడంటే..

ఒకే ధమని (రక్తనాళం)లో బ్లాక్స్ ఉంటే యాంజియోప్లాస్టీ ద్వారా స్టెంట్ వేయవచ్చు. యుక్తవయసు వారిలో కొవ్వు స్థాయిలు తక్కువగా ఉండి, షుగర్ లేని వారికి స్టెంట్ వేయవచ్చు. హార్ట్ పంపింగ్ చక్కగా ఉంటే అంటే (ఇంజెక్షన్ ఫ్రాక్షన్) సాధారణంగా ఉన్న వారిలో యాంజియోప్లాస్టీ చేయవచ్చు. లెఫ్ట్‌మెన్ డిసీజ్ లేకుండా ఉన్న వారికి కూడా యాంజియోప్లాస్టీ సూచించవచ్చు.

## బైపాస్ అంటే

సాధారణంగా బైపాస్ అంటే ఒక మార్గానికి మరో ప్రత్యామ్నాయ మార్గం అని అర్థం. అయితే గుండెకు సంబంధించిన రక్తనాళాలు మూసుకుపోయినప్పుడు వాటికి ప్రత్యామ్నాయంగా మరో మార్గాన్ని ఏర్పాటు చేయడమే బైపాస్ సర్జరీ. ఈ శస్త్రచికిత్సలో రక్తనాళాల్లో ఏర్పడిన బ్లాక్‌ను తీయకుండా కొత్తగా మరో మార్గం ద్వారా రక్తప్రసరణను మళ్లిస్తారు. సాధారణంగా ఒకే రక్తనాళంలో బ్లాక్ ఉంటే స్టెంట్ వేస్తారు. అది కూడా రెండు సెంటీమీటర్ల లోపు పొడవు ఉంటే మాత్రమే స్టెంట్ వేయడానికి వీలుంటుంది. రక్తనాళం ప్రారంభంలో (ఆస్టియల్ స్టెనోసిస్) బ్లాక్ ఉంటే స్టెంట్ వేసే అవకాశం ఉండదు. అంతేకాకుండా క్రానిక్ టోటల్ అక్లూషన్ (రక్తనాళం మొత్తం బ్లాక్ కావడం) అయితే కూడా స్టెంట్ వేయడానికి అనుకూలత చాలా తక్కువ. ఈ సందర్భాలలో బైపాస్ సర్జరీ చేయాల్సిందే!

## ఎక్కువ బ్లాక్‌లు ఉంటే..

గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో 50 శాతం పూడికలు ఏర్పడితే ఛాతీ నొప్పి, ఇతర వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. మూడు ధమనుల్లో బ్లాక్స్ ఏర్పడితే దానిని ట్రిపుల్ వెసల్ డిసీజ్ అంటారు. ఈ మూడు ధమనుల్లో కూడా 70 శాతం కంటే ఎక్కువ బ్లాకేజస్ ఉండి, ఎడమ ప్రధాన ధమనిలో 50 శాతం కంటే ఎక్కువ బ్లాక్‌లు ఉండి.. రోగికి ఛాతీ నొప్పి వచ్చినప్పుడు బైపాస్ సర్జరీ అవసరం ఏర్పడుతుంది.

## ఈ రెండు సందర్భాలలో..

బైపాస్ సర్జరీని బ్లాక్‌లు ఏర్పడినప్పుడే కాకుండా గుండెపోటుతోపాటు వీఎస్‌డీ (మెకానికల్ కాంప్లికేషన్స్) వంటి క్లిష్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఎడమ కవాటం లీకైనప్పుడు, వాల్వు లీకైనప్పుడు (మైట్రల్ రిగర్జిటేషన్), లెఫ్ట్ వెంట్రిక్లర్ ఎన్యూరిజం వచ్చిన సందర్భాల్లో కూడా బైపాస్ చేస్తారు.

## బైపాస్ సర్జరీ పద్ధతి

సాధారణంగా బైపాస్ శస్త్రచికిత్స కోసం శరీరంలోని రక్తనాళాలను వినియోగిస్తారు. ఇందుకోసం ధమనులు లేదా కాళ్లలో ఉన్న సిరలను వినియోగిస్తారు. ధమనుల్లో ఎడమ పక్కన ఉన్న రొమ్ము ధమనిని తీసి గుండె ముందు వైపున ఉన్న ఎల్‌ఏడీ ధమనికి వేస్తారు. మిగిలిన ధమనులకు కాలు నుంచి తీసిన సిరలను వేస్తారు. కాలు నుంచి తీసిన సిరలు 12 నుంచి 15 సంవత్సరాలు మాత్రమే పనిచేస్తాయి. ఈ క్రమంలో 10 సంవత్సరాలు గడిచిన తరువాత మళ్లీ గుండెకు వేసిన సిరల గ్రాఫ్ట్‌ల్లో బ్లాక్‌లు ఏర్పడే అవకాశాలు అధికం. దీనివల్ల రెండోసారి బైపాస్ సర్జరీ అవసరం పడుతుంది. మొదటి సారి బైపాస్ చేయించుకున్న వారిలో 10 సంవత్సరాల తరువాత 10 శాతం, 15 సంవత్సరాల తరువాత 15–20 శాతం మందికి బైపాస్ అవసరం పడుతుంది. రెండోసారి బైపాస్ సర్జరీలో కుడి రొమ్ము ధమని లేదా రేడియల్ ఆర్టరీ (మణికట్టు ధమని)ని వేయడం జరుగుతుంది. లేదా మరో కాలులో ఉన్న సిరలను తీసి వాడతారు.

## రెండు పద్ధతులు


ఈ బైపాస్ సర్జరీని రెండు పద్ధతుల్లో చేస్తారు. అందులో ఒకటి ఆన్ పంప్ విధానం. దీనిలో హార్ట్ లంగ్ మిషన్‌ను ఉపయోగించి గుండె స్పందనను నిలిపి, బైపాస్ సర్జరీ చేస్తారు. రెండో పద్ధతిలో స్పందించే గుండె (బీటింగ్ హార్ట్)పై బైపాస్ సర్జరీ చేస్తారు. ఇది ఇటీవల వచ్చిన ఆధునిక పద్ధతి. మన దేశంలో అధికంగా ఈ బీటింగ్ హార్ట్ పద్ధతిలోనే 60 శాతం మందిరోగులకు బైపాస్ సర్జరీలు చేస్తున్నారు.

## ఈ సందర్భాలలో బైపాస్ ఉత్తమం


మూడు ధమనుల్లో అవరోధాలు ఉన్నప్పుడు లెఫ్ట్‌మెయిన్ డిసీజ్ ఉన్న వారికి. (ఎడమ ప్రధాన ధమనిలో బ్లాక్ ఉన్న వారు) షుగర్‌తో పాటు ఒకటి కంటే ఎక్కువ బ్లాక్‌లు ఉన్నప్పుడు గుండె పంపింగ్ తక్కువగా ఉండి, గుండె కండరాలు బలహీనంగా ఉన్నప్పుడు బైపాసే ఉత్తమం. ఇదివరకు స్టెంట్స్ వేసినప్పటికీ గుండెలో నొప్పి వంటి లక్షణాలు ఉన్నప్పుడు బైపాసే మార్గం.

## ప్రయోజనాలు

దీర్ఘకాలం ఉపశమనం. తరచూ దవాఖానలో చేరే పరిస్థితులను తగ్గిస్తుంది. మరోసారి గుండెపోటు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. షుగర్‌తో పాటు ఎక్కువ బ్లాకేజ్ సమస్య ఉన్నవారిలో మంచి ఫలితాలు ఇస్తుంది. గుండెకు మెరుగైన రక్త సరఫరాను అందిస్తుంది.



# టాలీవుడ్ హీరోయిన్ల రెమ్యూనరేషన్లపై ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది



గతంలో ఒకటి లేదా రెండు చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన కొందరు హీరోయిన్లు.. ప్రస్తుతం అవకాశాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, పెద్దగా సినిమాల్లో కనిపించడం లేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం వీరి హీట్ పుట్టించే ఫోటోలు, గ్లామర్ పోస్టులు తరచుగా కనిపిస్తూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీరి కెరీర్ గ్రాఫ్ పై, అలాగే పారితోషికాలపై ఇప్పుడు చర్చ నడుస్తోంది. అయితే గతంలో ఒకటి రెండు హిట్లు సాధించిన కొంతమంది హీరోయిన్లు, నిర్మాతలు సంప్రదించినప్పుడు ఒక్క సినిమాకు కోటి రూపాయలకు పైగా డిమాండ్ చేస్తున్నారట. అయితే ప్రస్తుతం మార్కెట్ పరిస్థితి మారిపోవడంతో, నిర్మాతలు అంత భారీ మొత్తాలు చెల్లించడానికి వెనుకంజ వేస్తున్నారు. దీంతో వారికి కొత్త అవకాశాలు తగ్గుతున్నాయని తెలుస్తోంది. డైలమాలో స్టార్ డైరెక్టర్లు.. నిజానికి ఒక హీరోయిన్ కు మార్కెట్ ఉండాలంటే వరుసగా సినిమా అవకాశాలు రావడం చాలా ముఖ్యం. కానీ ఎక్కువ పారితోషికం ఆశిస్తూ అవకాశాలను వదులుకుంటే, తర్వాత అవకాశాలు దొరకని పరిస్థితి వస్తుందని చెప్పాలి. ఈ నేపథ్యంలో కొంత మంది నిర్మాతలు తక్కువ బడ్జెట్ సినిమాలపై దృష్టి పెట్టడంతో, హీరోయిన్లకు ఇచ్చే రెమ్యునరేషన్ కూడా గణనీయంగా తగ్గించాలనే ఆలోచనలో ఉన్నారట. మరోవైపు ప్రస్తుతం ఓటీటీ ప్లాట్ ఫామ్స్ నుంచి వచ్చే ఆదాయం కూడా గతంతో పోలిస్తే తగ్గినట్లు సమాచారం. థియేటర్లలో కూడా కలెక్షన్లు ఆశించినంతగా రాకపోవడంతో, నిర్మాతలు ఖర్చు తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ ప్రభావం మొదటగా హీరోయిన్ల పారితోషికాలపై పడుతుందని వినికిడి. ఇప్పటికే కొంతమంది నిర్మాతలు ఒక్కో హీరోయిన్ కు 8 నుంచి 15 లక్షల మధ్యే పారితోషికం ఇవ్వాలని భావిస్తున్నారట. ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! ఈ నేపథ్యంలో కొత్తగా వస్తున్న హీరోయిన్ల కు అవకాశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా మరాఠీ, కన్నడ వంటి ఇతర భాషల నుంచి వచ్చిన కొత్త వాళ్ళు తక్కువ పారితోషికంతో వరుసగా అవకాశాలు దక్కించుకుంటున్నారు. దీంతో వారు ఒకేసారి మూడు నుంచి నాలుగు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారుతున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో, ఓ హీరో లేదా నిర్మాత అత్యవసర పరిస్థితుల్లో ఎక్కువ పారితోషికం ఇచ్చి హీరోయిన్ ను తీసుకుంటారని, కానీ అది తాత్కాలికమేనని చెప్పాలి. సందీప్‌రెడ్డి వంగని ఆకాశానికి ఎత్తేస్తున్న నిర్మాత! అలాంటి ఒకటి రెండు అవకాశాలు వచ్చినా, అదే పరిస్థితి మళ్లీ రిపీట్ అవ్వొచ్చు. మొత్తానికి ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో ఖర్చులను నియంత్రించే దిశగా మార్పులు జరుగుతున్నాయి. ఆ మార్పుల్లో భాగంగా హీరోయిన్ల పారితోషికాలు కూడా తగ్గే అవకాశం ఉందని స్పష్టమవుతోంది. భవిష్యత్తులో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా తమ డిమాండ్లను మార్చుకుంటేనే హీరోయిన్లు వరుస అవకాశాలు అందిపుచ్చుకునే అవకాశముంది. మరేం జరుగుతుందో చూడాలి

# ప్రదీప్ రంగనాథన్‌కు 50 కోట్లా



వరుసగా మూడు వంద కోట్ల సినిమాలు అందించిన హీరోతో సినిమా చేయడానికి నిర్మాతలు ఎగబడడంలో ఆశ్చర్యమేమీ లేదు. వరుసగా మూడు వంద కోట్ల సినిమాలు అందించిన హీరోతో సినిమా చేయడానికి నిర్మాతలు ఎగబడడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఆ హీరోను లాక్ చేయడం కోసం మార్కెట్ స్థాయిని మించి, కొంచెం ఎక్కువ పారితోషకం ఇవ్వడానికి కూడా ప్రయత్నిస్తారు. అలా అని ఆ హీరో మీద పెట్టగలిగే గరిష్ట బడ్జెట్ మొత్తాన్ని కేవలం పారితోషకం రూపంలో ఇస్తారంటే వినడానికి విడ్డూరంగా అనిపించక మానదు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ.. తమిళ కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్‌కు ఏకంగా రూ.50 కోట్లు పారితోషకంగా ఇవ్వబోతోందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఇలాగే ఇప్పుడు అందరికీ కామెడీగా తోస్తోంది. ప్రదీప్ ఇప్పటికే మైత్రీ సంస్థలో 'డ్యూడ్' మూవీ చేశాడు. ఆ సినిమా వంద కోట్ల వసూళ్లు రాబట్టింది. కానీ షేర్ రూ.50 కోట్ల లోపే వచ్చింది. సినిమాకు రూ.50 కోట్ల పైగానే ఖర్చయింది. ఆ చిత్రానికి ప్రదీప్ రంగనాథన్ రూ.15 కోట్ల మేర పారితోషకం అందుకున్నాడు. ాాశ్రీంశీ =ముఃం - కథలపై బాలయ్య ఫోకస్ మారిందా? ాాంజవతీఅంవఎవత్ అలాంటిది ఇప్పుడు దాని మీద మూడు రెట్ల పారితోషకంతో అతను మైత్రి సంస్థలో సినిమా చేయబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. స్క్రీన్ ప్లే మాస్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ సీనియర్ దర్శకుడు చంద్రశేఖర్ యేలేటి.. ప్రదీప్ హీరోగా మైత్రీ సంస్థలో సినిమా చేయడానికి అంగీకారం కుదిరింది. తనకు తమిళంలో విపరీతమైన డిమాండ్ ఉన్నప్పటికీ.. మరోసారి తెలుగు బేనర్లో, పైగా తెలుగు దర్శకుడితో సినిమా చేయడానికి ప్రదీప్ ఒప్పుకోవడం విశేషమే. ఈ చిత్రానికి 'డ్యూడ్' కంటే ఎక్కువ పారితోషకం తీసుకుంటే ఆశ్చర్యమేమీ లేదు. మహా అయితే రూ.20-25 కోట్ల మధ్య రెమ్యూనరేషన్ తీసుకుంటాడేమో-రామాయణం- కోసం రణబీర్ భారీ ప్రయోగం! కానీ ఏకంగా రూ.50 కోట్లు అని తమిళ మీడియా జనాలు రిపోర్ట్ చేస్తుండడమే విడ్డూరం. పేరున్న తమిళ పీఆర్, క్రిటిక్ హ్యాండిల్స్ అన్నీ ప్రదీప్ రెమ్యూనరేషన్ గురించి టెంప్లేట్ ట్వీట్లు వేసేస్తున్నాయి. తమిళ హీరో కోసం తెలుగు నిర్మాతలు వెంపర్లాడుతున్నారనే ఫీలింగ్ తెప్పించడానికే ఈ పని చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. కానీ వాస్తవం ఏంటంటే.. తమిళంలో దర్శకులు, నిర్మాతల పనితనం తగ్గిపోవడంతో అక్కడి హీరోలు తెలుగు డైరెక్టర్లు, నిర్మాతల వైపు చూస్తున్న మాట వాస్తవం. ఇది గుర్తించకుండా పారితోషకం గురించి ఇలా ఫేక్ వార్తలు సృష్టించడమే విచిత్రం.

# అడివి శేష్ 'డెకాయిట్': సెన్సార్ పూర్తి.. ట్రైలర్ ఎప్పుడంటే

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ ఎంచుకునే కథలు ఎప్పుడూ డిఫరెంట్ గా ఉంటాయి. 'క్షణం' నుంచి 'హిట్ 2' వరకు ఆయన కెరీర్ గ్రాఫ్ చూస్తే ఆ విషయం అర్థమవుతుంది. ఇప్పుడు అదే బాటలో 'డెకాయిట్' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. షానియల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందింది. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లు సినిమాపై మంచి అంచనాలను పెంచాయి. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో అడివి శేష్ మునుపెన్నడూ లేని విధంగా చాలా రగ్గడ్ లుక్ లో కనిపించబోతున్నారు. పోస్టర్స్ మాస్ ఆడియన్స్ కు బాగా కనెక్ట్ అయ్యాయి. 'ఒక ప్రేమ కథ' అనే ట్యాగ్ లైన్ ఉన్నప్పటికీ, సినిమాలో భారీ యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయని మేకర్స్ హింట్ ఇచ్చారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం తెలుగుతో పాటు హిందీలో కూడా ఒకేసారి విడుదల కాబోతోంది. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఇక ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'డెకాయిట్' సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి సర్టిఫికేట్ జారీ చేసింది. సినిమాలో ఉన్న ఇంటెన్స్ యాక్షన్, రొమాన్స్ కారణంగా ఈ సర్టిఫికేట్ లభించినట్లు తెలుస్తోంది. సెన్సార్ సభ్యులు సినిమా చూసి పాజిటివ్ గా రెస్పాండ్ అయ్యారనే వార్త ఫిలిం నగర్ లో వినిపిస్తోంది. కథలో ఉన్న ట్విస్టులు, శేష్ పర్ఫార్మెన్స్ సినిమాకు ప్లస్ అవుతాయని అంటున్నారు. అలాగే సినిమా ట్రైలర్ ను ఈ నెల 4న రిలీజ్ చేయనున్నారు. సాధారణంగా శేష్ సినిమాలకు క్లాస్ ఆడియన్స్ సపోర్ట్ ఎక్కువగా ఉంటుంది. కానీ 'డెకాయిట్' తో మాస్ యూత్ ను కూడా గట్టిగా ఎట్రాక్ట్ చేయాలని ప్లాన్ చేశారు. అందుకే ప్రమోషన్లలో హీరోయిజం, మాస్ ఎలిమెంట్స్ ను ఎక్కువగా హైలైట్ చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలవడంతో




సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయ్యింది.సినిమా కథాంశం ప్రేమ, నమ్మకద్రోహం, ప్రతీకారం అనే మూడు ప్రధాన అంశాల చుట్టూ తిరగనుంది. అడివి శేష్ గత చిత్రాల కంటే ఇది చాలా డిఫరెంట్ గా, రఫ్ గా ఉండటంతో అభిమానులు ఆయన మేకోవర్ కు ఫిదా అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, అనురాగ్ కశ్యప్ లాంటి వెర్సటైల్ నటుడు విలన్ గా ఉండటం సినిమాకు మరింత బలాన్ని ఇస్తోంది. ప్రకాష్ రాజ్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు.మేకర్స్ డిఫరెంట్ పోస్టర్లతో సినిమాపై ఉన్న క్యూరియాసిటీని పెంచుతున్నారు. అడివి శేష్ తన మార్క్ ట్విస్టులతో ఈసారి ఎలాంటి థ్రిల్ ఇస్తారో చూడాలి. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ చిత్రం విడుదల కాబోతోంది కాబట్టి, పాన్ ఇండియా స్థాయిలో రాబోయే ట్రైలర్ కూడా ఇంపాక్ట్ క్రియేట్ చేయాల్సి ఉంటుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ధురంధర్ తర్వాత రామాయణ.. మరి వారణాసి



బాలీవుడ్ లో రెండు పార్టుల సినిమాల ట్రెండ్ మళ్లీ ఊపందుకుంటోంది. రీసెంట్ గా విడుదలైన ధురంధర్ సినిమా రెండు పార్టులుగా వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది.

బాలీవుడ్ లో రెండు పార్టుల సినిమాల ట్రెండ్ మళ్లీ ఊపందుకుంటోంది. రీసెంట్ గా విడుదలైన ధురంధర్ సినిమా రెండు పార్టులుగా వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఆ మూవీ రెండు భాగాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు కలెక్షన్ల పరంగా కూడా రికార్డులు సృష్టించాయి. దీంతో పెద్ద కథలను రెండు భాగాలుగా తెరకెక్కించే ట్రెండ్ మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ఇక ఇప్పుడు అందరి దృష్టి బాలీవుడ్ లో తెరకెక్కుతున్న భారీ పౌరాణిక చిత్రం రామాయణపై పడింది. దర్శకుడు నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఆ మూవీ ఇప్పటికే రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. మొదటి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని ప్లాన్ చేశారు. ఇటీవల విడుదలైన గ్లింప్స్ ద్వారా ఆ విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు. ాాశ్రీంశీ =ముఃం - కథలపై బాలయ్య ఫోకస్ మారిందా? ాాంజవతీఅంవఎవత్ భారీ బడ్జెట్, అద్భుతమైన విజువల్స్ తో ఆ చిత్రం తెరకెక్కుతున్న నేపథ్యంలో, రెండు భాగాలుగా విడుదల చేయడం సరైన నిర్ణయమని అంతా అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో మరో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. అదే వారణాసి సినిమా గురించి. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఆ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఇందులో రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ కూడా ఉండటం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆ సినిమాను కూడా రెండు భాగాలుగా విడుదల చేస్తారా లేదా అనేది ఇంకా క్లారిటీ లేదు. తెలుగు సినీ పరిశ్రమలో సీక్వెల్ ట్రెండ్ ను పాపులర్ చేసిన వ్యక్తి రాజమౌళి. ఆయన తెరకెక్కించిన బాహుబలి సినిమాను రెండు భాగాలుగా విడుదల చేసి సంచలనం సృష్టించారు.- యూనిక్ లుక్: -రామాయణం- కోసం రణబీర్ భారీ ప్రయోగం! ఆ తర్వాత నుంచి పెద్ద కథలు రెండు పార్టులుగా చెప్పే ధోరణి బలపడింది. అయితే రాజమౌళి తన ప్రతి సినిమాను రెండు భాగాలుగా తీస్తారని మాత్రం కాదు. ఉదాహరణకు ఆయన తీసిన ఆర్ఆర్ఆర్ ఒకే భాగంగా విడుదలై ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించింది. వారణాసి సినిమాపై కూడా ఇదే ప్రశ్న ఎదురవుతుంది. ఆ మూవీని రెండు పార్టులుగా తెరకెక్కించే ఆలోచన ఉందా లేదా అనే దానిపై ఇప్పటివరకు స్పష్టత లేదు. గతంలో రాజమౌళి ఆ ప్రాజెక్ట్ ను రెండు భాగాలుగా తీసే ఆలోచన లేదని సంకేతాలు ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. అయితే కథ, విజువల్ స్కేల్ ను బట్టి ఫైనల్ గా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. మొత్తానికి, ధురంధర్ విజయంతో ప్రారంభమైన ఆ చర్చ రామాయణతో మరింత బలపడింది. ఇప్పుడు అందరి చూపు వారణాసిపై ఉంది. అది కూడా రెండు భాగాలుగా వస్తుందా? లేక ఒకే భాగంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందా? అన్నది తెలుసుకోవాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# టాప్ లేపుతున్న 'చిరుత' పిల్ల.. నేహా శర్మ గ్లామర్ విందు!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన -చిరుత- చిత్రంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న భామ నేహా శర్మ. ప్రస్తుతం ఈ -చిరుత- పిల్ల సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజాగా ప్రసిద్ధ ఫ్యాషన్ మ్యాగజైన్ -గ్రాజియా- కవర్ పేజీ కోసం శర్మా గాళ్ చేసిన ఫోటోషూట్ నెట్టింట మంటలు పుట్టిస్తోంది. బ్లాక్ థీమ్డ్ డిజైనర్ డ్రెస్సులో నేహా తన అందచందాలను ఆరబోస్తూ ఇంటర్నెట్ షేక్ చేస్తోంది. ఈ కవ్విస్తున్న తీరు చూస్తుంటే శర్మ గాళ్ గ్లామర్ డోస్ గతంలో కంటే ఇప్పుడు పీక్స్‌కు చేరుకుందని అర్థమవుతోంది. చీవ౫ ౕఖుం ాాశ్రీంశీ =ముఃం - హీరోయిన్ ఆస్తి 74 కోట్లు - భర్త ఆస్తి కేవలం 50 లక్షలు! ాాంజవతీఅంవఎవత్ నేహా శర్మ తన సోషల్ మీడియా ఖాతాల్లో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులకు టచ్‌లో ఉంటుంది. అయితే ఇటీవలి కాలంలో వరుస ఫోటోషూట్లతో విపరీతంగా చెలరేగిపోతోంది. ముఖ్యంగా బ్యాక్‌లెస్ ఫోటోలు, చిట్టి పొట్టి నిక్కర్లు, బికినీ వీడియోలతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. గ్రాజియా కవర్ పేజీపై ఆమె కనబరిచిన ముగ్ధమనోహర రూపం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఫోటోషూట్‌లో నేహా ఎంతో ఆత్మవిశ్వాసంతో, మునుపెన్నడూ లేని విధంగా తన బోల్డ్ లుక్స్‌తో కట్టిపడేస్తోంది. డైలమాలో స్టార్ డైరెక్టర్లు.. తాజా గ్రాజియా ఫోటోషూట్ కోసం నేహా శర్మ ఎంచుకున్న బ్లాక్ అవుట్‌ఫిట్ ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. మేకప్ ఆర్టిస్ట్ ప్రియాంక చౌరాసియా.. హెయిర్ స్టైలిస్ట్ కింబర్లీ చు ఆమెను దేవకన్యలా తీర్చిదిద్దగా.. ఫోటోగ్రాఫర్ ఇషాన్ జాకా తన కెమెరాలో ఆ అందాలను అద్భుతంగా బంధించారు. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు నేహా శర్మ అసలు అదుపు తప్పింది! అంటూ క్రేజీ కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు. చిరుత బ్యూటీ అందం -అభినయం రెండూ ఈ ఫోటోషూట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ాాశ్రీంశీ =ముఃం - ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! ఇక నేహా శర్మ కెరీర్ విషయానికి వస్తే.. 2026లో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌పై ఇల్లీగల్, 36 దేస్ వంటి వెబ్ సిరీస్‌లతో తన సత్తా చాటిన నేహా.. 2026లో మరిన్ని భారీ ప్రాజెక్టులతో అలరించే వీలుందని తెలుస్తోంది. ముఖ్యంగా పంజాబీలో జస్సీ గిల్‌తో కలిసి సంజోగ్ అనే చిత్రంలో నటిస్తోంది. హిందీలో కూడా కొన్ని ప్రతిష్టాత్మక చిత్రాలతో పాటు.. ఓటీటీలో మరిన్ని క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌లు చేయడానికి సిద్ధమవుతోంది. సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లలో కూడా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలని నేహా భావిస్తోంది. వైవిధ్యమైన పాత్రలు చేస్తూనే.. గ్లామర్ పరంగా తన ఫ్యాన్ బేస్‌ను మరింత పెంచుకుంటోంది. ఏది ఏమైనా తన గ్లామరస్ పోస్టులు, అద్భుతమైన నటనతో నేహా శర్మ 2026లో కూడా ట్రెండింగ్ సెలబ్రిటీగా కొనసాగుతుందనడంలో సందేహం లేదు.

# గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై శ్రీలీల..

**శ్రీలీల ఎదుగుదల అందరికీ ఒక రాకెట్ దూకుడులా అనిపించవచ్చు, కానీ ఆమె దృష్టిలో ఇది చిన్న చిన్న అడుగులతో మొదలైన ప్రయాణం.**

టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ఇప్పుడు కేవలం సౌత్ ఇండియాకే పరిమితం కాకుండా నేషనల్ లెవల్లో మెరిసిపోతోంది. 'హార్పర్స్ బజార్ ఇండియా' డిజిటల్ కవర్ స్టార్‌గా నిలిచిన ఈ బ్యూటీ, స్టార్ హీరోయిన్‌గా ఇండస్ట్రీ లో తనదైన ముద్ర వేస్తోంది. గ్లామర్ కంటే నిజాయితీతో కూడిన నటనకే తాను ప్రాధాన్యత ఇస్తానని చెబుతున్న శ్రీలీల.. మన ఊరి కథలే ప్రపంచాన్ని మెప్పిస్తాయని నమ్ముతోంది. తాజాగా ఆమె పంచుకున్న తన సినీ ప్రయాణం మరియు భవిష్యత్తు ఆలోచనలు ఇవే..ాాశ్రీంశీ =ముఃం - హీరోయిన్ ఆస్తి 74 కోట్లు - భర్త ఆస్తి కేవలం 50 లక్షలు!ాాంజవతీఅంవఎవత్ స్టార్‌డమ్ వెనుక నిశ్శబ్ద ప్రయాణం: శ్రీలీల ఎదుగుదల అందరికీ ఒక రాకెట్ దూకుడులా అనిపించవచ్చు, కానీ ఆమె దృష్టిలో ఇది చిన్న చిన్న అడుగులతో మొదలైన ప్రయాణం. "ఇది ఒక్కసారిగా వచ్చిన గుర్తింపు కాదు, నిశ్శబ్దంగా వేసిన అడుగులు ఇప్పుడు అందరికీ కనిపిస్తున్నాయి" అని ఆమె అంటోంది. ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూ, పాతవి వదిలేస్తూ తనను తాను మల్చుకుంటున్నానని తెలిపింది. ఎంత ఎత్తుకు ఎదిగినా తన మూలాలను మర్చిపోకుండా, సామాన్యంగా ఉండటమే తన విజయరహస్యమని ఆమె తెలిపింది.

**- డైలమాలో స్టార్ డైరెక్టర్లు..**

పుష్ప 2' నుంచి బాలీవుడ్ ఎంట్రీ వరకు: శ్రీలీల కెరీర్ ఇప్పుడు పీక్ లో ఉంది. 'పుష్ప 2' లో తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా, తరువాత వచ్చిన 'గుంటూరు




కారం'లో కీలక పాత్ర పోషించి మెప్పించింది. ఇక తాజాగా ఈ ఉగాది కి ఉస్తాద్ భగత్ సింగ్ తో అలరించింది. ఇప్పుడు అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్ సరసన బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైంది. ప్రాంతీయ సరిహద్దులు చెరిగిపోతున్న ఈ సమయంలో, విభిన్న పాత్రల్లో జీవించడం తనకెంతో ఇష్టమని ఆమె అంటోంది. రకరకాల లెన్స్‌ల ద్వారా ప్రపంచాన్ని చూడటం తన ప్రయాణానికి దిక్సూచిగా మారిందని వివరించింది. ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! మన మూలాలే మన బలం: భారతీయ సినిమా తర్వాతి దశ గురించి శ్రీలీల ఆసక్తికరమైన విషయాలు చెప్పింది. "మన కథలు ఎంత లోకల్‌గా, మన మూలాలకు దగ్గరగా ఉంటే.. అవి అంత గ్లోబల్‌గా ప్రజలకు చేరువవుతాయి" అని ఆమె బలంగా నమ్ముతోంది. మన చిన్న పట్టణాల్లోని కథలు, మన సంస్కృతి, మన గుర్తింపును ప్రపంచ ప్లాట్‌ఫామ్‌పై ఎక్కడా తగ్గకుండా చూపించాలని ఆమె ఆశిస్తోంది. కథలను సింప్లిఫై చేయకుండా, వాటి ఒరిజినల్ కాపాడుతూనే ప్రపంచాన్ని గెలవవచ్చని శ్రీలీల అభిప్రాయపడింది. ాాశ్రీంశీ =ముఃం - హీరోయిన్ల రెమ్యూనరేషన్లు తగ్గుతున్నాయా కారణమేంటి వైద్య విద్యార్థి నుంచి గ్లోబల్ స్టార్ వరకు: ఒకవైపు డాక్టర్ విద్యను పూర్తి చేసి, మరోవైపు థియేటర్లను ఊపేసే హీరోయిన్ గా , ఈ రెండు భిన్నమైన పాత్రలను శ్రీలీల బ్యాలెన్స్ చేస్తున్న తీరు అద్భుతం. స్టార్‌డమ్ తలకెక్కించుకోకుండా, నిలకడగా తన లక్ష్యం వైపు దూసుకుపోతోంది. ఇక కేవలం గ్లామర్ హీరోయిన్ కాకుండా, బాధ్యతగల నటిగా గుర్తింపు తెచ్చుకోవాలన్న ఆమె తపన మెచ్చుకోదగ్గది. భవిష్యత్తులో శ్రీలీల మరిన్ని వైవిధ్యమైన కథలతో గ్లోబల్ స్టేజ్ మీద తన జెండా ఎగురవేయాలని ఆశిద్దాం..

## ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమం లో కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

-పేదింటి ప్రజల కళలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 03 : కారేపల్లి మండలం ఉసిరికాయపల్లి గ్రామ పంచాయతీ లోని మోరపాక వీరబాబు కృష్ణవేణి దంపతులు ఇందిరమ్మ గృహ పథకం క్రింద నూతన గృహాన్ని నిర్మించుకొని శుక్రవారం రోజునా గృహప్రవేశం చెయ్యడం జరిగింది. ఈ సంతోషంలో వారు కన్నా కళను నెరవేర్చిన స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. వీరబాబు కృష్ణవేణి దంపతులు ఈ సందర్భంగా కారేపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్య అనుచరులను ప్రేమతో ఆహ్వానం అందించగా మండల నాయకులు వారి గృహప్రవేశన్నీ ప్రారంభించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా రెడ్డబోయిన జగయ్య ను మండల నాయకులు గౌరవంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామూర్తి నాయక్, మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్, రెడ్డబోయిన జగ్గయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- బంట్వారం ఎస్సై విమల.




లోకల్ గైడ్/బంట్వారం మండలంలో ఇటీవల రాత్రివేళల్లో దొంగల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ విమల సూచించారు. ముఖ్యంగా మండల కేంద్రంలో పలు ఆవులు దొంగిలించబడిన ఘటనలు చోటుచేసుకోవడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాత్రి సమయంలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై ప్రజలు గమనిక పెట్టాలని కోరారు. గ్రామాల్లో అపరిచితులు సంచరిస్తున్నట్లు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఇళ్ల వద్ద, పశువుల గేదెల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని, అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఇలాంటి దొంగతనాలను అరికట్టగలమని ఎస్ఐ విమల తెలిపారు.

## అభిమాన నాయకుని చిరు సత్కారం మేరు సంఘం రాష్ట్ర నాయకులు కీర్తి రాజయ్య



పెద్దపల్లి, ఏప్రిల్,03,(లోకల్ గైడ్)ఈరోజు మున్సిఫల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ను మరియు మరియు 31 వ వార్డు కౌన్సిలర్ మంథని నర్సింగ్ ను ఘనంగా సన్మానించిన తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం నాయకులు కీర్తి రాజయ్య ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న కింది స్థాయి నుండి పైకి వచ్చిన వ్యక్తి అని అతడు చైర్మన్ కావడం మాఅందరికి సంతోషం అని మా ఎమ్మెల్యే విజ్జన్న గారు మా మల్లన్న గారిని చైర్మన్ గారిని ఎంతో నమ్మకంతో చైర్మన్ పదవి కట్టబెట్టారని అలాగే మా మెరు ముద్దుబిడ్డ నిరుపేద కుటుంబం నుండి వచ్చిన 31వ వార్డ్ కౌన్సిలర్ మంథని నర్సింగ్ గారికి మా మేరు సంఘం పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కీర్తి శ్రీనివాస్, కీర్తి రాజేష్, కీర్తి అనిల్, మంథని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఏప్రిల్ నెలాఖరు నాటికి అయ్య గారి చెరువు రీ- మోడలింగ్ పనుల్లో 50 శాతం పూర్తి చేయాలి

దర్యాపూర్ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావాలి

ముత్తారం, మంథని ప్రాంతంలో పర్యటించిన జిల్లా కలెక్టర్



ముత్తారం, మంథని, ఏప్రిల్ 03:(లోకల్ గైడ్)మంథని ముత్తారం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులు సమయానికి నాణ్యతతో పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో కోటి రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను, మంథని పట్టణం లోని అయ్యగారి చెరువు రీ మోడలింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో అభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్ లో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1 కోటి నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి పై సమగ్రంగా ఆరా తీసి, ఇప్పటికే ఆమోదించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు పనుల కోసం మరిన్ని నిధులు అవసరమైతే వెంటనే అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని, అంచనాలు అందిన వెంటనే అవసరమైన అదనపు నిధులను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం మంథని మున్సిపాలిటీ పరిధిలోని అయ్యగారి చెరువు రీ-మోడలింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. చెరువు పునర్నిర్మాణ పనులను వచ్చే సోమవారం నుంచి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రతిపాదిత పనుల్లో కనీసం 50 శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనులు వేగవంతంగా, నాణ్యతతో కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటి ఎన్నిక నిర్వహణకు పటిష్ట బందోబస్తు...

బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నేడు క్యాతనపల్లి మున్సిపాలిటిలో చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నిక సందర్భంగా శాంతి భద్రతలను ఖచ్చితంగా పాటించాలని ,ఉన్నతాధికారుల ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని,తమ డ్యూటీ ప్రదేశం నుండి ఎట్టి పరిస్థితి అనుమతి లేకుండా విడిచి వెళ్ళకూడదని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,విధుల్లో అప్రమత్తంగా ఉండి సమయానుకూలంగా ప్రవర్తించాలని,అనవసరంగా ప్రజలతో వాగ్వాదాలకు దిగకూడదని తెలిపారు. సిబ్బంది తమ విధుల్లో అలసత్వం,నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని,ఎన్నిక ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తగినన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని,ప్రజలు,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని ఎసిపి విజ్ఞప్తి చేశారు. ఎన్నిక సజావుగా సాగేందుకు బందోబస్తు కి ఎసిపి లు 4గురు,సిఐలు 23మంది,ఎస్ ఐ లు 46,ఎఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్ లు 98మంది,కానిస్టేబుల్ లు167మంది,మహిళా పోలీస్ సిబ్బంది 49మంది,స్పెషల్ పార్టీ సిబ్బంది 38మంది,హోం గార్డ్స్ 60మంది మొత్తం 485మందితో పాటు,4 టిజిఎస్ పి ప్లాటన్ లు విధుల్లో పాల్గొంటున్నారని ఎసిపి పేర్కొన్నారు.

# సీఎం రాక కోసం ఎదురుచూస్తున్న బాసర ట్రిపుల్ ఐటీ..!

రాష్ట్రంలో ఎన్నో యూనివర్సిటీలు ఉన్న ప్రతిసారీ ఏదో ఒక సమస్యలతో, ధర్నాలతో వార్తల్లో నెగ్గుతూ బాసర ట్రిపుల్ ఐటీయే ముందుంటుంది.




నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (లోకల్ గైడ్) బాసర ట్రిపుల్ ఐటీ పై ప్రత్యేక కథనంభైంసా: రాష్ట్రంలో ఎన్నో యూనివర్సిటీలు ఉన్నప్రతిసారీ ఏదో ఒక సమస్యలతో, ధర్నాలతో వార్తల్లో నిలుస్తూ బాసర ట్రిపుల్ ఐటీయే ముందుంటుంది. అయితే ప్రభుత్వాలు, అధికారులు, ప్రజా నాయకులు మారిన ట్రిపుల్ ఐటీ సమస్యలు మాత్రం మారక ప్రతిసారి వార్తల్లో నిలుస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ నెల 6న పలు అభివృద్ధి పనులు ప్రారంభించడానికి రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి బాసర అమ్మవారి ఆలయానికి రానున్నారు. అయితే ప్రతిసారి వార్తల్లో నిలుస్తున్న ట్రిపుల్ ఐటీ సందర్శన గావిస్తే విద్యార్థుల సమస్యలు విన్నవించుకునే అవకాశం ఉంటుందని బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థి సంఘం నాయకులు పలువురు భావిస్తున్నారు. గతంలో తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ ఫర్ సాలిడారిటీ (టి. ఎస్. ఏ. ఎస్ ) నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని తన నివాసంలో కలిసి 16 అంశాలతోకూడినటువంటి సమస్యలను సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు. అప్పుడు సానుకూలంగా స్పందించిన సీఎం ఈసారి పర్యటనలో భాగంగా ట్రిపుల్ ఐటీ సందర్శిస్తే తమ సమస్యలు సాల్వ్ అవుతాయని విద్యార్థి సంఘం నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### నేడు సమస్యలు వినేనా..!

బాసర ట్రిపుల్ ఐటీలో గతంలో సమస్యలను పరిష్కరించాలంటూ విద్యార్థులు నిరసనలు, ఆందోళనలు చేయగా.. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి బాసర ట్రిపుల్ ఐటీ గోడలు దూకి లోనికి ప్రవేశించి మరి విద్యార్థుల సమస్యలు విన్నారు. విద్యార్థుల మరణాలు, ఆందోళనలు, మెస్ నిర్వహణ పై ఆరోపణలు, రెగ్యులర్ సిబ్బంది లేకపోవడం, స్పోర్ట్స్ ఎక్విప్మెంట్ మరియు ఎన్ సి సి యూనిట్ లేకపోవడం, సిబ్బంది సమస్యలు ఇలా ప్రతి సమస్యను తీర్చాలని విద్యార్థుల డిమాండ్లు కొనసాగగా, మరోవైపు స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ సైతం అసెంబ్లీ సాక్షిగా విజిలెన్స్ విచారణ చేయించాలని కోరారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని పలు విద్యార్థి సంఘం నాయకులు కోరుకుంటున్నారు.

### సిబ్బంది కొరత తీర్చాలి:

ట్రిపుల్ ఐటీలో విద్యనభ్యసిస్తున్నటువంటి ఎనిమిది వేల పై చిలుకు విద్యార్థులకు రెగ్యులర్ వి.సి తో పాటు డైరెక్టర్, ఏవో అసిస్టెంట్ ప్రొఫెసర్, అతిథి అధ్యాపకులు చీఫ్ వార్డెన్, కేర్ టేకర్, సెక్యూరిటీ సిబ్బంది, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కొరత వుంది. 23 మంది ప్రొఫెసర్లు, 41 మంది అసోసియేట్ ప్రొఫెసర్, 63 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ అవసరం ఉంది.

### ఆస్పత్రిని అప్గ్రేడ్ చేయాలి:

బాసర ట్రిబుల్ ఐటీ లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం విద్య ఆసుపత్రిని అప్గ్రేడ్ చేయాలి. అనారోగ్యం బారిన పడిన, ఆత్మహత్యలకు ప్రయత్నించి గాయపడ్డ, అస్వస్థకు గురైన ఇక్కడి అస్పత్రి ప్రాథమిక చికిత్సలకే పరిమితమవుతుంది. ఆ విద్యార్థులను 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న భైంసా, 70 కిలోమీటర్లు దూరం ఉన్నా నిర్మల్, 50 కిలోమీటర్ల దూరంలోని నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం..... బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి




పెద్దపల్లి, ఏప్రిల్ -03:(లోకల్ గైడ్)దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి తెలిపారు. శుక్రవారం బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు , జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్03(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ:తెలంగాణ ఆయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. రవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆసనాల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బట్టి శ్యాంప్రసాద్ యాదవ్, బీసీఎస్సీ ఉమ్మడి జిల్లా చైర్మన్ ప్రొఫెసర్ చిన్న మల్లయ్య, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సన్యాసి శ్రీనివాస్, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షుడు వేల్పుల రమేష్, కురుమ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంచు ప్రభాకర్, దొడ్డి కొమురయ్య కుటుంబ సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఇంట్లో చోరీ



యాచారం ఏప్రిల్ 3(లోకల్ గైడ్)నందివనపర్తి గ్రామంలో కానిస్టేబుల్ ఇంట్లో దొంగతనం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో దొంగతనం ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కానిస్టేబుల్ వెంకటేష్ ఇంట్లో ఈ ఘటన జరిగింది. సమాచారం ప్రకారం, వెంకటేష్ కుటుంబం ఫంక్షన్ నిమిత్తం ఊరికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండటం గమనించారు. లోపల పరిశీలించగా ఇంట్లో ఉన్న సుమారు రూ.65 వేల నగదు, రెండున్నర తులాల బంగారం, 20 తులాల వెండి నగలు దొంగలు అపహరించుకుపోయినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం తో పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగలను గుర్తించేందుకు పోలీసులు చర్యలు కొనసాగిస్తున్నారు.

## డీసీసీ కార్యదర్శిగా నసీరుద్దీన్ నియామకం. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నుంచి ఉత్తర్వులు జారీ.



లోకల్ గైడ్/తాండూర్: ఎట్టకేలకు డిసిసి కార్యవర్గం ఎన్నిక పూర్తయింది. డిసిసి కార్యదర్శిగా పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ గ్రామానికి చెందిన ఎండి నశీరుద్దీన్ నియామకమయ్యారు. ఈ మేరకు, శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గాంధీ భవన్ నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండు నెలల క్రితం డిసిసి అధ్యక్షునిగా ధారాసింగ్ జాదవ్ ను నియమించిన విషయం తెలిసిందే. దీంట్లో భాగంగా , పోయిన నెల 30న, 14 జిల్లాలకు చెందిన డిసిసి అధ్యక్షులకు ఏఐసీసీ శిక్షణ కార్యక్రమం సైతం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు నసీరుద్దిన్ ను కార్యదర్శి అనియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ జాదవ్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. యువ నాయకత్వానికి ప్రాధాన్యతను ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు వెళుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

## శేరిలింగంపల్లి బీసీ భవన్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్

-వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బీసీ భవన్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ భారత చరిత్రలో ధైర్యసాహసాలకు, పరాక్రమానికి ప్రతీకగా నిలిచిన మహాను భావుడని పేర్కొన్నారు. మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన శివాజీ మహారాజ్ వర్ధంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 3న నిర్వహిస్తున్నామని తెలిపారు. 1680 ఏప్రిల్ 3న రాయ్‌గఢ్ కోటలో ఆయన మరణించారని గుర్తుచేశారు. హిందూ స్వరాజ్య స్థాపన, గెరిల్లా యుద్ధ తంత్రం (గనిమి కావా) ద్వారా శివాజీ మహారాజ్ అపారమైన కీర్తిని సంపాదించారని అన్నారు. తన రాజనీతి, యుద్ధ నైపుణ్యంతో మొఘల్ సామ్రాజ్యాన్ని ధైర్యంగా ఎదుర్కొని మరాఠా పతాకాన్ని ఎగురవేసిన మహానాయకుడు శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. 17వ శతాబ్దపు గొప్ప భారతీయ పరిపాలకులలో ఆయన ఒకరిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అంతా ఐక్యంగా ఉండి ఒక్కొక్కరు ఒక ఛత్రపతి శివాజీలా మారి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని భేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. శివాజీ మహారాజ్ చూపిన ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని బీసీల రాజ్యాధికారం మరియు అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని వీరోచితంగా ఎదుర్కొన్నట్టే మనం కూడా శక్తివంతమైన ప్రభుత్వాన్ని ధైర్యంగా ఎదుర్కొని బీసీల హక్కులు, అభివృద్ధి సాధించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి బాసర పర్యటనకు విస్తృత ఏర్పాట్లు కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం

రాష్ట్ర ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ మంత్రి (జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి) జూపల్లి కృష్ణారావు



నిర్మల్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 3. (లోకల్ గైడ్) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 6వ తేదీన బాసర పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ముందుగా బాసర చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో పాటు అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు మంత్రులకు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఆలయ అభివృద్ధి పనులు చేపట్టబోయే ప్రాంతాల వివరాలను మంత్రులకు వివరించారు. ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్న ప్రదేశాలను మంత్రులు పరిశీలించి, అధికారులకు కీలక సూచనలు చేశారు. సీఎం పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రాజన్న అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాసర అభివృద్ధి పనులకు సంబంధించి రూ.300 కోట్లతో దేవాలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అలాగే గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ నెల 6న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగనున్నాయని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముధోల్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీలు సాయి కిరణ్, ఉపేంద్ర రెడ్డి, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, ఆలయ ఈవో విజయరామారావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\